తెలుగు మాసపత్రిక

# కమలవాణి
# KAMALAVANI

రూ.25/-

పేజీలు : 52

సంపుటి : 26 సంచిక : 7 జూలై 2025



● భాజపా రాష్ట్ర అధ్యక్షులుగా
శ్రీ పివిఎన్ మాధవ్




● మోడీ 11 ఏళ్ల పాలనపై
ప్రదర్శనలు, చర్చావేదికలు



● యోగాంధ్రలో ప్రధాని
నరేంద్రమోడీ







మాజీ ఉప రాష్ట్రపతి శ్రీ ఎం.వెంకయ్యనాయుడి గారు, మహారాష్ట్ర మాజీ గవర్నర్
శ్రీ విద్యాసాగరరావు గారి ఆశీర్వాదం తీసుకుంటూ



కన్నతల్లి ఆశీర్వచనం తీసుకుంటూ





సిక్కిం మాజీ గవర్నర్
పి.వి.రామారావు గారి
సతీమణిని సత్కరిస్తూ

తెలుగు మాసపత్రిక

# కమలవాణి

KAMALAVANI

సంపుటి : 26 సంచిక : 7 జూలై 2025


## లోపలి పేజీల్లో


- రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన మాధవ్ 4
- పార్టీని బూత్ స్థాయిలో బలోపేతం చేస్తాం 8
- భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా పీవీఎన్ మాధవ్ 16
- విశాఖలో భాజపా నూతన సారధికి ఘన స్వాగతం 18
- పురందేశ్వరి నాయకత్వంలో సాధించిన విజయాలు 22
- యోగా యావత్ ప్రపంచాన్ని ఏకం చేసింది 24
- దేశవ్యాప్తంగా యోగా కార్యక్రమాలు 28
- అఖండగోదావరి ప్రాజెక్టుకు శంకుస్థాపన 32
- నవభారత నిర్మాణంలో 11 ఏళ్లు 34
- ఆటంకంగా మారిన కాంగ్రెస్ 42
- ఆరోగ్య, ఐశ్వర్య, ఆనందప్రదేశ్ దిశగా... 44
- రైలింజన్ల తయారీలో సరికొత్త అధ్యాయం 45
- బ్రహ్మోస్-2: భారత్ బ్రహ్మాస్త్రం.. 46
- సెమీకండక్టర్ల తయారీతో భారత్ 48
- దేశ భద్రతలో గణనీయమైన పురోగతి 52
- ఉగ్రవాదంపై ఉక్కుపాదం 54
- ప్రకృతిని, ఆరోగ్యాన్ని కాపాడే మార్గం యోగా 56
- పదకొండేళ్లలో దేశ సమగ్రాభివృద్ధి 60
- దళితుల సముచిత స్థానం 64
- జాతీయ ఆకాంక్షల ప్రతిబింబం 66



మీ వార్తలు, సంబంధిత ఫొటోలు, ఫొటోలోని వారి పేర్లు, బాధ్యతలతో సహా మెయిల్‌లో కూడా కమలవాణికి పంపించవచ్చు. మీరు పంపాల్సిన చిరునామా ఈ మెయిల్

Kamalavani 2017@ gmail.com



Published and Printed by NUKALA MADHUKAR on behalf of Bharateeya Janata Party and Printed at Kala Jyoti Process Pvt Ltd, Nidumukkala village, Tadikonda mandal,GUNTUR - 522016. A.P. Editor : VAMARAJU SREE SATYA MURTY Phone: 0866-2441135

Vulluri Gangadhar, Associate Editor,
Ch.Srinivas, Sub Editor


## సంపాదకీయం

### భాజపాకు నూతన సారథిగా మాధవ్

భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖకు నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్న శ్రీ పివిఎన్ మాధవ్‌కు శుభాకాంక్షలు. జాతీయ నాయకత్వం తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్రంలోని పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపుతోంది. అనేక సంవత్సరాలుగా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, క్షేత్రస్థాయి నుండి అంచెలంచెలుగా ఎదిగిన మాధవ్ నియామకం, సరైన సమయంలో జరిగిన సరైన ఎంపిక. సంఘ్ పరివార్ నేపథ్యం నుండి వచ్చిన మాధవ్‌కు పార్టీ భావజాలంపై స్పష్టమైన అవగాహన ఉంది. ఆయన వాగ్ధాటి, విషయ పరిజ్ఞానం అమోఘం. శాసనమండలి సభ్యుడిగా ప్రజా సమస్యల మీద, ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతపు చిరకాల వాణిని బలంగా వినిపించిన తీరు ప్రశంసనీయం. ఎటువంటి క్లిష్టమైన అంశాన్నైనా సూటిగా, స్పష్టంగా, గణాంకాలతో సహా వివరించగల ఆయన నైపుణ్యం పార్టీకి ఒక పెద్ద బలం. ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో ఆంధ్రప్రదేశ్‌లో భాజపా సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉంది. ఈ కీలక తరుణంలో పార్టీ అధ్యక్ష పదవి కత్తిమీద సాము లాంటిది. ఒకవైపు మిత్రపక్షాలైన తెలుగుదేశం, జనసేన పార్టీలతో సమన్వయం సాధిస్తూనే, మరోవైపు పార్టీ సొంత అస్తిత్వాన్ని, బలాన్ని పెంచుకోవాల్సిన గురుతర బాధ్యత కొత్త అధ్యక్షుడిపై ఉంది. ఈ ద్వంద్వ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించగల నేర్పు, అనుభవం మాధవ్‌కు ఉన్నాయని పార్టీ శ్రేణులు విశ్వసిస్తున్నాయి.

గతంలో పార్టీ రాష్ట్రంలో ఎదుర్కొన్న సవాళ్లను అధిగమించి, క్షేత్రస్థాయిలో బూత్ కమిటీల నుండి జిల్లాస్థాయి వరకు పార్టీ యంత్రాంగాన్ని పునరుత్తేజితం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కార్యకర్తలకు, నాయకులకు మధ్య వారధిగా నిలుస్తూ, వారిలో మనోధైర్యాన్ని నింపి, అందరినీ ఒకేతాటిపై నడిపించగలిగితేనే పార్టీ సంస్థాగతంగా బలపడుతుంది. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నాయకులను కలుపుకొని, వర్గ విభేదాలకు తావులేకుండా ముందుకు సాగడం ఆయన ముందున్న తక్షణ కర్తవ్యం.

కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మరింత చేరువ చేయడంలో మాధవ్ కీలక పాత్ర పోషించగలరు. కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని, రాష్ట్ర అభివృద్ధికి భాజపా అందిస్తున్న చేయూతను ప్రజలకు వివరించడం ద్వారా పార్టీ పట్ల సానుకూల దృక్పథాన్ని పెంచగలరు.

పివిఎన్ మాధవ్ నాయకత్వంలో భాజపా కేవలం మిత్రపక్షంగానే మిగిలిపోకుండా, రాష్ట్ర రాజకీయాల్లో ఒక నిర్ణయాత్మక శక్తిగా ఎదుగుతుందని ఆశిద్దాం. ఆయన అనుభవం, నిబద్ధత, కార్యదక్షత పార్టీకి కొత్త దిశానిర్దేశం చేసి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను, ప్రజాదరణను సంపాదించి పెట్టగలవని ప్రగాఢంగా విశ్వసిద్దాం. ఈ నూతన ప్రస్థానంలో ఆయనకు సంపూర్ణ విజయం కలగాలని ఆకాంక్షిద్దాం.

# భాజపా రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన మాధవ్



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ, సీనియర్ నేత శ్రీ పీవీఎన్ మాధవ్ జులై 9న రాష్ట్ర కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని నూతన అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, నూతన అధ్యక్షుడు మాధవ్‌తో పాటు సీనియర్ నేత సోము వీర్రాజు పార్టీశ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు.

## ఎన్డీయే బలోపేతమే లక్ష్యం: మాధవ్

అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన అనంతరం శ్రీ పీవీఎన్ మాధవ్ ప్రసంగిస్తూ భాజపా రాష్ట్రంలో మరింత బలోపేతం అవుతుందని, పార్టీ కార్యకర్తలు, నాయకుల సహకారంతో రాష్ట్రంలో భాజపా గొప్ప స్థానానికి చేరుకుంటుందని, విజయ పథంలో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతికార్యకర్త..తానే అధ్యక్షుడిని అయ్యానన్నంత ఉత్సాహంతో నన్ను ఆశీర్వదిస్తున్నారు. అందరి ఆలోచనలు, సంకల్పంతో ముందుకెళ్తానని చెబుతూ అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయాలు తీసుకుంటానన్నారు. 'అందరూ ఏకగ్రీవంగా ఆశీర్వదించి భాజపా రాష్ట్ర అధ్యక్ష పదవితో గౌరవించారు. ఈ గౌరవాన్ని రెట్టింపు చేసేలా పనిచేస్తానని హామీ ఇచ్చారు. అలాగే తనపై నమ్మకముంచి గురుతరమైన బాధ్యతను అప్పగించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, హెూంమంత్రి అమిత్ షా సహా జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. "సామాన్య కార్యకర్తగా ఏబీవీపీలో ప్రస్థానం మొదలుపెట్టిన నాకు ఈరోజు రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసే అవకాశం కల్పించడం పార్టీ గొప్పతనానికి నిదర్శనం. ఇది పదవి కాదు, ఒక బాధ్యత. పురందేశ్వరి, సోము వీర్రాజు వంటి సీనియర్ల వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తాను," అని అన్నారు. ఏవీబీపీ ఆవిర్భావ దినోత్సవం రోజు బాధ్య తలు స్వీకరించడం ఆనందంగా ఉంది. దేశంలోనే రాష్ట్రాన్ని నంబర్ 1గా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వంతో కలిసి కృషి చేస్తానన్నారు. ఆయన ఇంకా మాట్లాడుతూ, రాజ్యాంగాన్ని అనుసరిస్తూ ప్రజల ఉన్నతికి మార్గాన్ని అవలంభిస్తూ ఉంటానని తెలియచెప్పేందుకే ముందుగా తాను అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆయన ఆశీస్సులు తీసుకుని ఇక్కడికి వచ్చినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా ఎందరో సిఎంలు, పిఎంలు అవుతున్నారంటే దానికి అంబేద్కర్ మహాశయుని కృషే కారణమన్నారు. అలాగే రాష్ట్రంలో ఎన్డీయే కూటమిని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తాను. మిత్రపక్షాలైన తెలుగుదేశం, జనసేన పార్టీలతో సమన్వయంతో పనిచేస్తూ, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి పాటు పడతాం. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, ప్రతి కార్యకర్త తానే అధ్యక్షుడనే స్ఫూర్తితో పనిచేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

## విశ్వనాథ పేరు పెట్టాలి



విజయవాడలోని లెనిన్ సెంటరుకు తెలుగుభాష వైభవాన్ని చాటిచెప్పిన విశ్వనాథ సత్యనారాయణ పేరు పెట్టాలి' అనిపేర్కొన్నారు. లెనిన్‌కు విజయ వాడలో సంబంధం ఏమిటని ప్రశ్నించారు? కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ తెలుగు కవి, జ్ఞానపీఠ్ అవార్డు అవార్డు గ్రహీతగా పేర్కొన్నారు. తెలుగును శాసనభాషగా చేసే ప్రయత్నంలో ఏర్పాటుచేసిన సంస్థకు ఆయన ఛైర్మన్‌గా రెండేళ్లు కష్టపడి పనిచేసి 1,400 పేజీల నిఘంటువును రూపొందించారని పేర్కొన్నారు. భారత దేశంతో ఎలాంటి సంబంధం లేని లెనిన్ పేరును ఎందుకు కొనసాగించాలి? మన సంస్కృతి, భాషకు సేవ చేసిన విశ్వనాథ సత్యనారాయణ గారిని సన్మానించాలి," అని ఆయన అన్నారు.



## పార్టీ బలోపేతంలో అందరిదీ కీలకపాత్రే: పురందేశ్వరి

కేంద్రమంత్రి శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ, పీవీఎన్ మాధవ్ నాయకత్వంలో భాజపా రాష్ట్రంలో మరింత బలపడుతుందని విశ్వాసం వ్యక్తంచేశారు. "మాధవ్ గారి నియామకం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఆయన నాయకత్వంలో భాజపా రాష్ట్రంలో గొప్ప విజయాలు సాధిస్తుంది," అని ఆమె అన్నారు. కార్యకర్తలు, నాయకుల సహకారంతో పార్టీ 25 లక్షల సభ్యత్వానికి చేరుకుందన్నారు. భాజపాలో అంతర్గత ప్రజాస్వామ్యం మేరకు పారదర్శకంగా మండల, జిల్లా అధ్యక్షుల నియామకం జరిగింది. అందులో భాగంగానే రాష్ట్ర అధ్యక్షుల నియామకం జరిగింది. జాతీయ కౌన్సిల్ కూడా ఎన్నిక చేయడం జరిగింది. ఇవి పూర్తయితే జాతీయ అధ్యక్షుడి ఎన్నిక జరుగుతుందన్నారు. కార్యకర్తలందరితో చర్చించి మాధవ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. మాధవ్ తండ్రి చలపతిరావు రాష్ట్ర అధ్యక్షులుగా పోరాట పటిమతో, పలు సమస్యల పోరాటానికి ఎనలేని కృషి చేశారని, భార్యతో కలసి జైలు జీవితం గడిపారని ఆ కుటుంబం నుంచి వచ్చిన మాధవ్‌కు రాష్ట్ర సమస్యలు, అభివృద్ధిపై సంపూర్ణ అవగాహన ఉందన్నారు. తన పదవీకాలంలో సహకరించిన ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. మాధవ్ నాయకత్వంలో పార్టీ మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుందన్న పూర్తి విశ్వాసం నాకుంది. ఆయనకు నా సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది," అని ఆమె పేర్కొన్నారు.



## క్రమశిక్షణతో ముందుకు సాగుదాం: సోము వీర్రాజు

సీనియర్ నాయకుడు, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు మాట్లాడుతూ, పీవీఎన్ మాధవ్ నాయకత్వం పార్టీకి కొత్త ఊపిరి లభిస్తుందని అన్నారు. భాజపాలో గతంలో నిర్వర్తించిన బాధ్యతలు రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి దోహదపడతాయని అన్నారు. పార్టీ కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి, రాష్ట్రంలో భాజపా బలాన్ని పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. కూటమిలో ఉంటూ పార్టీని అభివృద్ధి చేసుకుంటామని పేర్కొన్నారు.

ఆనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలను అధ్యక్షులు శ్రీ మాధవ్‌ను సన్మానించి అభినందించారు.

ఎమ్మెల్యే, శాసనసభా పక్షనేత పీ.విష్ణు కుమార్ రాజు, లంక దినకర్, జి. సీతారాం అంజనేయ చౌదరి, బి.శివన్నారాయణ, దయాకర్‌రెడ్డి, అడ్డూరి శ్రీరాం, వంటి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# అశేష జనవాహిని మధ్య భారీ ర్యాలీ



పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి ముందు, జులై 9న ఉదయం 8.30 గంటలకు విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం ఎదురుగా ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించా రు. అక్కడి నుంచి భాజపా రాష్ట్ర కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. పీవీఎన్ మాధవ్‌కు స్వాగతం పలు కుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఈ ర్యాలీలో పాల్గొన్నారు. పలు ప్రాంతాల్లో మాధవ్‌కు గజమాల లు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. "భారత్ మాతా కీ జై" నినాదాలతో, పార్టీ జెండాలతో ఏలూరు రోడ్డు మార్గం హోరెత్తింది. మార్గమధ్యంలో లెనిన్ సెంటర్ వద్ద ఉన్న జ్ఞానపీఠ అవార్డు గ్రహీత, కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ విగ్రహానికి మాధవ్ పూలమాల వేసి నివాళులర్పించారు.







E - TICKET BOOKING


ONE WAY



# మార్గదర్శకుల స్ఫూర్తి, కార్యకర్తల బలంతో

# ఏపీలో పార్టీని బూత్ స్థాయిలో బలోపేతం చేస్తాం




## భాజపా రాష్ట్ర అధ్యక్షునిగా పివిఎన్ మాధవ్ ఎన్నిక

తొలి మార్గదర్శకుల స్ఫూర్తి, కార్యకర్తల బలంతో ఏపీలో కాషాయ జెండా ఎగరేస్తామని భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పివిఎన్ మాధవ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ భాజపా రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికలయ్యాక తరువాత, మాధవ్ ఉత్తేజకరమైన ప్రసంగం చేశారు. భారతీయ జనతా పార్టీ దాని సైద్ధాంతిక పూర్వఅధ్యక్షులతో తన కున్న లోతైన వ్యక్తిగత, కుటుంబ సంబంధాన్ని ఆయన నొక్కిచెప్పారు. భాజపాకి పూర్వగామి అయిన జనసంఘ్‌లో నిబద్ధత కలిగిన నాయకుడిగా పనిచేసిన తన తండ్రి పీవీ చలపతిరావును స్మరించుకుంటూ ఆయన తనప్రసంగాన్ని ప్రారంభించారు. సాంస్కృతికంగా పాతుకుపోయిన, స్వావలంబన కలిగిన భారతదేశాన్ని నిర్మించాలనే పార్టీ సిద్ధాంతకర్తలైన దీన్‌దయాళ్ ఉపాధ్యాయ, శ్యామ ప్రసాద్ ముఖర్జీల దార్శనికతకు నివాళిగా తన తండ్రి తన సోదరీమణులకు వారి పేర్లను పెట్టారని మాధవ్ వెల్లడించారు. రాజకీయ కార్యాచరణకు అపారమైన త్యాగం అవసరమైన రోజుల్లో, పార్టీ సిద్ధాంతాల పట్ల తన కుటుంబం యొక్క అచంచలమైన నిబద్ధతగా ఈ విషయాన్ని గుర్తుచేసుకున్నారు. ఆ తొలి రోజుల్లో పార్టీ పట్ల నాయకులు, కార్యకర్తలు అసాధారణమైన విధేయతను ప్రదర్శించేవారన్నారు. తరచుగా వ్యక్తిగత ప్రయోజనాల కంటే పార్టీ లక్ష్యానికే ప్రాధాన్యత ఇచ్చేవారని మాధవ్ పేర్కొన్నారు. ఉదాహరణకు, తనతండ్రి పార్టీ ఆశయాల కోసం తనను తాను పూర్తిగా అంకితం చేసుకోవడానికి స్థిరమైన ప్రభుత్వ ఉద్యోగాన్ని వదులుకున్నారు. ఈ అంశాన్ని వర్తమానంతో ముడిపెడుతూ, ఆ తొలి మార్గదర్శకులు కలలుగన్న ఆశయాలు ఇప్పుడు ఫలించాయని మాధవ్ ఉద్ఘాటించారు. కార్యకర్తలైన అటల్ బిహారీ వాజ్‌పేయి, నరేంద్ర మోదీ వంటి వారు ప్రధాను లుగా ఎదగడం పార్టీ యొక్క శాశ్వత బలానికి నిదర్శనమన్నారు. అణకువగల నేపథ్యం నుంచి వచ్చిన ప్రతిభను ప్రోత్సహించే పార్టీ నిబద్ధతకు నిదర్శనమని ఆయన ఉదహరించారు.

భాజపాలో క్షేత్రస్థాయి నెట్‌వర్క్ యొక్క పరస్పర సంబంధాన్ని, కార్యకర్తల త్యాగాల లోతైన ప్రభావాన్ని తెలియచేస్తూ నాటి ఎమర్జన్సీ కాలాన్ని (1975–1977) మాధవ్ గుర్తుచేసుకున్నారు. ఒక హృద్యమైన సంఘటనను పంచుకున్నారు. నిర్బంధం నుండి తప్పించుకోవ డానికి తన తండ్రి మహారాష్ట్రలోని ఒక కార్యకర్త ఇంట్లో తలదాచుకున్నారని తెలిపారు. ఆ కార్యకర్త కుమారుడే నేటి మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ అని, అలాగే ఆ సమయంలో తమ కుటుంబానికి ఆహారం అందించి ఆదుకున్న మరో కార్యకర్త నితిన్ గడ్కరీ ఇప్పుడు ప్రము ఖ కేంద్ర మంత్రిగా సేవలందిస్తున్నారని ఆయన గుర్తు చేసుకున్నారు.

తన ముందు అధ్యక్షురాలిగా పనిచేసిన శ్రీమతి పురందేశ్వరి సేవలను మాధవ్

అభినందించారు. ఆమె నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో భాజపా ముగ్గురు పార్లమెంటు సభ్యులు, ఎనిమిది మంది శాసనసభ్యులు, ఇద్దరు రాజ్యసభ సభ్యు లు, ఒక శాసనమండలి సభ్యునితో సహా ముఖ్య మైన ఎన్నికల మైలురాళ్లను సాధించారని కొని యాడారు. ఈ పునాదిపై పార్టీని మరింత బలో పేతం చేస్తానని, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఆశాజ్యో తిగా, ప్రగతికి చిహ్నంగా పార్టీ నిలుస్తుందని ఆయన ప్రతిజ్ఞ చేశారు.



## ఆంధ్రప్రదేశ్ కోసం దార్శనికత

మాధవ్ తన కొత్త రాష్ట్ర అధ్యక్ష పదవిని అధికా రంలా కాకుండా, ప్రజలకు సేవ చేయడానికి, ఆంధ్రప్రదేశ్‌లో భాజపా ఉనికిని బలోపేతం చేయడానికి ఒక గొప్ప బాధ్యతగా అభివర్ణించా రు. రాష్ట్ర సవాళ్లను ఎదుర్కోగల, ప్రజల ఆకాం క్షలను నెరవేర్చగల అజేయ శక్తిగా పార్టీని తీర్చి దిద్దాలనే దార్శనికతను ఆయన వ్యక్తం చేశారు. భాజపాకి సైద్ధాంతిక వెన్నెముక అయిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉ త్సవాలు జరుపుకుంటున్న 2025 సం వత్సరం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. అలాగే, 1965లో విజయవాడలో జరిగిన జాతీయ సదస్సులో దీన్ దయాళ్ ఉపాధ్యా య సంపూర్ణ మానవాభివృద్ధిని కాంక్షించే 'ఏకా త్మ మానవతావాదం' ను ఆవిష్కరించి 60 ఏళ్లు పూర్తవుతున్న విషయాన్ని గుర్తుచేశారు.

ప్రధాని శ్రీ నరేంద్రమోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలను మాధవ్ ప్రశంసించారు. ముఖ్యంగా, తొమ్మిది పాకిస్తానీ వైమానిక స్థావరాలను ధ్వంసం చేసిన "ఆపరేష న్ సిందూర్"లో భారత తన సైనిక బలాన్ని, వ్యూహాత్మక నైపుణ్యాన్ని ప్రపంచ వేదిక పై ప్రద ర్శించిందని ఆయన కొనియాడారు. అలాగే, శ్రీమతి పురందేశ్వరి తన అంతర్జాతీయ పర్యట నలలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశం యొక్క దృఢమైన వైఖరిని స్పష్టంగా తెలియజే యడాన్ని, దేశ సైనిక, సాంకేతిక సామర్థ్యాలను ప్రపంచ నాయకులకు వివరించడాన్ని ఆయన ప్రశంసించారు.

ఇటీవల విశాఖపట్నంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనను గుర్తుచేసుకుంటూ, 1996లో ఆంధ్ర ప్రదేశ్‌లో బలంగా ఉన్నప్పటికీ భాజపా ఎందు కు రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకోలేకపో యిందని మోడీ సూటిగా ప్రశ్నించిన విషయాన్ని



మాధవ్ గుర్తుచేసుకున్నారు. అట్టడుగు స్థాయి కార్యకర్తలను సమీకరించడం, పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని ఉపయోగించుకోవడంపై మోడీ ఇచ్చిన మార్గదర్శకత్వం, భాజపా ఉనికిని బలోపేతం చేయడానికి తనకు స్ఫూర్తినిచ్చిందని మాధవ్ అన్నారు. రాష్ట్ర గొప్ప సాంస్కృతిక వారసత్వం, సంప్రదాయాలు, పండుగలలో మిళితమైన బలమైన ఆంధ్ర గుర్తింపును పెంపొందించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు. తెలుగు భాషను ప్రోత్సహించాలని, దానిని అధికార భాషగా గుర్తించడానికి కృషి చేయాలని, అలాగే అమరావతిని ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా స్థాపించడానికి పనిచేయాలని మాధవ్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సాంస్కృతిక శోభను, ఆధునిక అభివృద్ధిని ప్రతిబింబించే చైతన్యవంతమైన, సంపన్నమైన ఆంధ్రప్రదేశ్‌గా 'యోగాంధ్ర'ను ఆయన ఆకాంక్షించారు. యోగాంధ్రను విజయవంతం చేయడంతో పాటు రాష్ట్ర అభివృద్ధి అజెండాను ముందుకు తీసుకెళ్లడంలో సహకరిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి సత్య కుమార్, నారా లోకేష్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.




తెలుగుదేశం పార్టీ (టీడీపీ), జనసేనతో కలిసి నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డీఏ)లో భాగంగా, భాజపా కార్యకర్తలు ఒక చేతిలో పార్టీ జెండాను, మరో చేతిలో ఎన్‌డీఏ ఎజెండాను మోస్తూ ఐక్యంగా ముందుకు సాగాలని మాధవ్ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విజయాలు, సేవలను ప్రతి ఇంటికి చేర్చాలని, భాజపా వారసత్వం, ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు లబ్దిచేకూర్చేలా చూడాలని మాధవ్ పార్టీ కార్యకర్తలను కోరారు. పార్టీ దార్శనికతను, ప్రభుత్వ విజయాలను విస్తృతం చేయడం ద్వారా ప్రజా విశ్వాసాన్ని పెంపొందించాలని, ఆంధ్రప్రదేశ్ రాజకీయ, సాంస్కృతిక రంగంలో భాజపాని ఒక ప్రముఖ శక్తిగా నిలబెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు.



## జాతీయ నాయకత్వానికి కృతజ్ఞతలు : పురందేశ్వరి, భాజపా మాజీ అధ్యక్షురాలు

ఆంధ్రప్రదేశ్ భాజపా రాష్ట్ర అధ్యక్షునిగా పివిఎన్ మాధవ్ బాధ్యతలు స్వీకరించిన కార్యక్రమంలో పార్టీ మాజీ అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి ప్రసంగించారు. ఆమె తన ప్రసంగంలో పార్టీకి తన సేవలు, కార్యకర్తల సహకారం, మాధవ్ నాయకత్వంపై ఆశాభావం వ్యక్తం చేశారు. పురందేశ్వరి మాట్లాడుతూ, భాజపా తనను అన్ని విధాలుగా గౌరవించిందని, జాతీయ మహిళా మోర్చా ఇన్‌ఛార్జిగా, జాతీయ ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర అధ్యక్షురాలిగా, ఎంపీగా వివిధ బాధ్యతలు అప్పగించినందుకు పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. చలపతిరావు, వెంకయ్య నాయుడు, వి. రామరావు, బండారు దత్తాత్రేయ, ఇంద్రసేనారెడ్డి, విద్యాసాగరరావు, హరిబాబు వంటి పూర్వ నాయకుల అడుగుజాడల్లో నడుస్తూ పార్టీని బలోపేతం చేసినట్లు చెప్పారు. విశాఖ ఉక్కు ఉద్యమం, 1969లో పోలవరం ఉద్యమం, 1972–73లో ప్రత్యేకాంధ్ర ఉద్యమం, ఎమర్జన్సీ సమయంలో జైలుకు వెళ్లిన చలపతిరావు పోరాట శైలి నుంచి తాను ఎంతో నేర్చుకున్నానని పురందేశ్వరి వివరించారు. కార్యకర్తల సహకారంతోనే కూటమిలో ఎమ్మెల్యేలు, ఎంపీల

విజయం సాధ్యమైందని, తాను ఎప్పుడూ స్వలాభాపేక్ష లేకుండా పార్టీకోసం పనిచేశానని అన్నారు. పార్టీ నిర్ణయాలను ఎల్లప్పుడూ సీనియర్ నాయకులతో కలిసి తీసుకున్నానని, పార్టీకి ప్రాధాన్యత ఇస్తూ పనిచేశానని చెప్పారు. కొత్త అధ్యక్షుడు మాధవ్ కార్యకర్తల మనోభావాలను గౌరవిస్తూ, సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మాధవ్‌కు పార్టీ పట్ల మంచి అవగాహన ఉందని, జాతీయ నాయకత్వం తనపై విశ్వాసం చూపి బాధ్యతలు అప్పగించినందుకు ధన్యవాదాలు తెలిపారు.కూటమిలో, ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్నందున, ఆచితూచి మాట్లాడుతూ కార్యకర్తల, నాయకుల మనోభావాలను గౌరవిస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని పురందేశ్వరి సూచించారు.

## ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాలి : సత్యకుమార్, రాష్ట్ర మంత్రి

కూటమి పార్టీలు 164 సీట్లు సాధించడానికి కీలకంగా పనిచేసిన పురందేశ్వరిగారికి ధన్యవాదాలు.



ఈ స్థాయికి రావడానికి పార్టీ పూర్వ అధ్యక్షులు చేసిన త్యాగాలను గుర్తుంచుకోవాలి. వారి నాయకత్వాన్ని స్ఫూర్తిగా తీసుకుని కార్యకర్తలను ఉత్తేజితులను చేసి పార్టీ లక్ష్యాలను పూర్తిచేసే లక్షణాలు అధ్యక్షులు మాధవ్‌లో ఉన్నాయి. సీట్లతో మొదలుకుని 3 సార్లు అధికారంలోకి వచ్చాం. 16 రాష్ట్రాల్లో సొంతగా అధికారంలో ఉన్నాం. గుజరాత్‌లో 7 సార్లు కొన్ని రాష్ట్రాల్లో 4, 3 సార్లు అధికారంలో ఉన్నాం. బూత్‌స్థాయిలో పనిచేసే కార్యకర్తల వల్ల పార్టీ అధికారంలోకి వచ్చింది. రాష్ట్రంలో కూడా అధికారంలోకి రావడానికి కృషిచేయాలి. ప్రతిబూత్ నుంచి 500 మందికి తగ్గకుండా వెళ్లినపుడే మన బలం తెలుస్తుంది. మన బలం పుంజుకున్నపుడు మనకు గుర్తింపు లభిస్తుంది. ప్రజల్లోకి వెళ్లి అందరిని కలిసి పార్టీ సిద్ధాంతాన్ని పథకాలను వివరించాలి. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా నిలబడాలి. మాధవ్, తండ్రి అడుగుజాడల్లో నడిచి సామాన్య కార్యకర్తలా పనిచేసి నేడు పార్టీకి అధ్యక్షుడయ్యారు. ఆయన శక్తిమేరకు పార్టీ లక్ష్యాలను పూర్తిచేయాలని ఆశిస్తున్నాను.

## ఇతర పార్టీలకు శాతాలు నిర్ణయించే స్థానానికి ఎదగాలి : శ్రీనివాసవర్మ, కేంద్రమంత్రి

శ్రీమతి పురందేశ్వరి, వైకాపా ప్రభుత్వ పాలనా వైఫల్యాలపై పోరాడి పార్టీని గెలిపించారు. పార్టీ



అప్పగించిన బాధ్యతలను పురందేశ్వరి సమర్థవంతం గా నిర్వహించారు. ఆమె కాలంలోనే నేను ఎంపీని, మంత్రిని అయ్యాను. అధ్యక్షులు మాధవ్ మనతో కలసి ఏళ్ల తరబడి పనిచేసిన కార్యకర్త. ఆయన తండ్రి కార్యకర్తలను బిడ్డల్లా చూశారు. మనం 5, 10 శాతం కాదు ఇతర పార్టీలకు ఆ స్థాయిలో ఇచ్చే స్థానానికి చేరుకునేలా మాధవ్ నాయకత్వంలో ఎదగాలి.

## భాజపాను బలోపేతం చేయాలి : సిఎం రమేష్, ఎంపి

కూటమిని కలుపుకుంటూ భాజపాను బలోపేతం చేయాలి. ఎన్నికల్లో కష్టపడ్డ కార్యకర్తలకు గుర్తింపు కావాలి. కార్యకర్తలకు న్యాయం జరగడం



లేదనే అభిప్రాయం ఉంది. కూటమి నుంచి అవసరమైన పదవులు తీసుకురావాలి. అధ్యక్షులు మాధవ్ ఈ అంశానికి తగిన ప్రాధాన్యతను ఇచ్చి పరిష్కరిస్తారని ఆశిస్తున్నా. మాధవ్ తన తండ్రితో సహా సేవా కార్యక్రమాలు చేయడంలో ముందుంటారు. అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి.

## మిత్రధర్మం పాటిస్తూనే పదవులు పొందాలి : ఆర్ కృష్ణయ్య, రాజ్యసభ సభ్యులు

మిత్రధర్మం పాటిస్తూనే భాజపాకు పదవులు తీసుకురావాలి. ప్రధాని మోడీ ప్రపంచంలోనే గొప్ప నాయకుడిగా గుర్తింపు పొందారు. గతంలో ఆహార ఉత్పత్తులను దిగుమతి చేసుకునేవాళ్లం. ఇప్పుడు గరిష్ట ఉత్పత్తి సాధించి ఎగుమతులు చేస్తున్నాం. అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో






మూడోదిగా అవతరించాం. ఇవన్నీ మోడీ వల్లనే సాధ్యమయ్యాయి. కేంద్ర పథకాలు ప్రచారం చేసి పార్టీని బలోపేతం చేయాలి.

### భాజపా లేకంటే పరిస్థితి మరోలా ఉండేది : విష్ణుకుమారరాజు, ఎమ్మెల్యే

భాజపా కూటమిలో కలసి ఉండకపోతే పరిస్థితులు మరోలా ఉండేవని రాష్ట్ర ప్రభుత్వానికి తెలుసు. కూటమి ప్రభుత్వంలో 5 శాతం మనది



అనడం సరికాదు. రానున్న ఎన్నికల్లో తక్కువ సీట్లు ఇస్తామంటే కుదరదు. 30 ఏళ్లుగా పనిచేస్తున్న పార్టీ కార్యకర్తలకు పదవుల విషయంలో న్యాయం జరగడం లేదు. కూటమిలో కలసి ఉంటూనే మనం అత్యధిక సీట్లు అధ్యక్షులు సాధించాలి.

### 2029 ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించాలి : ఆదినారాయణరెడ్డి, ఎమ్మెల్యే

రాబోయే ఎనిమిది నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయి. మనం తగినసీట్లు సాధించాలి. కూటమిలో మనకు సరైన స్థానం లభించలేదు. ప్రత్యక్ష ఎన్నికల్లో గాని నామినేటెడ్‌గాని, పదవులకు మనం అడిగిన సీట్లు ఇవ్వడం లేదు. అధ్యక్షులు మాధవ్ కృష్ణుడిలా పనిచేసి ఎక్కువ సీట్లు సాధించాలి. 2029 ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించాలి. ప్రధాని ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీములో కార్యకర్తలు లబ్దిపొందేలా చూడాలి. వారి ఆర్థిక పరిస్థితి మెరుగవ్వాలి.

### భాజపా ఏ రాష్ట్రాన్ని వదిలే ప్రశక్తే లేదు : సోమువీర్రాజు, ఎమ్మెల్సీ

అధ్యక్షులు మాధవ్ పార్టీ పట్ల, సమాజం పట్ల





చిన్నతనం నుంచే పూర్తి అవగాహన కలిగి ఉన్నారు. విద్యావేత్త, ఆర్థికవేత్త. మాధవ్ భిన్నమైన విధానంలో రాజకీయం చేస్తారు. మాధవ్ తండ్రి చలపతిరావు అద్భుతమైన వ్యక్తి. ఆయన నుంచి చాలా నేర్చుకున్నా. అధ్యక్షుడిగా అన్ని రకాల అర్హతలు మాధవ్‌కు ఉన్నాయి. ఏ రాష్ట్రంలోనూ అధికారంలోకి రాకుండా వదిలే ప్రశక్తి భాజపాకు లేదు.

### ఏ బాధ్యతను అయినా నిర్వహిస్తా : జకియా ఖానుం, శాసన మండలి డిప్యూటీ స్పీకర్

ఏ బాధ్యత అప్పగించినా నిర్వహిస్తాను. ప్రధాని మోడీ 11 ఏళ్లుగా దేశాన్ని పాలిస్తూ అభివృద్ధిలోకి తీసుకువస్తున్నారు. ముఖ్యంగా మహిళల ఆర్థిక స్వాతంత్ర్యానికి పలు పథకాలు అమలుచేస్తున్నారు. ట్రిపుల్ తలాక్ రద్దుచేసి పేద ముస్లిం మహిళలకు ఎంతో మేలు చేశారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తా. ఏపీలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తా.



# భాజపా జాతీయ మండలి సభ్యులు

భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యుల పేర్లనూ పార్టీ ఎన్నికల పరిశీలకులు, బెంగళూరు సెంట్రల్ ఎంపీ పీసీ మోహన్ ప్రకటించారు. జాతీయ కౌన్సిల్ సభ్యులుగా 40 మందికి చోటు దక్కింది. మాజీ సీఎం ఎన్. కిరణ్ కుమార్ రెడ్డితో పాటు దగ్గుబాటి పురందేశ్వరి, భూపతి రాజు శ్రీనివాసవర్మ, సీఎం రమేష్, పాకా వెంకట సత్య నారాయణ, సత్యకుమార్ యాదవ్, పి. విష్ణుకుమార్ రాజు, జీవీఎల్ నరసింహా రావు, సోము వీర్రాజు, కురసా ఉమామహేశ్వరరావు, పంగి రాజా రావు, పైడి వేణుగోపాల్, రెడ్డి పావని, ఎస్. కాశీ విశ్వనాథరాజు, పిల్లా రామ కుమారి, వి. సూర్యనారాయణరాజు, అయ్యాజీ వేమ, ఆర్. శ్రీదేవి, సీతారామాంజనేయ చౌదరి, బి. నిర్మలకిషోర్, వైఎస్ చౌదరి, సాధినేని యామినీశర్మ, బిట్ర వెంకట శివన్నారాయణ, కృపారావు, అన్నెం సతీష్, మువ్వల వెంకటరమణ, లంకా దినకర్, దారా సాంబయ్య, ఎస్.సురేష్ రెడ్డి, ముని సుబ్రహ్మణ్యం, ఎస్.దయాకర్ రెడ్డి, సి.బాబు, నిషిధరాజు, ఆదినారాయణ రెడ్డి, ఎస్.విష్ణువర్ధన్‌రెడ్డి, గుడిసే దేవానంద్, పి.వి.పార్థసారథి, సీహెచ్, సావిత్రి, మేడా మురళి, అంకల్ రెడ్డిలకు జాతీయ కౌన్సిల్ సభ్యులుగా అవకాశం కల్పించారు.











































# భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా పీవీఎన్ మాధవ్



భాజపా ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడిగా ఉత్తరాంధ్రకు చెందిన సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే పివిఎన్ మాధవ్‌ను ఎన్నుకున్నారు. బీసీ వర్గానికి చెందిన మాధవ్ వివాదరహితుడు. మాధవ్ ఉన్నత విద్యావంతుడు. పార్టీకి విధేయుడిగా, క్షేత్ర స్థాయిలో మంచి సంబంధాలు కలిగిన నేతగా, బలమైన సామాజికవర్గానికి ప్రతినిధిగా మాధవ్‌కు గుర్తింపు ఉంది. ఈ నేపథ్యంలో, పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా, సుదీర్ఘకాలంగా ఆయన చేసిన సేవలను బీజేపీ అధిష్ఠానం గుర్తించి కీలకమైన బాధ్యతలు అప్పగించింది. సౌమ్యుడిగా, అందరినీ కలుపుకుపోయే నేతగా మాధవ్‌కు పేరుంది. ఇది రాష్ట్రంలో మిత్రపక్షాలతో సఖ్యతగా ఉంటూనే, పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందని అధిష్ఠానం విశ్వసిస్తోంది. ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన మాధవ్, వెనుకబడిన వర్గాలకు ప్రతినిధిగా ఉన్నారు. ఈ ప్రాంతంలో పార్టీబలాన్ని పెంచుకోవడంతోపాటు, రాష్ట్రంలో కీలకమైన బీసీ ఓటు బ్యాంకును ఆకర్షించడంలో ఇది దోహదపడుతుందని పార్టీ భావిస్తోంది. 2017లో ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా గెలిచి, శాసన మండలిలో భాజపా ఫ్లోర్ లీడర్‌గా సమర్థవంతంగా పనిచేశారు. ఇది ఆయనకు శాసనసభా వ్యవహారాలపై మంచి పట్టును ఇచ్చింది.

## కార్యక్రమాల సమర్థ నిర్వహణ

విశాఖపట్నంలో భాజపా నిర్వహించిన అనేక కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి, పార్టీ అగ్ర నాయకుల మన్ననలు పొందారు. విశాఖపట్నం కేంద్రంగా ఆయన క్రియాశీలక పాత్ర పోషించారు. బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, జాతీయ కార్యదర్శిగా పనిచేసిన అనుభవంతో యువతను పార్టీవైపు ఆకర్షించడంలో ఆయనకు మంచి పట్టుంది. క్షేత్రస్థాయిలో యువత సమస్యలపై పోరాటాలు నిర్వహించిన అనుభవం ఆయనది. విశాఖపట్నం, ఉత్తరాంధ్ర ప్రాంతాల్లోని అనేక స్థానిక సమస్యలపై, ఉదాహరణకు, భూకబ్జాలు, నిర్వాసితుల సమస్యలు వంటి అంశాలపై ఆయన పోరాటాలు చేశారు. ఇది ప్రజలతో ఆయనకు బలమైన సంబంధాలను ఏర్పరచింది. భాజపా నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో మాధవ్ చురుగ్గా పాల్గొన్నారు. సభ్యత్వాన్ని 25 లక్షలకు చేర్చే క్రమంలో ఉత్తరాంధ్రలో పార్టీ సభ్యత్వ నమోదులో ఆయన కృషి ఉందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. 2019లో జరిగిన సభ్యత్వ నమోదు డ్రైవ్ సందర్భంగా కూడా, పార్టీలోకి కొత్త వారిని ఆహ్వానించడంలో ఆయన క్రియాశీలకంగా వ్యవహరించారు.

## విద్యాభ్యాసం

విశాఖపట్నానికి చెందిన పాతతరం బీజేపీ నాయకుడు పీవీ చలపతిరావు కుమారుడు మాధవ్. చలపతిరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భాజపా రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేశారు. అదే వారసత్వాన్ని తన పనితీరు ద్వారా మాధవ్ అందిపుచ్చుకున్నారని మిత్రులు చెబుతున్నారు. చలపతిరావు దంపతులకు అనకాపల్లిలో 1973 ఆగస్టు 10న మాధవ్ జన్మించారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాల కారణంగా





గర్భవతిగా ఉన్న మాధవ్ తల్లి రాధా చలపతిని జైల్లో ఉంచారు. మాధవ్ కూడా శిశువుగా ఆమెతో పాటు కొంతకాలం పోలీస్ స్టేష న్‌లో గడిపారు. విశాఖ జిల్లా ఆనంద పురం మండలం గుడిలోవ సంఘ్ పాఠ శాలలో ఒకటి నుంచి 12వ తరగతి వరకు చదువుకు న్నారు. విశాఖపట్నం వీఎస్ కృష్ణా ప్రభు త్వ డిగ్రీకళాశాలలో బీకాం పూర్తిచేశారు. ఐసీడబ్ల్యుఏలో పాసై అక్కడే కంప్యూటర్ అప్లికేషన్స్‌లో పీజీ డిప్లమోచేశారు. ఆంధ్ర యూనివ ర్సిటీలో ఎంబీఏ చేశారు.

## రాజకీయ నేపథ్యం

మాధవ్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్)లో క్రమశిక్షణ కలిగిన కార్య కర్తగా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. విద్యార్థి దశలో ఏబీవీపీలో చేరి పలు కార్యక్రమా ల్లో పాల్గొన్నారు. భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం)లో 2003లో చేరి క్రియాశీల రాజకీ య జీవితానికి శ్రీకారం చుట్టారు. 2003 నుం చి 2007 వరకు బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా పనిచేశారు. 2007 నుంచి 2010 వరకు మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చేశారు. 2010-20 13 వరకూ బీజేవైఎం జాతీయ ప్రధాన కార్యద ర్శిగా పనిచేశారు. 2009లో విశాఖ ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యేగా బీజేపీ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ గా 2017లో పోటీ చేసి విజయం సాధించారు. శాసన మండలిలో బీజేపీ ఫ్లోర్ లీడర్‌గా సేవలు అందించారు. భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా, ప్రస్తుతం భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మాధవ్‌కు మాతృ భాషతోపాటు ఇంగ్లిష్, హిందీ భాషల్లో మంచిపట్టు ఉంది. విశాఖపట్నంలో బీజేపీ జాతీయ నాయకుల సమావేశాలు నిర్వహిస్తే వారి ప్రసంగాన్ని అనువదించే బాధ్య త ఆయనకే అప్పగిస్తారు. ప్రధాని మోదీతో పాటు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తదితరుల





ప్రసంగాలను అనువదించిన అనుభవం మాధవ్‌కు ఉంది. పీవీఎన్ మాధవ్ నియామకం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో పార్టీని సంస్థాగతంగా పటిష్టంచేసి, క్షేత్రస్థాయిలో కార్యకర్తల బలా న్ని పెంచుకోవాలని భాజపా అధిష్ఠానం లక్ష్యంగా పెట్టుకుం ది. ఆయన అనుభవం, సౌమ్య స్వభావం, సంస్థాగత పట్టు పార్టీకి కొత్త ఉత్తేజాన్ని ఇస్తా యని పార్టీ శ్రేణులు ఆశిస్తున్నాయి.



# విశాఖలో భాజపా నూతన సారథికి ఘన స్వాగతం



ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ (భాజపా) నూతన అధ్యక్షుడిగా నియమితులైన శ్రీ పీవీఎస్ మాధవ్‌కు ఆయన సొంత గడ్డ విశాఖపట్నంలో పార్టీ శ్రేణులు బ్రహ్మరథం పట్టాయి. రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలి సారిగా నగరానికి విచ్చేసిన ఆయనకు విమానాశ్రయంలో అపూర్వ స్వాగతం లభించింది. భారతీయ జనతా యువ మోర్చా, భారతీయ మహిళ మోర్చా, దళిత, గిరిజన, కిసాన్ మోర్చా, ఏబీవీపీ, విశ్వహిందూ పరిషత్ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూలమాలలు, శాలువాలతో సత్కరించి, జయజయధ్వానాలతో తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు శ్రీ సి.ఎం. రమేష్, ఏపీ భాజపా శాసన సభాపక్ష నేత, విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ విష్ణుకుమార్ రాజు, ఎచ్చెర్ల శాసనసభ్యులు శ్రీ ఎన్. ఈశ్వరరావు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ సాగి కాశీ విశ్వనాథరాజు, విశాఖ నగర భాజపా అధ్యక్షులు శ్రీ పరుశరామ రాజు, పార్టీ సీనియర్ నాయకులు సురేంద్ర, డి.ఎస్.వర్మ వంటి ప్రముఖులు పాల్గొన్నారు.

## భారీ ర్యాలీతో నగరంలో సందడి

విమానాశ్రయం వెలుపల వేలాదిగా ఎదురుచూస్తున్న కార్యకర్తల నడుమ, శ్రీ మాధవ్‌ను నాయకులు భుజాలపైకి ఎత్తుకుని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం, విమానాశ్రయం నుండి లాసన్స్‌బే కాలనీలో ఉన్న భాజపా నగర కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నగరంలోని ప్రధాన రహదారుల గుండా సాగడంతో, పలు ప్రాంతాలలో ప్రజలు, అభిమానులు ఆయనకు స్వాగతం పలికారు. దారి పొడవునా పార్టీ జెండాలు, ప్రధాని నరేంద్రమోడీ, జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, పీవీఎస్ మాధవ్‌ల చిత్రాలతో కూడిన ఫ్లెక్సీలు వెలిశాయి. కార్యకర్తల నినాదాలతో నగరం మారుమోగింది.



## కార్యకర్తలకు సముచిత స్థానం

పార్టీ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమం అనంతరం శ్రీ మాధవ్ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. తన వంటి సామాన్య కార్యకర్తకు రాష్ట్ర అధ్యక్ష పదవిని కట్టబెట్టడం, భాజపాలో కార్యకర్తలకు ఎంతటి గౌరవం, ప్రాధాన్యత ఉంటాయో చెప్పడానికి నిదర్శనమని అన్నారు. తన సేవలను గుర్తించి, ఈ గురుతర బాధ్యతను అప్పగించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,





జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, మరియు కేంద్ర నాయకత్వానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్తరాంధ్ర అభివృద్ధికి, కూటమి పటిష్టతకు పెద్దపీట:

రాష్ట్ర అధ్యక్షుడిగా, పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానని శ్రీ మాధవ్ హామీ ఇచ్చారు. ముఖ్యంగా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తరాంధ్ర ప్రాంతంతో పాటు, మొత్తం రాష్ట్రాభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి (ఎన్డీఏ) నాయకులతో సమన్వయం



చేసుకుంటూ, సమిష్టిగా ముందుకు సాగుతామని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధిలో భాగస్వాములు కావడమే కాకుండా, దేశ, రాష్ట్ర ప్రగతిలోనూ కీలక పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. తనకు అఖండ స్వాగతం పలికిన పార్టీ నాయకులకు, అశేషంగా తరలివచ్చిన కార్యకర్తలకు, అభిమానులకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం విశాఖ భాజపా శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది.

# టీటీడీని అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా గుర్తించాలి




తిరుమల తిరుపతి దేవస్థానాన్ని అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా గుర్తించాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ కోరారు. జాతీయ హిందూ ధార్మిక సదస్సు గాంధీనగర్‌లోని ఓ ప్రముఖ హోటల్లో జరిగింది. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా గుర్తించాలని, భారతీయ అత్యుత్తమ విలువలను ఇప్పటికీ కూడా ప్రపంచంలో 80 శాతం ప్రజలు తెలుసుకో లేకపోతునా రన్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలో భారతదేశం ఇటీవల నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం ద్వారా భారతీయ ఆధ్యాత్మిక విలువలను ప్రపంచానికి చాటి చెప్పిందన్నారు. భారతదేశం విశ్వగురు అయ్యే రోజు దగ్గరలోనే ఉందని అభిప్రాయపడ్డారు. దేవాలయాలపై ఇచ్చిన వివాదాస్పద జీవోను తక్షణమే రద్దు చేయాలని, దేవాలయాల ట్రస్ట్ బోర్డుల్లో ధార్మికులను మాత్రమే నియమించాలని, తిరుపతిని ఆధ్యాత్మిక నగరంగా ప్రకటించి మద్యం, మాంసం రహితంగా చేయాలని సమావేశంలో తీర్మానించారు. గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని, ప్రతీ ఆలయ అర్చకులకు రూ.10 వేల గౌరవవేతనం ఇవ్వాలని, ఆలయ భూముల్లో గోశాలలు ఏర్పాటు చేయాలని, దేవదాయ శాఖ ఆధ్వర్యంలోని ప్రతీదేవాలయం ఆదాయం, వ్యయం, ఆభరణ వివరాలు, భూములు, ఆస్తుల వివరాలు ఆన్లైన్లో అందుబాటులో ఉంచాలని తీర్మానించారు. శ్రీనివాస సరస్వతీ స్వామీజీ, ఆంధ్రప్రదేశ్ సాధుపరిషత్ గౌరవాధ్యక్షుడు అట్లూరి నారాయణ రావు, అధికార ప్రతినిధి తురగా శ్రీరాం, ప్రముఖ గాయకుడు గజల్ శ్రీనివాస్, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, రవి, పలువురు సాధువులు పాల్గొన్నారు.

## జగన్మాత సేవలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడి కుటుంబం

ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత దుర్గమ్మను భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. నగర భాజపా నాయకులు, దేవస్థానం అధికారులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేయించారు. మండపంలో వేద పండితులు ఆశీర్వచనం చేశారు. అమ్మవారి చిత్రపటం, శేష వస్త్రాలు, ప్రసాదాలను దేవస్థానం ఏఈవో రమేష్ అందజేశారు. కార్యక్రమంలో భాజపా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, స్థానిక నాయకులు పొట్టి శ్రీహరి, ఉత్తంచంద్ భండారి పాల్గొన్నారు.



# మహనీయులే ఆదర్శం - మధుకర్‌జీ

అల్లూరి సీతారామరాజు, పింగళి వెంకయ్య, స్వామి వివేకానంద వంటి గొప్పవారిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని భాజపా రాష్ట్ర నాయకులు శ్రీ మధుకర్ జీ పిలుపునిచ్చారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు జయంతి, పింగళి వెంకయ్య మరియు స్వామి వివేకానందల వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమానికి మధుకర్ జీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ వారి పాలనను ఎదిరించి పోరాడిన అల్లూరి మనందరికీ స్ఫూర్తి. ఆయనకు చిన్నప్పటి నుంచే దేవుడంటే భక్తి, నాయకత్వ లక్షణాలు, దానం చేసే గుణం ఉండేవి. ఎన్నో భాషలు నేర్చుకుని, అన్యాయాన్ని ఎదిరించి చాలా చిన్న వయసులోనే ప్రాణాలు అర్పించారన్నారు. కృష్ణా జిల్లాకు చెందిన పింగళి వెంకయ్య, 1921లో విజయవాడలో గాంధీజీ కోరిక మేరకు మన జాతీయ జెండాను రూపొందించిన గొప్ప వ్యక్తి. ఆయన మచిలీపట్నంలో 33 సంవత్సరాలు లెక్చరర్‌గా కూడా పనిచేశారు. మన భారతదేశ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని ప్రపంచమంతటికీ చాటి చెప్పిన మహానుభావుడు స్వామి వివేకానంద అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఉప్పలపాటి శ్రీనివాసరాజు, ముప్పల వెంకట సుబ్బయ్య, భరత్ కుమార్ యాదవ్, సయ్యద్ బాషా, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.




## సీనియర్ నాయకులను కలసిన అధ్యక్షులు



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పివిఎన్ మాధవ్ గుంటూరు లోని భాజపా సీనియర్ నాయకులు జూపూడి రంగరాజుగారి కుటుంబాన్ని కలుసుకుని వారి నుంచి ఆశీర్వచనాలు తీసుకున్నారు. రంగారాజుగారి మాతృమూర్తి జనసంఘ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీమతి హైమవతిగారికి పాదాభివందం చేశారు. ఈ సందర్భంగా హైమవతిగారు నాటి సంఘటనలను గుర్తుచేసుకున్నారు.

## మాజీ కార్పొరేటర్ కు సన్మానం

భాజపాలో మూడు సార్లు కార్పొరేటర్‌గా గెలిచిన డోగిపర్తి ఝూన్సీగారిని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. కుటుంబ క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. భాజపా సీనియర్ నేతలను రాష్ట్ర అధ్యక్షుడు మర్యాదపూర్వకంగా కలవడం ఆ పార్టీలో ఒక సంప్రదాయం.



# పురందేశ్వరి నాయకత్వంలో సాధించిన విజయాలు



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలిగా శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి నాయకత్వంలో పార్టీ రాష్ట్రంలో బలమైన స్థానాన్ని సాధించింది. ఆమె క్షేత్రస్థాయి కార్యక్రమాలు, సభ్యత్వ డ్రైవ్, కూటమి సమన్వయం 2024 ఎన్నికల విజయానికి దోహదపడ్డాయి. పురందేశ్వరి 2023 జులై 4న ఆంధ్రప్రదేశ్ భాజపా రాష్ట్ర అధ్యక్షురాలిగా నియమితులై, రెండేళ్లపాటు పార్టీని సమర్థవంతంగా నడిపించారు. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ వైఫల్యాలపై విమర్శలు, పోరాటం, క్షేత్రస్థాయి బలోపేతం, సభ్యత్వ నమోదు కృషి ఆమె విజయాలకు దోహదపడ్డాయి. అనుబంధ సంఘాలైన మోర్చాలను ప్రేరేపిస్తూ పార్టీ కార్యక్రమాలు విజయవంతం చేసేందుకు ఆమె బహుముఖ కృషిచేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నాటి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ, కేంద్రం నిధులను వైకాపా ప్రభుత్వం దుర్వినియోగం చేయడం, కేంద్ర ప్రాజెక్టులను అందిపుచ్చుకోకపోవడంపై ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమాలతో భాజపాను రాష్ట్రంలో బలపరచారు. 2024 ఎన్నికలలో అమె నాయత్వంలో భాజపా ఎన్డీఏ కూటమితో కలిసి పోటీ చేసి సమన్వయంతో పనిచేసి ఘన విజయం సాధించింది. ఆంధ్రప్రదేశ్ భాజపా అధ్యక్షురాలిగా, ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వంలో కీలక నేతగా, కేంద్రం నుంచి రాష్ట్రానికి నిధులు సాధించడంలో దగ్గుబాటి పురందేశ్వరి కీలకమైన పాత్ర పోషించారు. ప్రస్తుతం అధికార కూటమిలో భాగస్వామిగా, డబుల్ ఇంజన్ ప్రభుత్వ ఫలాలను రాష్ట్రానికి అందించడంలో చొరవ చూపుతున్నారు.

## ప్రతిపక్ష నేతగా

రాష్ట్ర అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి 2024 ఎన్నికల ముందు వరకు, కేంద్ర ప్రభుత్వ పథకాలకు, ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం అడ్డంకిగా నిలుస్తోందని పురందేశ్వరి బలంగా వాదించారు. పోలవరం నిర్మాణానికి అవుతున్న ప్రతీపైసా కేంద్రమే ఇస్తోందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణంతో తీవ్ర జాప్యం చేయడంపట్ల విమర్శలు గుప్పించారు. 14వ, 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు కేంద్రం పంచాయతీలకు కేటాయించిన నిధులను నాటి రాష్ట్రప్రభుత్వం దారి మళ్లించిందని ఆమె తీవ్రంగా ఆరోపించారు. దీనిపై సర్పంచుల ఆందోళనకు మద్దతు పలికారు. ఈ ఆర్థిక అవకతవకలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్కు ఫిర్యాదు చేసి, రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. అమరావతి నిర్మాణానికి కేంద్రం నిధులిచ్చిందని, కానీ మూడు రాజధానుల పేరుతో వైకాపా ప్రభుత్వం రాజధానిని నిర్వీర్యం చేసిందని విమర్శించారు. స్టీల్ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల మనోభావాలను, కార్మికుల ఆందోళనను కేంద్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడంతో కృషిచేశారు. ప్లాంట్కు సొంత గనులు కేటాయించడం వంటి ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించాలని సూచించారు. జాతీయ రహదారుల అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే జరుగుతోందని, రాష్ట్ర ప్రభుత్వం తనవాటా నిధులు ఇవ్వకపోవడం వల్లే కోటిపల్లి-నర్సాపురం, శ్రీకాళహస్తి-నడికుడి వంటి రైల్వేలైన్ల పనులు ఆలస్యమవుతున్నాయని విమర్శించారు. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ అవినీతి, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పోరు యాత్ర నిర్వహించారు. ఈ యాత్ర ద్వారా జగన్ ప్రభుత్వం కేంద్ర నిధుల దుర్వినియోగం, అభివృద్ధి వైఫల్యాలను ప్రజలకు వివరించారు.






జగన్ ప్రభుత్వం నిరంకుశత్వం, మద్యం, ఇసుక మాఫియా, ల్యాండ్ టైట్లింగ్ చట్టం వంటి దౌర్జన్యాలను విమర్శిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారు. సోషల్ మీడియా ద్వారా యువ ఓటర్లను ఆకర్షిస్తూ, భాజపా సందేశాన్ని విస్తృతంగా చేరవేశారు. జిల్లా, మండల స్థాయిలో కార్యకర్తలను సమీకరించి, పార్టీ లక్ష్యాలను సాధించేందుకు శిక్షణ ఇచ్చారు.

## క్షేత్రస్థాయిలో బలోపేతం

2024లో 45 రోజుల్లో 25 లక్షల మంది సభ్యులను నమోదు చేసి, పార్టీకి బలమైన పునాదులు వేశారు. పార్టీ కార్యకర్తలు, అనుబంధ సంఘాలను సమన్వయం చేయడంలో సమర్థవంతంగా వ్యవహరించారు. జిల్లా స్థాయిలో పర్యటించి నాయకులకు సూచనలు చేయడం ద్వారా క్షేత్రస్థాయిలో బలోపేతం చేశారు. వైకాపా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, పాలనా వైఫల్యం, అవినీతి, ముఠాతత్వం, రౌడీయిజం, ప్రజలపై ఆంక్షలపై తాను ముందుండి పోరాటం ప్రారంభిస్తూ పార్టీ శ్రేణులకు మార్గదర్శనం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి తగిన ప్రాధాన్యతను ఇచ్చారు. అమె చేసినకృషి, ప్రణాళిక, కార్యాచరణ కారణంగానే పార్టీ సభ్యత్వం 25 లక్షలకు చేరుకుందని చెప్పవచ్చు. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించి, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రజలకు దగ్గరయ్యారు.



## 2024 ఎన్నికల విజయాలు

2024 ఎన్నికల్లో భాజపా ఆంధ్రప్రదేశ్‌లో ఎన్‌డీఏ కూటమిలో భాగంగా టీడీపీ, జనసేనతో కలిసి పోటీ చేసింది. కూటమి పార్టీలతో చక్కటి సమన్వయం చూపడం ద్వారా ఈ ఎన్నికల్లో ఘనవిజయం సాధించారు. ఎన్‌డీఏ కూటమి (టీడీపీ, బీజేపీ, జనసేన) 175 అసెంబ్లీ సీట్లలో 164, 25 లోక్‌సభ సీట్లలో 21 గెలుచుకుంది. ఈ విజయంలో భాజపా సహకారం కీలకమైనది. భాజపా 10 అసెంబ్లీ సీట్లలో పోటీ చేసి, 8 సీట్లు గెలుచుకుంది. 6 లోక్‌సభ సీట్లలో పోటీ చేసి, 3 సీట్లు గెలుచుకుంది. పురందేశ్వరి స్వయంగా రాజమండ్రి లోక్‌సభ నియోజకవర్గం నుండి విజయం సాధించారు.

## వారధిగా

2024 ఎన్నికల తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడటంతో, కేంద్ర నిధుల సాధనలో ఆమె కీలక పాత్ర పోషించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వారధిగా వ్యవహరిస్తూ, నిధుల ప్రవాహానికి కృషి చేస్తున్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అమరావతి నిర్మాణానికి కేంద్రం నిధులు విడుదల చేయడంపై ఆమె కృషి చేశారు. పలుమార్లు కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రానికి రావాల్సిన నిధులను ఇవ్వాలని కోరుతూ విజ్ఞప్తులు అందచేశారు. పోలవరం, స్టీల్ ప్లాంటు, రహదారులు, రైల్వే ప్రాజెక్టులు, పారిశ్రామిక కారిడార్లు ఇలా పలు ప్రాజెక్టులకు కేంద్రం నుంచి నిధుల విడుదల వేగవంతం కావడం వెనక పురందేశ్వరి కృషి ఉంది. రాష్ట్రంలో ఎన్‌డియే కూటమి అధికారంలోకి వచ్చాక, కేంద్రం, రాష్ట్రం మధ్య సమన్వయం సాధిస్తూ, ఎన్నికల హామీలను నెరవేర్చి, కీలక ప్రాజెక్టులకు నిధులు రాబట్టడంలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు.



# యోగా యావత్ ప్రపంచాన్ని ఏకం చేసింది - నరేంద్రమోడీ



ప్రపంచ దేశాలను యోగా ఏకంచేసిందని, కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపిందని ప్రధాని శ్రీనరేంద్ర మోడీ అన్నారు. కోట్ల మంది జీవనశైలిని సైతం యోగా మార్చిందన్నారు. 175 దేశాల్లో యోగా దినోత్సవం జరుపుకోవడం సాధారణ విషయం కాదని, ఇది భారతదేశం వల్లే సాధ్యమైందన్నారు. యోగా ఆరోగ్యం గురించి మాత్రమే కాక, మానవత్వం, పర్యావరణ పరిరక్షణ, ప్రపంచ ఐక్యతా స్ఫూర్తిని ప్రోత్సహిస్తుందని చెప్పారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో నిర్వహించిన యోగాంధ్ర కార్య క్రమంలో మోడీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, కేంద్ర మంత్రులు ప్రతాప్‌రావు జాదవ్, రామ్మోహన్ నాయుడు, భూపతిరాజు శ్రీనివాస్‌వర్మ, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్, ఎంపీలు దగ్గుబాటి పురందేశ్వరి, శ్రీభరత్ వేదికపై ఆశీనులయ్యారు. రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్, డోలా బాలవీరాంజనేయస్వామి, బీసీ జనార్దన్ రెడ్డి, అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్, ఉత్తరాంధ్ర జిల్లాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కిందన రెండో కంపార్టుమెంట్‌లో కూర్చొని ఆసనాలు వేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ చేతుల మీదుగా పోస్టల్ స్టాంపు విడుదల చేశారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా భారత ప్రజలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన ప్రధానమంత్రి, 11వ సారి జూన్ 21న యోగా దినోత్సవం కోసం ఈ సంవత్సరం ప్రపంచం ఏకతాటిపైకి వచ్చిందని అన్నారు. యోగా అసలైన సారం "ఏకత్వం" అని ఆయన వ్యాఖ్యానించారు. యోగా ప్రపంచాన్ని ఎలా ఏకం చేస్తున్నదో చూడడం ఆనందదాయకమని ఆయన అన్నారు. గత దశాబ్దంలో యోగా ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ, ఐక్యరాజ్యసమితిలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఆలోచనను భారతదేశం ప్రతిపాదించిన అపూర్వ క్షణాన్ని స్మరించుకున్నారు. ఆ ప్రతిపాదనకు 175 దేశాలు మద్దతు ఇవ్వడం విశేషమైన అంతర్జాతీయ ఐక్యతకు ప్రతీకగా నిలిచిందని ఆయన అన్నారు. ఆ ప్రతిపాదనకు వచ్చిన మద్దతు కేవలం ఒక ఆలోచనకే కాకుండా, మానవాళి మేలు



కోసం ప్రపంచం కలసికట్టుగా చేసిన ఒక గొప్ప ప్రయత్నానికి సంకేతమని ప్రధానమంత్రి తెలియ చేశారు. “పదకొండు సంవత్సరాలుగా, యోగా ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజల జీవ నశైలిలో అంతర్భాగంగా మారింది” అని ఆయన అన్నారు.

దివ్యాంగులు బ్రెయిలీలో యోగ గ్రంథాలను చదువుతున్న తీరు, శాస్త్రవేత్తలు అంతరిక్షంలో యోగా అభ్యాసం చేస్తున్న విధానాన్ని చూసి గర్వంగా ఉందని ప్రధానమంత్రి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల యువత యోగా ఒలింపియాడ్‌లలో ఉత్సాహంగా పాల్గొంటున్నారని కూడా ప్రధానమంత్రి పేర్కొన్నారు.

సిడ్నీ ఓపెరా హౌస్ మెట్లయినా, ఎవరెస్ట్ శిఖరమయినా, లేదా విస్తృతమైన సముద్ర తీరమైనా 'సరిహద్దులు, నేపథ్యాలు లేదా సామర్థ్యాలకు అతీతంగా ప్రతి ఒక్కరి కోసం, అందరి కోసం యోగా' అనే సందేశం మాత్రం ఒక్కటేనని ప్రధానమంత్రి స్పష్టం చేశారు:

యోగా దినోత్సవం రోజున విశాఖపట్నంలో ఉండటం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, విశాఖను ప్రకృతి – ప్రగతి మేళవింపుగా ప్రధానమంత్రి అభివర్ణించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించినందుకు శ్రీ నారా చంద్రబాబు నాయుడు, శ్రీ పవన్ కల్యాణ్ సమర్థ నాయకత్వాన్ని ఆయన




ప్రశంసించారు. వారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన 'యోగాంధ్ర అభియాన్'ను కూడా ప్రధానమంత్రి ప్రశంసించారు.

యోగా దినోత్సవాన్ని విజయంతంగా నిర్వహించేందుకు అంకితభావంతో విశేషంగా కృషి చేసిన శ్రీ నారా లోకేష్‌ను కూడా ప్రధానమంత్రి ప్రత్యేకంగా ప్రశంసించారు. యోగాను నిజమైన సమ్మిళిత సామాజిక ఉత్సవంగా మార్చడంలో ఆయన చూపిన నిబద్ధత ప్రశంసనీయమని ప్రధాని పేర్కొన్నారు. గత అనేక వారాలుగా శ్రీ నారా లోకేష్ చేసిన కృషి సమాజంలోని ప్రతీ వర్గం యోగా దినోత్సవంలో పాల్గొనేలా ప్రోత్సాహిస్తూ, సమాజవ్యాప్త భాగస్వామ్యాన్ని సాధించగలిగిందని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

'యోగాంధ్ర అభియాన్'లో రెండు కోట్ల మందికి పైగా ప్రజలు పాల్గొన్నట్టు వివరించిన ప్రధాన మంత్రి, ఈ అపూర్వమైన ప్రజా స్పందన “జన భాగిదారి” స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందన్నారు. అదే స్ఫూర్తి వికసిత భారత్‌కు పునాది అని ఆయన పేర్కొన్నారు. పౌరులు జాతీయ కార్యక్రమాల అమలును తమ తమ స్వంత బాధ్యతగా తీసుకుంటే, ఎటువంటి లక్ష్యమైనా ఏ మాత్రం పెద్దదిగా అనిపించదని ప్రధానమంత్రి పేర్కొన్నారు. విశాఖపట్నంలో జరిగిన యోగా ఉత్సవాలలో ప్రజల శక్తి, నిబద్ధత, సద్భావన స్పష్టంగా ప్రతిఫలించాయని ఆయన తెలిపారు.





## యోగాకు అంతర్జాతీయ ప్రాముఖ్యత తెచ్చిన ఘనత ప్రధాని మోడీదే

కేంద్ర ఆయుష్ శాఖ స్వతంత్ర హోదా సహాయ మంత్రి, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి శ్రీ ప్రతాప్ రావ్ జాదవ్ తమ స్వాగతోపన్యాసంలో, “అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవడానికి ఐక్యరాజ్యసమితిలో తీర్మానం ఆమోదింప చేయడం ద్వారా ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ అసాధారణమైన చొరవ తీసుకున్నారు” అని తెలిపారు. ఆ చొరవ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా 180కి పైగా దేశాల్లో జరుపుకొనే ఓ విశ్వవ్యాప్త ప్రజారోగ్య ఉద్యమంగా మారిందిని ఆయన అన్నారు.

INTERNATIONAL DAY OF
YOGA
Yoga for One Earth, One Health.

ఈ ఉద్యమం దశాబ్దం పూర్తిచేసుకున్న సందర్భంగా “మేము ఈ సంవత్సరం 10 ప్రత్యేక కార్యక్రమాలను ప్రారంభించాం” అని శ్రీ జాదవ్ తెలిపారు. వీటిలో హరిత యోగా, యోగా కనెక్ట్, యోగా పార్కులు, యోగాబంధన్, యోగా మహా కుంభ్, యోగా సంగమం వంటి కార్యక్రమాలు ఉన్నాయని, దేశవ్యాప్తంగా 10 లక్షలకు పైగా సంస్థలు ఈ కార్యక్రమాలలో పాల్గొంటున్నాయని ఆయన వివరించారు. కేంద్ర ఆయుష్ మంత్రి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని అభినందిస్తూ,“ముఖ్య మంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు నేతృత్వంలో మే 21న ఆంధ్రప్రదేశ్‌లో ‘యోగాంధ్ర అభియాన్’ ప్రారంభమయిందని, ఈ ప్రచారంలో భాగంగా 22,000కు పైగా గిరిజన విద్యార్థులు నిన్న 15 నిమిషాల్లో 12 రౌండ్ల సూర్య నమస్కారాలను నిర్వహించి, తమ పేర్లను గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదు చేయించారని తెలిపారు. ప్రధానమంత్రి ప్రేరణతో, ఆయుష్ శాఖ ప్రజల్లో ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రోత్సహించేందుకు ఒక చిన్న కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఆయన తెలిపారు. ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో భాగంగా, ఈ రోజు ఢిల్లీలో 70 ప్రాంతాల్లో యోగాలో పాల్గొనే వారందరికీ ఆయుష్ ఆహారాన్ని పంపిణీ చేస్తున్నామని ఆయుష్ మంత్రి చెప్పారు. ‘ఈ ఆయుష్ ఆహారం మోరింగా ఆధారిత ఆహార పదార్థాలపై ఆధారపడి ఉంది. ఇది ప్రజల కోసం ఆరోగ్యకరమైనదీ, రుచికరమైనదీ అయిన ఒక మంచి ప్రత్యామ్నాయ ఆహారంగా రూపుదిద్దుకుంటుంది” అని ఆయుష్ మంత్రి తెలిపారు.





## గొప్ప గౌరవం దక్కింది : చంద్రబాబు, ముఖ్యమంత్రి

ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి ఆతిథ్యమిచ్చే గౌరవాన్ని ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చినందుకు ముఖ్య మంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు ప్రధానమం త్రికి ధన్యవాదాలు తెలిపారు. '11వ అంతర్జాతీ య యోగా దినోత్సవాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ఎన్న డూ లేనంత ఉత్సాహంతో జరుపుకొన్నాం. విశా ఖపట్నంలో 3 లక్షల మందికి పైగా ప్రజలు సామూహిక యోగాభ్యాసాల్లో పాల్గొనడం ఈ ఉత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది" అన్నారు. "రాష్ట్రవ్యాప్తంగా 2.17 కోట్ల మందిని భాగస్వాములుగా చేసుకుని ఒక నెలపాటు కొన సాగిన యోగాంధ్ర ప్రచారం ఈ కార్యక్రమంతో విజయవంతంగా ముగిసింది. ఈ ప్రచారంలో అనేక రికార్డులు కూడా నమోదయ్యాయి" అని ముఖ్యమంత్రి అన్నారు. "యోగాను రాష్ట్రంలో ప్రోత్సహించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొంది స్తాం. యోగా, నేచురోపతి, ఆయుర్వేదం, ప్రకృతి వ్యవ సాయం..... గేమ్ చేంజర్ అవుతాయి. ఆసనాలు వేస్తే హింసాప్రవృత్తి తగ్గి, శాంతి కలు గుతుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, టెక్నాలజీ అందుబాటులోకి రావడం యోగా ప్రాధాన్యతను మరింత పెంచాయి. యోగా, పర్యాటకాన్ని అనుసంధానం చేస్తాం. దీంతో ఎక్కువమంది




యువతకు ఉపాధి లభిస్తుంది." అని చంద్రబాబు చెప్పారు.

## అనుకున్న లక్ష్యాలు సాధించవచ్చు : పవన్ కల్యాణ్

యోగా సాధన చేస్తే ఒత్తిడిని జయించి, దృఢం గా మారి అనుకున్న లక్ష్యాలను సాధించగలుగు తారని... దానికి నిలువెత్తు నిదర్శనం ప్రధాని నరేంద్ర మోడీ అని ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కల్యాణ్ అన్నారు. ఆది యోగి పరమశివుడు యోగా సాధన చేసేవారు. దానిని పతంజలి శాస్త్రంగా మార్చి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. యోగా విశిష్టతను, గొప్పతనా న్ని రుగ్వేదం వివరిస్తే దానిని ప్రపంచ వ్యాప్తం చేసిన దార్శనికులు ప్రధాని మోదీ. భారతీయ సనాతన ధర్మం యోగా ద్వారా విశ్వ వ్యాప్తమైం ది. అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిం చాలని ప్రధానిగా మోడీ 2014లో ఐక్యరాజ్య సమితిలో ప్రతి పాదిస్తే ఆ మరుసటి ఏడాదే అనేక దేశాలు దీనిని ఆచరణలో చూపించాయి. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి విశాఖ వేదిక కావడం గొప్ప విషయం. సీఎం చంద్రబాబు పట్టుదలతో దీనిని ఒక రికార్డుగా చేయాలని సంకల్పించి మోడీ సమక్షంలోనే నిర్వహించడం గర్వకారణం. ఇదే వేదిక నుంచి 'ఒక భూమి... ఒక ఆరోగ్యం' నినాదాన్ని ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకువెళ్లాలని పవన్ కోరారు.



# దేశవ్యాప్తంగా యోగా కార్యక్రమాలు





లోక్‌సభ స్పీకర్ శ్రీ ఓం బిర్లా నేతృత్వంలో ఈరోజు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. పార్లమెంటు ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎంపీలూ, మాజీ సభ్యులు, లోకసభ, రాజ్యసభ సచివాల యాల ఉద్యోగులు ఇతరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ బిర్లా మాట్లాడుతూ శరీరం, మనస్సు, ఆత్మల మధ్య అనుసంధానాన్ని సాధిం చడానికి యోగా ఓ శక్తిమంతమైన సాధనంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. మనిషి సమగ్రాభివృద్ధిలో ఇది కీలక పాత్ర పోషిస్తుందన్నారు. యోగా కేవలం ఓ వ్యాయామం మాత్రమే కాదని, ఇది వ్యక్తులకు బలాన్ని, ప్రశాం తతను, ఆధ్యాత్మిక శక్తితో సాధికారతను అందించే సమగ్ర జీవన విధాన మని ఆయన వ్యాఖ్యానించారు.

రక్షణ మంత్రి శ్రీ రాజనాథ్ సింగ్ ఉధంపూర్‌లో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ "మన రుషులు తరతరాలుగా కొనసాగించిన ప్రాచీన యోగా సంప్ర దాయాన్ని ఇప్పుడు ప్రపంచమంతా అనుసరిస్తోంది. భారత్‌లో యోగా కేవలం ఒక అభ్యాసం మాత్రమే కాదు, అది జీవనశైలి" అని పేర్కొన్నారు.

కేంద్ర హోం మంత్రి శ్రీ అమిత్ షా అహ్మదాబాద్‌లో జరిగిన అంతర్జాతీ య యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. "యోగా మనసు, శరీరం, మెదడు మధ్య ఐక్యతను తీసుకు వస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రజల నిత్య జీవనశైలిలో ఇది ఒక భాగంగా మారింది" అని ఆయన సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' లో పేర్కొన్నారు.

దేశవ్యాప్తంగా నెలకొన్న ఉత్సాహాన్ని మరింత పెంచుతూ, కేంద్ర ఆరోగ్య,





కుటుంబ సంక్షేమ, రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి శ్రీ జగత్ ప్రకాష్ నడ్డా న్యూఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. "యోగా మన శారీరక, మానసిక, ఆధ్యాత్మిక కోణాల్లో సమతుల్యతను పోషిస్తుంది. ఇది ఆరోగ్యకరమైన, సార్థకమైన జీవనానికి దోహదపడుతుంది. యోగాకు ఈ స్థాయిలో ప్రపంచ గుర్తింపు లభించడమంటే అది గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ దార్శనిక నాయకత్వ ఫలితమే" అని శ్రీనడ్డా సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' లో పేర్కొన్నారు. గత 10 సంవత్సరాల్లో ప్రపంచవ్యాప్తంగా ప్రజలు యోగాను తమ దినచర్యలో అంతర్భాగంగా స్వీకరించారు" అని శ్రీ జగత్ ప్రకాష్ నడ్డా పేర్కొన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆయన దేశ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, యోగాను జీవనశైలిగా కొనసాగిస్తూ, మరింతగా ప్రోత్సహించాలని ప్రజలను కోరారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఢిల్లీ నగరంలో ఈ రోజు 100కు పైగా కార్యక్రమాలు జరగడం విశేషం.





## గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖ నగరంలో నిర్వహించిన రెండు కార్యక్రమాలకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కింది. ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకూ 30.16 కిలోమీటర్ల మేర 3,03,654 మందితో చేపట్టిన యోగా ప్రదర్శన గిన్నిస్ రికార్డును సొంతం చేసుకుంది. 2023లో గుజరాత్‌లోని సూరత్‌లో 1.47 లక్షల మందితో యోగా నిర్వహించడమే ఇప్పటివరకూ రికార్డుగా ఉంది. ఇప్పుడు దాన్ని అధిగమించి సరికొత్త రికార్డును సృష్టించినట్టయింది. అలాగే ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో 22,122 మంది గిరిజన విద్యార్థులు 108 నిమిషాల్లో 108 సార్లు సూర్య నమస్కారాలు చేశారు. ఈ కార్యక్రమానికి కూడా గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ చోటు దక్కింది. ఈ రెండు రికార్డులకు సంబంధించిన పత్రాలను గిన్నిస్ బుక్ ప్రతినిధులు ఆర్కే బీచ్‌రోడ్డులోని యోగా ప్రధాన వేదిక వద్ద అందజేశారు.



# ఘనంగా యోగా కార్యక్రమం





దేశవిదేశాల్లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఘనంగా వేడుకలు జరిగాయి. మన దేశంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు వివిధ రాష్ట్రాల్లో విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల సీఎంలు వేడుకల్లో పాల్గొన్నారు. ఉత్తరాఖండ్లోని డెహ్రాడూన్లో రాష్ట్రప తి ద్రౌపది ముర్ము యోగా వేడుకల్లో పాల్గొని, యోగా ఆరోగ్యకర జీవన కళ అని అభివర్ణించారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ఖడ్.. యోగా మానవాళిని ఏకం చేస్తుందని పేర్కొంటూ ఎక్స్ వేదికగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత సాయుధ బలగాలు దేశవ్యాప్తంగా యోగా దినోత్సవాన్ని జరుపుకున్నాయి. ఆర్మీ స్టాఫ్ ఛీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేదితో యోగా సెషన్లో పాల్గొన్నారు. ఢిల్లీలో కేంద్ర ఆరోగ్య మంత్రి జె.పి. నడ్డా కర్తవ్య పథ్లో, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ నెహ్రూ పార్క్ రాయబారులతో యోగా చేశారు. ఢిల్లీ సీఎం రేఖా గుప్తా యమునా నది ఒడ్డున ఆసనాలు సాధన చేశారు. ఉత్తరప్రదేశ్లో గవర్నర్ ఆనందీబెన్ పటేల్, సీఎం యోగి ఆదిత్యనాథ్, హరియాణాలో సీఎం నయాబ్ సింగ్ సైనీ, యోగా గురు రామదేవ్, అస్సాంలో సీఎం హిమంత బిస్వా శర్మ, గోవాలో సీఎం ప్రమోద్ సావంత్, బిహార్ లో గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ యోగా సెషన్లో పాల్గొన్నారు.

## న్యూయార్క్ నుంచి రియాద్ వరకు..

ప్రపంచవ్యాప్తంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరిగింది. న్యూయార్క్లోని టైమ్స్ స్క్వేర్, కాన్బెర్రాలోని పాత పార్లమెంట్ హౌస్, మాస్కో మెట్రో, రియాద్లోని ప్రిన్స్ ఫైసల్ బిన్ ఫహద్ స్టేడియం వేదికలుగా యోగా వేడుకలు జరిగాయి. 2014లో ఐక్యరాజ్యసమితి



(యూఎన్ భారత్ ప్రతిపాదనతో జూన్ 21 ని యోగా డేగా ప్ర కటించింది. 175 దేశాల మద్ద తుతో యోగా ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొం దింది. ఈ క్రమంలోనే ఈ ఏడాది 11వ అంతర్జా తీయ యోగా దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా నిర్వ హించారు. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం లో డాక్టర్ దీపక్ చోప్రా.. 1,200 మంది యోగా సాధకులు, దౌత్యవేత్తలతో గైడెడ్ మెడిటేషన్ నడి పించారు. భారత శాశ్వత ప్రతినిధి పి. హరీశ్.. ఈ ఏడాది థీమ్ 'యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్'అనితెలిపారు. న్యూయార్క్ భారత కాన్సులే ట్..టైమ్స్ స్క్వేర్ యోగా వేడుకలు నిర్వహించింది.





నటుడు అనుపమ్ ఖేర్ హాజరైన 'సోల్ స్ట్రెస్ ఎట్ టైమ్స్ స్క్వేర్'లో 10,000 మంది ఏడు సెషన్లలో పాల్గొన్నారు. లండన్లో భారత హైకమిషన్ నిర్వ హించిన కార్య క్రమంలో వందలాది మంది ఆసనా లు, ప్రాణాయామం సాధన చేశారు. బ్రిటిష్ రాజు కింగ్ చార్లెస్ -3 సందేశాన్ని హైకమిషనర్ విక్రమ్ దొరైస్వామి చదివి వినిపించారు. యోగా ప్రజల మధ్య ఐక్యతను ప్రోత్స హిస్తుందని చార్లెస్ పేర్కొన్నట్లు వెల్లడించారు. అలాగే... చైనాలో నిర్వహించిన యోగా వేడుకలో 1,500, సింగపూర్లో 300, నేపాల్లో 500, జపాన్లో 2,000, శ్రీలంకలో 1,500, థాయిలాండ్లో 4,000 మంది పాల్గొని సామూహికంగా ఆసనాలు చేశారు. ఆస్ట్రేలి యా, బంగ్లాదేశ్, రష్యా, సౌదీ అరేబియా, ఉజ్బెకిస్తా న్లోనూ యోగా వేడుకలు జరిగాయి.



# అఖండగోదావరి ప్రాజెక్టుకు శంకుస్థాపన




అఖండగోదావరి ప్రాజెక్టు దేశానికే తలమానికం కానుందని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీ గజేంద్రసింగ్ షెకావత్ పేర్కొన్నారు. రాజమండ్రి గోదావరితీరాన గజేంద్రసింగ్ షెకావత్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఎంపీ పురందేశ్వరి తదితరులతో కలిసి అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. అనంతరం బొమ్మూరులోని సైన్స్ మ్యూజియంను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో షెకావత్ మాట్లాడుతూ....గొప్ప సాంస్కృతిక, ఆధ్యాత్మిక, చారిత్రక గుర్తింపు కలిగిన రాజమండ్రి, గోదావరి తీరం పర్యాటకులకు గొప్ప అనుభూతిని ఇస్తుందన్నారు. అఖండ గోదావరి పేరుతో నిర్మించే ఈ ప్రాజెక్టు దేశంలోనే ప్రఖ్యాత, ఆకర్షణీయమైన పర్యాటక ప్రాంతం కాగలదన్నారు. భారత్‌లో పర్యాటకుల శాతం వేగంగా పెరుగుతోందని గజేంద్రసింగ్ షెకావత్ అన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అభ్యర్థన మేరకు ప్రధాని మోడీ సహకారంతో అనేక ప్రాజెక్టులకు రూపకల్పన చేస్తున్నామన్నారు. 'భారత్‌ను పర్యాటకుల గమన్యస్థానంగా తీర్చిదిద్దనున్నాం. ఏపీలో పర్యాటక రంగ అభివృద్ధికి అవకాశాలు, వనరులు మెండుగా ఉన్నాయి. వాటిని వినియోగించుకోవడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఏపీలో బుద్దిస్ట్ సర్క్యూట్, కోస్టల్ ఎకో టూరిజం ఏర్పాటు చేస్తున్నాం. పుట్టపర్తి, అరకు లోయలో లైట్స్ అండ్ సౌండ్ షో ఏర్పాటు చేయనున్నాం. విశాఖ పోర్ట్ క్రూయిజ్ అండ్ కార్గో టెర్మినల్, తిరుపతి రైల్వేస్టేషన్ ఆధునికీకరించనున్నాం. స్వదేశీ దర్శన్ 2.0 ద్వారా అరకు, బొర్రా గుహలు, లంబసింగి ప్రాంతాలతో పాటు, సూర్యలంకబీచ్‌నూ అభివృద్ధిచేస్తున్నాం. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఎంపీ పురందేశ్వరి, రాష్ట్ర మంత్రి కందుల దుర్గేశ్ చొరవతో ఏపీలో రూ.450 కోట్లతో పర్యాటక రంగ అభివృద్ధి జరుగుతోంది' అని వివరించారు. ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తిచేసి 2035 నాటికి 35 లక్షల మంది పర్యాటకులు వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## ఎమర్జెన్సీపై సదస్సు

అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, భారతీయ జనతా పార్టీ విజయవాడలో 'కాంగ్రెస్ విధించిన అత్యవసర పరిస్థితి.. చీకటి అధ్యాయానికి 50 ఏళ్లు' అనే పేరుతో ఒక సదస్సును నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమర్జెన్సీ నాటి దురాగతాలను గుర్తుచేసుకుంటూ, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు. ఎమర్జెన్సీ నాటి భయానక పరిస్థితులను వివరించారు. 1975, జూన్ 25వ తేదీ రాత్రి, అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ దేశంలో అంతర్గత అత్యవసర పరిస్థితిని విధించారు. ఆర్టికల్ 21 (జీవించే హక్కు) సహా అన్ని ప్రాథమిక హక్కులను రద్దు చేశారు. పౌరులు తమ హక్కుల కోసం న్యాయస్థానాలను ఆశ్రయించే వీలు లేకుండా పోయింది. వార్తాపత్రికలు, మీడియా సంస్థలపై తీవ్రమైన ఆంక్షలు విధించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎటువంటి వార్తలు ప్రచురితం కాకుండా సెన్సార్‌షిప్‌ను అమలుచేశారు.




ప్రభుత్వ చర్యలను, అరాచకాలను ప్రజలకు తెలియకుండా కట్టడి చేశారు. జయప్రకాశ్ నారాయణ్, అటల్ బిహారీ వాజ్‌పేయి, లాల్ కృష్ణ అద్వానీ వంటి అగ్రనేతలతోపాటు వేలాది మంది ప్రతిపక్ష నాయకులను, సామాజిక కార్య కర్తలను, విద్యార్థులను ఎటువంటి విచారణ లేకుండా జైళ్లలో నిర్బంధించారు. "ప్రజల గొంతును నొక్కేసి, నియంతృత్వ ధోరణితో కాంగ్రెస్ పాలన సాగించింది. కానీ, ప్రజలఐక్యపోరాటం, త్యాగాల ఫలితంగా 21 నెలల తర్వాత ఎమర్జెన్సీ ఎత్తివేయబడింది మరియు ప్రజాస్వామ్యం గెలిచింది," అని షెకావత్ వ్యాఖ్యానించారు.

## ప్రజాస్వామ్య యోధులకు సత్కారం

ఈ సందర్భంగా, ఎమర్జెన్సీ కాలంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడి జైలుకు వెళ్లిన సత్యనారాయణ, సత్యమూర్తి, రామానుజం, పూర్ణచంద్ర శర్మ, మాలకొండయ్య, ఆంజనేయులు, నర్సింహరాజు వంటి పలువురు సీనియర్ నాయకులను కేంద్ర మంత్రి షెకావత్ శాలువాలతో సత్కరించి వారి త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం, ఎమర్జెన్సీ నాటి సంఘటనలను కళ్లకు కట్టేలా ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శనను ఆయన తిలకించారు. సదస్సు అనంతరం మీడియాతో మాట్లాడిన షెకావత్, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని



స్పష్టం చేశారు. "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రణాళికాబద్ధమైన నాయకత్వం, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికత (విజన్)తో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపథంలో దూసుకుపోతుంది. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కేంద్రం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుంది," అని ఆయన హామీ ఇచ్చారు. పర్యాటక రంగం: రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రాధాన్యత ఇస్తామని, గత ఏడాది కాలంలోనే ఏడు పర్యాటక ప్రాజెక్టులకు కేంద్రం సహాయం అందించిందని తెలిపారు. వివిధ ప్రాజెక్టుల కింద రాష్ట్రానికి రూ.450 కోట్లు ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు కూడా కేంద్రం పూర్తి సహకారం అందిస్తుందని, ప్రాధాన్యతా క్రమంలో పనులను పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. కేంద్ర పర్యాటక శాఖ మంత్రి హోదాలో, జమ్మూకశ్మీర్‌లోని పరిస్థితులపై కూడా షెకావత్ మాట్లాడారు. "ఇటీవల జరిగిన 'ఆపరేషన్ సిందూర్' వంటి చర్యల తర్వాత పహల్గాం వంటి ప్రాంతాల్లో పరిస్థితులు పూర్తిగా అదుపులోకి వచ్చాయి. దీని ఫలితంగా కశ్మీర్‌కు పర్యాటకుల రాక గణనీయంగా పెరిగింది. మరో 15 రోజుల్లో కశ్మీర్ లోయ మొత్తం పర్యాటకులతో సందడిగా మారుతుంది," అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, రాష్ట్ర అధికార ప్రతినిధి సాదినేని యామినీ శర్మ, ఎన్టీఆర్ జిల్లా భాజపా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, కల్యాణచక్రవర్తి తదితర ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





# నవభారత నిర్మాణంలో 11 ఏళ్లు

26 మే 2014న నరేంద్ర మోడీ తొలిసారి భారత ప్రధానమంత్రిగా ప్రమాణం చేశారు. అంతకుముందు పదేళ్ల యూపీఏపాలన అవినీతి, కుంభకోణాల్లో మునిగింది. నిర్ణయాలు తీసుకోలేని స్థితిఉండేది. ఈనేపథ్యంలో ప్రజలు మోడీపై, బీజేపీపై ఎన్నోఆశలు పెట్టుకున్నారు. మోడీ తన పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం, నీతి, నిజాయితీలతో అభివృద్ధి సాధించారు. ప్రజల అంచనాలను మించి ఫలితాలు ఇచ్చారు. ఎవరూ ఊహించని విధంగా ప్రభుత్వ సాయం నూటికి నూరు శాతం లబ్ధిదారులకు చేరింది. డీబీటీ (నగదు బదిలీ)తో ఇది సాధ్యమైంది. గ్రామాల్లోని పేదల ఇళ్లలో మరుగుదొడ్లు వచ్చాయి, స్వచ్ఛ భారత్ దీన్నిసాకారం చేసింది. జన్‌ధన్ యోజనతో పేదలకు బ్యాంకు సేవలు అందాయి. జీఎస్టీతో ఒకే దేశం–ఒకే పన్ను వచ్చింది. పన్ను చిక్కులు తీరాయి. ఆయుష్మాన్ భారత్‌తో పేదలకు కార్పొరేట్‌స్థాయి వైద్యం అందుతోంది. ఉజ్వల యోజనతో పేదల ఇళ్లలో గ్యాస్ స్టవ్‌లు వచ్చాయి. హర్ ఘర్ నల్ సే జల్‌తో ప్రతి ఇంటికీ నీటి కనెక్షన్ అందింది. రోడ్లు, రైల్వేలు, విమానాశ్రయాలు అంతర్జాతీయ స్థాయికి చేరాయి. సర్జికల్ స్ట్రైక్స్, బాలాకోట్ ఎయిర్ స్ట్రైక్స్‌తో ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకున్నారు. విదేశీ పెట్టుబడులు పెరిగాయి, భారత్ తయారీ కేంద్రంగా మారుతోంది. ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదిగింది. విదేశీ వ్యవహారాల్లో భారత్ ప్రాధాన్యత పెరిగింది. ఇలా అనేక మార్పులతో దేశం ముందుకు సాగుతోంది.

## పేదలు, అణగారిన వర్గాలకు సేవ

- 81 కోట్ల మందికి ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా ఉచిత ఆహార ధాన్యాలు
- స్వచ్ఛ భారత్ కింద 12 కోట్ల మరుగుదొడ్ల నిర్మాణం
- 15o కోట్లకు పైగా గృహాలకు నల్లా కనెక్షన్లు
- PMAY కింద 4o కోట్లకు పైగా ఇళ్లు పూర్తి
- ప్రధానమంత్రి స్వనిధి కింద 68 లక్షల మంది వీధి వ్యాపారులకు రుణాలు జారీ
- ముద్రా యోజన కింద చిన్న పారిశ్రామిక వేత్తలకు 52.5 కోట్ల రుణాలు జారీ
- జాతీయ వెనకబడిన తరుగుల కమిషన్‌కు రాజ్యాంగ హోదా
- 20 కోట్ల మంది మహిళలకు కోవిడ్ లాక్‌డౌన్ సమయంలో నగదు బదిలీ
- స్టాండప్ ఇండియా కింద ఎస్సీ, ఎస్టీలకు రూ. 14,700 కోట్లకు పైగా రుణాలు
- ప్రస్తుత మంత్రివర్గంలో 60% మంది ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలే
- 2014 నుంచి నాలుగు కన్నా ఎక్కువ సార్లు ఏకలవ్య రెసిడెన్షియల్ స్కూళ్లు మంజూరయ్యాయి
- అభివృద్ధిలో 112 ఆకాంక్ష జిల్లాలు ఆయా

రాష్ట్రాల సగటును అధిగమించాయి

● మోదీ రాక ముందు కేంద్రం రూ.1 పంపిస్తే, లబ్ధిదారుకుచేరేది 15 పైసలే నగదు బదిలీ, డిజిటల్ ప్లాట్ ఫాంల ద్వారా ఇప్పుడు ప్రభుత్వ పథకాల ప్రయోజనం పూర్తిగా అనుకున్న సమయానికి నేరుగా లక్షిత లబ్ధిదారుడికి చేరుతుంది.

## రైతు సంక్షేమానికి భరోసా

● 2013-14తో పోలిస్తే 2025-26లో వ్యవసాయ బడ్జెట్ 5 రెట్లు పెరిగింది

● వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి ద్వారా రూ.1లక్ష కోట్లు పంపిణీ అయ్యాయి

● పీఎం కిసాన్ యోజన కింద రూ.3.7 లక్షల కోట్లు రైతులకు పంపిణీ అయ్యాయి

● దాదాపు 25 కోట్ల మంది లబ్ధిదారులు సాయిల్ హెల్త్ కార్డులను అందుకున్నారు

● కిసాన్ క్రెడిట్ కార్డ్ రుణ పరిమితిని రూ.3 లక్షల నుండి రూ.5 లక్షలకు పెంచారు

● రూ.1.75o లక్షల కోట్లు పీఎం ఫసల్ బీమా యోజన కింద 2025-26లో పంపిణీ అయ్యాయి

● 100 జిల్లాల్లోని 1.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూర్చేలా ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన ప్రారంభం



● 2021-26 సంవత్సరానికి ప్రధానమంత్రి కృషి సించాయి యోజన కోసం రూ.93,0 00 కోట్లు కేటాయింపులు జరిగాయి

● 1,473 మండీలు ఎలక్ట్రానిక్ జాతీయ వ్యవసాయ మార్కెట్ ద్వారా అనుసంధానమయ్యాయి

● అధిక దిగుబడినిచ్చే విత్తనాలపై జాతీయ మిషన్‌కోసం రూ.100 కోట్లు కేటాయింపులు



## నారీ శక్తికి నూతనోత్తేజం

● భారతదేశంలో తొలిసారి లింగ నిష్పత్తిలో 1,000 మంది పురుషులకు 1,020 మంది మహిళలకు మెరుగుపడింది (NFHS-5)

● 12 వారాల నుండి 26 వారాలకు పెరిగిన వేతన ప్రసూతి సెలవులు, ఉద్యోగం చేసే మాతృమూర్తులకు రెట్టింపు మద్దతు

● గర్భిణీ స్త్రీల ఆరోగ్యం కోసం పీఎం సురక్షిత మాతృత్వ అభియాన్ కింద 6 కోట్లకు పైగా ఉచిత ప్రసూతి పరీక్షలు నిర్వహించారు

● పీఎం మాతృ వందన యోజన కింద 3.98 కోట్ల గర్భిణీలు, బాలింతలకు రూ.18,593 కోట్లు పంపిణీ అయ్యాయి

● ఆడపిల్లల భవిష్యత్తుకు భరోసానిచ్చేలా 4.2 కోట్ల సుకన్య సమృద్ధి యోజన ఖాతాలు తెరుచుకున్నాయి

● ఉజ్వల యోజన కింద 10.33o కోట్లకు పైగా పొగ రహిత వంటగదులు ఏర్పడ్డాయి

● జన ఔషధి కేంద్రాల ద్వారా రూ.1కే శానిటరీ ప్యాడ్‌లు అందుబాటులోకి




వచ్చాయి, ఇప్పటివరకు 77o కోట్ల ప్యాడ్‌లు ఈ కేంద్రాల నుంచి తీసుకున్నారు

- 35.38 కోట్లు (68%) ముద్ర రుణాల ద్వారా రూ. 14.72 లక్షల కోట్లు మహిళా వ్యవస్థాపకులకు మంజూరయ్యాయి.
- ప్రధానమంత్రి ఆవాస్-గ్రామీణ గృహాలలో 73% అంటే దాదాపు 2.75 కోట్ల ఇళ్లు మహిళా లబ్ధిదారులకు కేటాయించారు
- మాతృ మరణాల రేటు 2023లో 80కి తగ్గింది
- 33% మహిళా రిజర్వేషన్లు లోక్ సభ, రాష్ట్ర అసెంబ్లీల్లో మహిళల ప్రాతినిధ్యానికి భరోసానిస్తుంది

## అమృతకాల తరం సశక్తీకరణ

- 30 సంవత్సరాల తర్వాత జాతీయ విద్యా విధానం 2020 అమలులోకి వచ్చింది
- టాప్స్ కోర్ గ్రూప్‌లో 94 మంది, డెవలప్‌మెంట్ గ్రూప్‌లో 112 మంది అథ్లెట్లు టాప్స్ ప్రోగ్రామ్ కింద మద్దతు పొందారు
- టోక్యో, పారిస్ ఒలింపిక్స్, పారాలింపిక్స్‌లలో భారత 61 పతకాలను గెలుచుకుంది
- 1.6 కోట్ల మంది పీఎం కౌశల్ వికాస్ యోజన కింద శిక్షణ పొందారు
- 8 కొత్త IIMల ప్రారంభంతో 2025 నాటికి మొత్తం 21 IIMలు

మూడు రెట్లు పెరిగిన AIIMS – ఇప్పుడు భారతదేశంలో 23 AIIMS

- 7 కొత్త IITల ప్రారంభంతో దేశవ్యాప్తంగా మొత్తం 23 IITలు
- మొత్తం 2,045 వైద్య కళాశాలలు, వీటిలో 780 అల్లోపతి, 323 డెంటల్, 942 ఆయుష్ సంస్థలు.
- పీఎం శ్రీ యోజన కింద అప్‌గ్రేడ్ అవుతోన్న 14,500 పాఠశాలలు
- దేశవ్యాప్తంగా 490 కొత్త విశ్వవిద్యాలయాలు ప్రారంభం
- DPIIT గుర్తింపు పొందిన టెక్ స్టార్టప్‌ల ద్వారా 4.8o లక్షల ప్రత్యక్ష ఉద్యోగాలు సృష్టి (2017-2024)

## మధ్యతరగతికి సులభతర జీవనం

- కొత్త పన్ను విధానం కింద రూ.12.75 లక్షల వరకు వార్షిక ఆదాయంపై పూర్తి పన్ను రాయితీ
- నిలిచిపోయిన రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులను అన్‌లాక్ చేసేందుకు SWAMIH నిధి కింద రూ.37,000 కోట్లు
- కేవలం 22 నెలల్లోనే దేశంలోని 99.6% జిల్లాల్లో 5G అందుబాటులోకి వచ్చింది
- దేశవ్యాప్తంగా రేరా ద్వారా 1o లక్షల కేసుల పరిష్కారం
- 2,297o ప్రభుత్వ సేవలు UMANG యాప్ ద్వారా అందుబాటులో ఉన్నాయి
- ఇప్పుడు 46 కోట్ల మంది వ్యక్తులు, 6.5



కోట్ల మంది వ్యాపారులకు చేరువగా UPI వినియోగదారులు

- ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 4 కోట్లకు పైగా పట్టణ, గ్రామీణ ఇళ్ళు
- 52.14 కోట్లకు పైగా డిజిలాకర్ వినియోగదారులు
- ఉడాన్ కింద 1.50 కోట్ల మందికి సరసమైన విమాన ప్రయాణం లభించింది
- 97% తగ్గిన ఇంటర్నెట్ డేటా ఖర్చు అన్ని నగరాలు ఇప్పుడు ODF (బహిరంగ మలవిసర్జన రహితం)




## అందరికీ అందుబాటులో సరసమైన వైద్యం

- ఆయుష్మాన్ భారత్ కింద 9ం కోట్ల మంది ఆసుపత్రిలో చేరడంతో ఉచితంగా లభించిన రూ. 1.3ం లక్షల కోట్ల విలువైన చికిత్సలు
- 6.78ం కోట్లకు పైగా తల్లులు, బిడ్డలకు మిషన్ ఇంద్రధనుష్ ద్వారా భద్రత
- 1.76ం లక్షల ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలకు 377 కోట్లకు పైగా సందర్శనలు
- ఆయుష్మాన్ భారత్ వందన కింద నమోదు చేసుకున్న 58 లక్షల సీనియర్ సిటిజన్లు, వీరికి రూ. 496 కోట్ల విలువ గల 2.67 లక్షలం చికిత్సలను అందించారు
- 16,000 జన ఔషధి కేంద్రాలు పేదలకు మార్కెట్ ధర కంటే 50-90% తక్కువ ధరకు మందులను అందిస్తున్నాయి
- 6ం కోట్ల మంది అమృత్ ఫార్మసీల నుండి సరసమైన ధరలకు మందులను కొనుగోలు చేశారు
- 220 కోట్ల కోవిడ్ వ్యాక్సిన్ డోసుల పంపిణీ
- 2014 నుండి MBBS సీట్లు 1.18 లక్షలకు పెరిగాయి, కొత్తగా 74,000 పీజీ సీట్లు వచ్చాయి
- 77ం కోట్ల ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఖాతాలు తెరుచుకున్నాయి
- 1,500ం PSA (ప్రెజర్ స్వింగ్ అడ్సార్ప్షన్) ప్లాంట్లు మంజూరు.
- జన ఔషధి కేంద్రాల కింద రూ. 38,000 కోట్లు ఆదా అయ్యాయి
- ఈసంజీవని ద్వారా 37 కోట్ల టెలికన్సల్టేషన్లు



## దేశమే ప్రథమ ప్రాధాన్యం - జాతీయ భద్రత, విదేశీ దౌత్యం

- ఆపరేషన్ సిందూర్ భారతదేశం వేగవంతమైన, సార్వభౌమ ప్రతిస్పందనను ప్రదర్శించింది
- 5,000 వస్తువులు రక్షణ స్వదేశీకరణ జాబితాలో జోడించారు
- 2025-26 ఆర్థిక సంవత్సరంలో రక్షణ రంగ కొనుగోళ్ల కోసం కేటాయించిన మూలధన బడ్జెట్‌లో 75% దేశీయ ఉత్పత్తుల కోసమే



- ఆపరేషన్ కావేరీ కింద ఘర్షణలతో సత మతమవుతోన్న సూడాన్ నుండి 3,000 భారతీయులను స్వదేశానికి తీసుకువచ్చారు
- 3.15ం కోట్లు ప్రయాణీకులకు వందే భారత్ విమానాలు, ఎయిర్ బబుల్ ఏర్పాట్ల ద్వారా సదుపాయాలు కల్పించారు
- 23,000 మంది భారతీయులను ఉక్రెయి న్ నుంచి తరలించారు
- రికార్డు స్థాయిలో రూ.23,622 కోట్లకు చేరుకున్న 2024-25లో రక్షణ ఎగుమతులు
- భారత రాజ్యాంగం నుండి ఆర్టికల్ 370, 35A రద్దు
- 2014 నుండి రక్షణ ఎగుమతుల్లో 34 రెట్లు పెరుగుదల, ఆటోమేటిక్ మార్గం ద్వారా రక్షణలో 74% FDIకి అనుమతి
- సాయుధ దళాల కోసం iDEX స్టార్టప్‌లు, MSMEల నుండి రూ.2,400 కోట్లకు పైగా విలువైన 43 వస్తువుల సేకరణ
- వ్యాక్సిన్ మైత్రి కింద 100ం దేశాలకు 30ం కోట్ల కోవిడ్ వ్యాక్సిన్ డోస్‌లు సరఫరా అయ్యాయి
- ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ బోర్డును 7 రక్షణరంగ PSUలుగా మార్చారు.

## భారత్, ప్రపంచ ఆర్థికానికి శక్తికేంద్రం

6.3 నుండి 6.8% వృద్ధిరేటుతో 2025-26 లో ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ గా భారతదేశం అవతరిస్తుందని అంచనా

- సెప్టెంబర్ 2024లో స్థూల FDI ప్రవాహా లు 1 ట్రిలియన్ అమెరికా డాలర్లకు చేరిక.
- ప్రపంచ రియల్-టైమ్ డిజిటల్ లావాదేవీలలో 49% భారతదేశంలోనే జరిగాయి (ACI Worldwide Report 2024)
- 2024-25 మొదటి అర్ధభాగంలో FDIలో 26% వృద్ధిబీ 42ం బిలియన్ల అమెరికా డాలర్లకు చేరుకున్న FDIలు

కోవిడ్ సమయంలో ఆర్థిక వ్యవస్థను కాపాడిన రూ.29.8 లక్షల కోట్లు ఆత్మనిర్భర్ భారత్ ప్యాకేజీ

- 2024-25 ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో 825 బిలియన్ అమెరికా డాలర్ల విలువ గల వస్తువులు, సేవల ఎగుమతులు

ECLGS కింద MSMEలకు రూ.3.68ం లక్షల కోట్లు మంజూరు అయ్యాయి

- డిసెంబర్ 2024లో GNPAS 2.6%కి తగ్గడంతో బ్యాంకింగ్ వ్యవస్థ బలోపేతం అయింది
- MCGS-MSME కింద గ్యారంటీ కవర్ రూ.100 కోట్లకు పెరిగింది
- 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత దేశం పెట్రోలియమేతర ఎగుమతులు 374.1 బిలియన్ అమెరికా డాలర్లకు చేరుకున్నాయి
- ఎలక్ట్రానిక్ వస్తువుల ఎగుమతుల్లో 32%







కంటే ఎక్కువ వృద్ధి, 2024-25 ఆర్థిక సంవత్సరంలో 38౦ బిలియన్ అమెరికా డాలర్లకు చేరుకున్నాయి

- PLI పథకం రూ.1.61 లక్షల కోట్ల పెట్టుబడులు, రూ.14 లక్షల కోట్ల ఉత్పత్తి, రూ.5.31 లక్షల కోట్ల ఎగుమతులు, 11.5 లక్షల ఉద్యోగాల సృష్టిని సాధించింది

## సులభతర వ్యాపారం

- ప్రపంచ బ్యాంకు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఇండెక్స్‌లో 79 ర్యాంకులు మెరుగుదల (2014లో 142 నుండి 2019లో 63కి)
- 1,500 పురాతన చట్టాలు రద్దు,
- 45,000 సమ్మతులు హేతుబద్ధీకరణ
- ఏంజెల్ టాక్స్ & రెట్రోస్పెక్టివ్ టాక్స్ రద్దు
- కంపెనీ సెటప్ కోసం SPICe ఫారమ్ 10 సేవలను ఒకదానిలో సమ్మిళితం చేస్తుంది
- 2023-24లో 1.8 లక్షలకు పైగా కొత్త కంపెనీలు నమోదయ్యాయి (16% వృద్ధి)
- స్టార్టప్‌ల సంఖ్య 1.6 లక్షలు దాటి 17.6 లక్షల ఉద్యోగాలను సృష్టించింది
- ఇప్పుడు ప్రపంచంలో 3వ అతిపెద్ద స్టార్టప్ పర్యావరణ వ్యవస్థగా భారతదేశం
- అప్పుడు సులభతర వ్యాపారంలో 142వ ర్యాంకు, లాజిస్టిక్స్ ర్యాంక్: 54, గ్లోబల్ ఇన్నోవేషన్ ర్యాంక్: 81 - నిదానం, అధికారస్వామ్యం
- సులభతర వ్యాపారం ర్యాంకు 63, లాజిస్టిక్స్ ర్యాంకు 38, గ్లోబల్ ఇన్నోవేషన్ ర్యాంకు 39- సంస్కరణ ఆధారిత ఆర్థిక వ్యవస్థల్లో అగ్ర స్థానంలో ఉన్నదేశాల్లో ఒకటిగా భారత్

## వేగంగా, భారీగా మౌలిక వసతులు

- 3.96 లక్షల కి.మీ గ్రామీణ రోడ్లు నిర్మితమయ్యాయి, 99% గ్రామీణ రోడ్ కనెక్టివిటీ
- 86 విమానాశ్రయాలు కార్యాచరణలోకి వచ్చాయి. విమాన సేవలు అందుబాటులో లేని 88 ప్రాంతాలను ఉడాన్ అనుసంధానం
- మెట్రో నెట్‌వర్క్ 248 కి.మీ (2014) నుండి 1013 కి.మీ (2025) కు విస్తరణ.
- 3600 కి.మీ హై-స్పీడ్ కారిడార్ల నిర్మాణం. ఇప్పుడు రోజుకు 34 కి.మీ. చొప్పున హైవే నిర్మాణం
- 400 ప్రపంచ స్థాయి వందే భారత్ రైళ్లు తయారవుతున్నాయి, 136 ఇప్పటికే పట్టాలపై పరుగులు పెడుతున్నాయి
- రూ.100 లక్షల కోట్లతో ప్రధానమంత్రి గతి శక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్
- అటల్ టన్నెల్, చీనాబ్ వంతెన, ఐక్యతా విగ్రహం వంటి ఐకానిక్ నిర్మాణాలను నిర్మించారు
- 2014 నుండి రైల్వే బడ్జెట్ 9 రెట్లు పెరిగింది
- 363 ప్రాజెక్టులను ప్రగతి సమావేశాల ద్వారా సమీక్షించిన ప్రధాని మోదీ







- అమృత్, అమృత్ 2.0 కింద 6933 పట్టణాభివృద్ధి ప్రాజెక్టులు పూర్తయ్యాయి
- జాతీయ జలమార్గాల చట్టం, 2016 ప్రకారం 111 జలమార్గాలను జాతీయ జలమార్గాలుగా ప్రకటించారు
- 2014 నుండి 2023-24 వరకు రోడ్డు
- రవాణా, హైవే బడ్జెట్ కేటాయింపులలో 570% పెరుగుదల

## భారత సాంకేతిక దశకం

- 2025 నాటికి భారతదేశంలో 116 కోట్ల మొబైల్ సబ్‌స్క్రైబర్లు
- 2.14 లక్షల గ్రామ పంచాయతీలు ఆప్టికల్ ఫైబర్‌తో అనుసంధానం
- డేటా ధరలు రూ. 308/GB నుండి రూ. 9.34/GBకి తగ్గాయి
- నేరుగా పేదలకు, లబ్ధిదారులకు రూ. 44 లక్షల కోట్ల నగదు బదిలీ
- ప్రభుత్వ ఇ-మార్కెట్‌ప్లేస్ పోర్టల్‌లో 13.41 లక్షల కోట్ల విలువైన ఆర్డర్‌లు
- 51% స్టార్టప్‌లు టైర్ 2, టైర్ 3 నగరాల నుండే వచ్చాయి
- 2025 ఏప్రిల్ లో 24 లక్షల కోట్ల విలువైన UPI లావాదేవీలు
- ప్రపంచంలోని రియల్-టైమ్ డిజిటల్ లావాదేవీలలో 49% భారతదేశంలోనే
- గత 11 సంవత్సరాలలో 285% పెరిగిన ఇంటర్నెట్ వినియోగదారులు
- డిజిటల్ ఇండియా కింద పనిచేస్తున్న 5.76 లక్షల కామన్ సర్వీస్ సెంటర్లు
- భారత్‌నెట్ ప్రాజెక్ట్ కింద 6.93 లక్షల కి.మీ ఆప్టికల్ ఫైబర్ కేబుల్
- ఇస్రో ఒకే మిషన్‌లో 104 ఉపగ్రహాలను ప్రయోగించింది, ఇది అపూర్వమైన ప్రపంచ రికార్డు

## ఈశాన్యం : అభివృద్ధి ఇంజన్

- AFSPA ప్రభావిత ప్రాంతాలలో 75% తగ్గుదల
- 16 సంవత్సరాల జాప్యం తర్వాత పూర్తయిన బోగిబీల్ వంతెన
- బ్రాడ్-గేజ్ రైల్వే లైన్ల ద్వారా అన్ని రాష్ట్ర రాజధానుల అనుసంధానం
- బోడో శాంతి ఒప్పందం (2020), నాగా, కర్బి, NLFT (SD), గిరిజన సమూహాలు, DNLF, ULFA, NLFT, ATTF లతో శాంతి ఒప్పందాల ద్వారా ఈశాన్యంలో శాంతి
- గత 11 సంవత్సరాలలో 10 గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలు నిర్మాణం
- ఈశాన్య ప్రాంతం కోసం మిషన్ ఆర్గానిక్ వాల్యూ చైన్ డెవలప్‌మెంట్ కింద, 434 రైతు ఉత్పత్తిదారుల కంపెనీలు ఏర్పడ్డాయి, ఇవి 1.73 లక్షల హెక్టార్లకు విస్తరించి 2.19 లక్షల రైతులకు ప్రయోజనం చేకూరుస్తున్నాయి



- 5,000 కి.మీ.కు పైగా రోడ్డు ప్రాజెక్టులు పూర్తయ్యాయి
- ఈ ప్రాంతానికి మొత్తం రూ.44,859 కోట్ల వ్యయంతో 3,613 ప్రాజెక్టులకు ఆమోదం
- జాతీయ వెదురు మిషన్ ప్రారంభం, వెదురు, అనుబంధ పరిశ్రమలకు ప్రోత్సాహం
- అస్సాంలో 15 వైద్య కళాశాలలు ఏర్పాటు చేస్తున్నారు
- 3.3 లక్షల మంది అటవీ సంగ్రాహకులకు ప్రయోజనం చేకూరుస్తోన్న వన్ ధన్ పథకం

## భారతీయ సంస్కృతికి పునర్వైభవం

- ప్రపంచ స్థాయి కాశీ విశ్వనాథ్ కారిడార్, మహాకాల్ లోక్ ప్రాజెక్ట్
- 2014 నుండి చోరీ అయిన 642 కళాఖండాలు తిరిగి స్వదేశానికి తీసుకువచ్చారు, 2013 వరకు 13 మాత్రమే స్వదేశానికి తీసుకువచ్చారు
- రూ.3.5 కోట్ల వ్యయంతో సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణ ప్రాజెక్టు
- అయోధ్యలో శ్రీరామ మందిరం అద్భుత నిర్మాణం
- ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ - 75 సంవత్సరాల స్వాతంత్ర్యాన్ని గుర్తుచేసే సాంస్కృతిక, దేశభక్తి వేడుకలు
- ఉత్తరాఖండ్‌లో కొనసాగుతున్న 12.4 కి.మీ. హేమకుండ్ సాహిబ్ రోప్‌వే ప్రాజెక్ట్ పనులు
- రూ.207.3 కోట్ల పెట్టుబడితో కేదార్‌నాథ్ పునరాభివృద్ధి ప్రాజెక్టు
- జాతీయ యుద్ధ స్మారక చిహ్నం, జాతీయ పోలీసు స్మారక చిహ్నం, ప్రధానమంత్రి మ్యూజియం నిర్మాణం
- సిక్కు యాత్రికుల కోసం కర్తార్‌పూర్ సాహిబ్ కారిడార్ ప్రారంభోత్సవం



వికసిత్ భారత్ అమృత కాలం
సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమానికి
**11 ఏళ్లు**

- ప్రసాద్ పథకం కింద సాంస్కృతిక ప్రదేశాల అభివృద్ధి కోసం రూ.1,900 కోట్లు పెట్టుబడి
- స్వదేశ్ దర్శన్ పథకం కింద 76 ప్రాజెక్టుల అభివృద్ధి
- వక్ఫ్ (సవరణ) చట్టం, 2025 - వక్ఫ్ ఆస్తుల పారదర్శకత, జవాబుదారీతనం.
- డిజిటల్ నిర్వహణ కోసం పటిష్టమైన ఆన్‌లైన్ పోర్టల్
- చార్ ధామ్ హైవే కనెక్టివిటీ ప్రోగ్రామ్ కింద 825 కి.మీ జాతీయ రహదారుల అభివృద్ధి
- హృదయ్ పథకం కింద 12 వారసత్వ నగరాల అభివృద్ధి

## పర్యావరణం, సుస్థిరత

- ప్రాజెక్ట్ చీతా ప్రపంచంలోనే మొట్టమొదటి పెద్ద క్రూర మృగ ఖండాంతర ట్రాన్స్‌లోకేషన్ ప్రాజెక్ట్
- 16 NDRF బెటాలియన్లు, బలమైన మౌలిక సదుపాయాలు, డయల్ 112 అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థ. రూ.46,000 కోట్ల విపత్తు నిర్వహణ నిధిని సృష్టించింది
- శిలాజేతర ఇంధన శక్తి కోసం COP 21 లక్ష్యాల షెడ్యూల్ కంటే 9 సంవత్సరాలు ముందుగానే సాధించాం
- 2014 నుండి పునరుత్పాదక ఇంధన సామర్థ్యం దాదాపు మూడు రెట్లు పెరిగింది
- 2014 నుండి ఇన్ స్టాల్డ్ సౌరశక్తి సామర్థ్యంలో 3,645% వృద్ధి
- రాజస్థాన్‌లోని భడ్లాలో ప్రపంచంలోనే అతిపెద్ద సోలార్ పార్క్ (2,245ం MW) ప్రారంభం
- పీఎం-కుసుమ్ కింద 49 లక్షల వ్యవసాయ పంపులను సోలరైజేషన్ చేశారు
- 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమం కింద 142ం కోట్ల మొక్కలను నాటారు
- 13 భారతీయ బీచ్‌లకు ప్రతిష్ఠాత్మకమైన బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్ లభించింది
- ఉజాలా పథకం కింద 36.87 కోట్ల LED బల్బుల పంపిణీ

# ప్రజాస్వామ్య ఆదర్శాలకు ఆటంకంగా మారిన కాంగ్రెస్






అమిత్ షా, కేంద్ర హోం మంత్రి

1975 జూన్ 25న అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ నేతృత్వంలోని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నియంతృత్వ అహంకారంతో దేశంలో ఎమర్జెన్సీ విధించడం, శతాబ్దాల నాటి ప్రజాస్వామ్య సంప్రదాయాన్ని అపహాస్యం చేయడం భారత చరిత్రలో చీకటిఅధ్యాయం. జీవించే హక్కును కూడా నిలిపివేసి, పార్లమెంటు, న్యాయవ్యవస్థ, మీడియాలను ఒక నాయకురాలి అధికారకాంక్షకు, నియంతృత్వ ధోరణులకు సాధనాలుగా మార్చినవైనం ఒక యాదృచ్ఛిక వైపరీత్యమా లేక కాంగ్రెస్ వారసత్వ రాజకీయాల సహజ ప్రవృత్తులను ప్రతిబింబిస్తుందా అనేది ఇప్పటికీ సమాధానం లేని ప్రశ్న.

కాంబోజ్, కళింగ, లిచ్ఛావి రాజ్యాలు వంటి అభివృద్ధి చెందిన ప్రజాస్వామిక పాలనా వ్యవస్థల ఉదాహరణలతో భారతదేశ పురాతన చరిత్ర నిండి ఉంది. ఋగ్వేదం వంటి ప్రాచీన గ్రంథంలో కూడా ప్రజాస్వామిక పద్ధతులకు ఆధారాలు ఉన్నాయి. రాచరికాల పాలనలో కూడా కొనసాగిన ప్రజాస్వామిక ఆదర్శాల వైపు సాగిన ఈ పయనం విదేశీ ఆక్రమణదారులు కొల్లగొట్టి, దురాక్రమించి, చివరికి తమ అణచివేత పాలనలను దేశంలోని విస్తారమైన ప్రాంతాలపై రుద్దినప్పుడు మాత్రమే అడ్డంకులను ఎదుర్కొంది.

స్వాతంత్ర్యానంతరం భారతదేశం ఆధునిక, ప్రగతిశీల, ప్రజాస్వామిక జాతీయ రాజ్యంగా అవతరించడానికి ఒక పెద్ద అడుగు వేసింది. అన్నింటికీ మించి పౌరుల ప్రాథమిక హక్కులను పరిరక్షించడం ద్వారా భవిష్యత్ ప్రభుత్వాలు కలలు, ఆదర్శాలను సాకారం చేయడానికి కృషి చేస్తాయని రాజ్యాంగ నిర్మాతలు ఆశించారు. అయితే, స్వాతంత్ర్య పోరాటం నుంచి పుట్టిన కాంగ్రెస్‌కు దేశానికి, ప్రజలకు సేవ చేసే తొలి అవకాశం లభించింది.

జవహర్ లాల్ నెహ్రూ హయాంలో మహాత్మా గాంధీ హత్యకు సంబంధించిన తప్పుడు ఆరోపణలను ఉపయోగించి ఆరెస్సెస్‌ను, దాని పాంచజన్య వారపత్రికను నిషేధించింది. ప్రత్యర్థి దృక్పథాన్ని, భావ ప్రకటనా స్వేచ్ఛను దెబ్బతీసేందుకు 'నిషేధం'ను ఆయుధంగా వాడుకోవడం ఇదే తొలిసారి.

1951-52లో రాజ్యాంగాన్ని ఆమోదించిన ఒక సంవత్సరం తరువాత, తన విధానాలపై విమర్శలతో కలతచెందిన నెహ్రూ, భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ తీవ్ర ప్రతిఘటనను పట్టించుకోకుండా, భావ ప్రకటనా స్వేచ్ఛపై ఆంక్షలు విధించడానికి మొదటి రాజ్యాంగ సవరణను ప్రవేశపెట్టడానికి తనకు గల భారీ మెజారిటీని ఉపయోగించారు. ఇందిరాగాంధీ 1975 జూన్ 25 అర్ధరాత్రి నుంచి ఎమర్జెన్సీ విధించి యావత్ దేశాన్ని జైలుగా మార్చిన నిరంకుశత్వానికి పునాది ఇదే.

లోకనాయక్ జయప్రకాశ్ నారాయణ్, ఇతర ప్రధాన ప్రతిపక్ష నాయకులు మొరార్జీ దేశాయ్, అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్ కె అద్వానీలను జైలుకు పంపారు. నానాజీ దేశ్‌ముఖ్, జార్జి ఫెర్నాండెజ్ వంటి నాయకులు అజ్ఞాతంలోకి వెళ్లి ప్రతిఘటన ఉద్యమానికి నాయకత్వం వహించారు. ఆరెస్సెస్‌తో పాటు డజన్ల కొద్దీ సామాజిక, సాంస్కృతిక సంస్థలపై నిషేధం విధించారు. మీడియా సంస్థలు దిగ్భ్రాంతికరమైన స్థాయిలో సెన్సార్‌షిప్‌కు గురయ్యాయి. దురదృష్టవశాత్తూ, చాలా పత్రికలు కాంగ్రెస్ పార్టీ గళాలుగా మారిపోయాయి. "మీడియా వంగమని అడిగినప్పుడు పాకింది," అని అద్వానీ దీనిగురించి తర్వాత వ్యాఖ్యానించారు.

ప్రజాస్వామ్యంపై దాడిని నిర్వహించడానికి ఇందిరాగాంధీకి బలమైన కారణం ఉందని కొందరు ఊహాగానాలు చేశారు. కానీ, అది

ఏ ఒక్క సంఘటన కాదు, లేదా, కొంతమంది సమర్థకులు వాదించినట్లుగా ఏదో ఒక తక్షణ కారణం అంటూలేదు. దీనికి కాంగ్రెస్ నాయకత్వం నియంతృత్వ మనస్తత్వమే కారణం. తన ఎన్నిక చట్టవిరుద్ధమని అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును ఇందిరాగాంధీ ధిక్కరించడానికి ఇదే కారణమైంది.

నిరంకుశత్వం, అసహనం కాంగ్రెస్‌లో లోతుగా పాతుకుపోయాయి కాబట్టే 1977లో ఓటమి నుంచి సరైన గుణపాఠం నేర్చుకోకపోగా, తిరిగి అధికారంలోకివచ్చి రాజీవ్ గాంధీకి పట్టం కట్టిన తర్వాత అది తిరిగి అప్రజాస్వామిక పద్ధతుల్లోకి వెళ్లింది. ఇప్పుడు భావప్రకటనా స్వేచ్ఛకు ఛాంపియన్‌గా చెప్పుకునే కాంగ్రెస్ ఆనాడు పరువునష్టం నిరోధక బిల్లు ముసుగులో సెన్సార్‌షిప్ చట్టాన్ని తీసుకురావడానికి ప్రయత్నించింది.

ప్రతిపక్షాల ప్రతిఘటన కారణంగా ఆ దుర్మార్గమైన లక్ష్యాన్ని సాధించలేకపోయినప్పటికీ, మీడియాను అణగదొక్కే ప్రయత్నం ప్రజాస్వామ్య సూత్రాల పట్ల దాని తిరస్కారాన్ని, అధికార వ్యామోహాన్ని మరోసారి బయటపెట్టింది. ఈ ధోరణి మనల్ని ఆశ్చర్యపరచకూడదు. కుటుంబ పార్టీగా మారి, అంతర్గత ప్రజాస్వామ్యాన్ని పాటించని పార్టీ ప్రజాస్వామ్య సూత్రాలను పరిరక్షిస్తుందని ఆశించలేం. వంశపారంపర్య అధికారాల స్తంభాల మీదే కాంగ్రెస్ భవనం నిర్మితమైంది. ఎమర్జెన్సీకి దారితీసిన నియంతృత్వ ధోరణికి మూలం ఈ 'ఫ్యామిలీ ఫస్ట్' (కుటుంబమే పరమోన్నతం) మనస్తత్వమే.

ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలోని బిజెపి, కుటుంబాల సంకుచిత వ్యక్తిగత ప్రయోజనాలే పరమావధిగా నడిచే వంశపారంపర్య





పార్టీల ఆటకట్టించింది. నేటి భారతదేశంలో, అంతర్గత కార్యకలాపాలలో నిష్పాక్షికత, సమానత్వం, సమాన అవకాశాలు అనే సూత్రాలను ఆచరించే ఏకైక పార్టీ బిజెపి. దాని ఫలాలను అణగారిన వర్గాల ముంగిటకు చేర్చడంద్వారా దాని విధానాలు ప్రజాస్వామ్య మూలాలను మరింత లోతుగా వేళ్లూనుకునేలా చేశాయి.

ప్రజాస్వామ్యం అనేది కేవలం ఎన్నికలు, రాజకీయ ప్రక్రియ మాత్రమేకాదు. ఇది మరింత విస్తృతమైన, లోతైన సాంస్కృతిక అంశం, ఇది సమ్మిళిత అభివృద్ధి, అందరికీ భద్రత, సమాన అవకాశాలు, సమాన హక్కులను సూచిస్తుంది. గత 11 సంవత్సరాలుగా ఎన్డీయే ప్రభుత్వం వివిధ విధానాల ద్వారా వీటిని కొనసాగించేందుకు, పరిరక్షించేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తోంది. నేడు ప్రజాస్వామ్యంలోని అన్ని విభాగాలు సహకారం, సమన్వయం, సమతుల్యతతో పనిచేస్తున్నాయి. కాంగ్రెస్ తన హయాంలో న్యాయవవస్థను ప్రభుత్వానికి అనుబంధ సంస్థగా మార్చాలనుకుంది. అందుకు భిన్నంగా నేడు న్యాయవ్యవస్థ పూర్తి స్వేచ్ఛను అనుభవిస్తోంది. అవసరం అనిపించినప్పుడల్లా ప్రభుత్వానికి మార్గనిర్దేశం చేసింది. మీడియాకు తన పని తాను చేసుకుపోయే పూర్తి స్వేచ్ఛ ఉంది. గత 11 ఏళ్ళలో భారత పార్లమెంటరీ వ్యవస్థ మరింత బలపడింది.

బాబాసాహెబ్ భీంరావ్ అంబేద్కర్ రాజ్యాంగ సభలో తన చివరి ప్రసంగంలో, రాజకీయ ప్రజాస్వామ్యం విజయవంతం కావాలంటే, దానికి అనుబంధంగా సామాజిక రంగంలో కూడా ప్రజాస్వామ్యాన్ని వ్యాప్తి చేయాలని నొక్కి చెప్పారు. ఈ ప్రగతిశీల ఆదర్శాలను క్షేత్రస్థాయిలో అమలు చేయడానికి ప్రధాని మోదీ కృషి చేశారు. అత్యంత నిరుపేదలకు సాధికారత కల్పించడం ద్వారా సామాజిక, ఆర్థిక సమానత్వం గల దేశాన్ని, న్యాయమైన సమాజాన్ని నిర్మించడానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది.

# ఆరోగ్య, ఐశ్వర్య, ఆనందప్రదేశ్ దిశగా...



**సత్యకుమార్ యాదవ్**
**ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్యా శాఖ మంత్రి**



ప్రజా జీవితంలో చంద్రబాబు నాయుడు, జగన్మో హన్‌రెడ్డిలు భిన్న ధృవాలని రాష్ట్ర ప్రజలకు విదితమే. ప్రజల జీవితాల్ని మెరుగుపరిచే సాధనం ప్రజాస్వామ్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బలంగా విశ్వసిస్తారు. దీనికి భిన్నంగా ప్రజాస్వామ్య ముసుగులో అధికారాన్ని స్వార్థ ప్రయోజనాలకు దుర్వినియోగం చేసే విద్యలో జగన్‌రెడ్డి నిష్ణాతుడు. పలు కల్లబొల్లి మాటలు, విన్యాసాలతో 2019లో 153 అసెంబ్లీ స్థానాలతో అధికారం చేపట్టి, ఐదేళ్ల తర్వాత భారీ ప్రజా తిరస్కారానికి గురై కేవలం 11 స్థానాలకు పతనమయ్యారు. తాను ఊహించని ఈ పరిణామానికి ఆయన మైండ్ బ్లాకయ్యింది. ఓడినప్పట్నించీ ప్రజలపై ఉక్రోషాన్ని పెంచుకుని ప్రజాస్వామ్యం ప్రసాదించిన ఓటు హక్కును వినియోగించుకున్న ఓటర్లను నిస్సిగ్గుగా వెన్నుపోటుదారులుగా అభివర్ణించే దుస్సాహసం చేశారు. గతంలో ప్రధానులుగా పనిచేసిన ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, అటల్ బిహారీ వాజ్‌పేయి, ముఖ్యమంత్రులుగా పనిచేసిన ఎన్టీ రామారావు, నారా చంద్రబాబు నాయుడు వంటివారు ఓటమి పాలయినప్పుడు ప్రజాతీర్పునకు శిరసు వంచారు కానీ ప్రజల్ని వెన్నుపోటుదారులని దూషించలేదు. గత సంవత్సర కాలంగా ప్రతి రోజూ ప్రజా శ్రేయస్సు కోసం, యువత ఉజ్వల భవిష్యత్తు కోసం తపిస్తూ పలు ఆలోచనలు, ప్రయత్నాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారు. దీనికి భిన్నంగా తనను ఓడించారంటూ ప్రజలపై ఆగ్రహంతో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజాస్వామ్య వ్యతిరేక జపం చేస్తున్నారు. ఈ మానసిక వైకల్యంతో, ఎన్నికలకు ఇంకా నాలుగేళ్ల సమయమున్నా మళ్లీ అధికారం చేపట్టి తమ రాజకీయ ప్రత్యర్థులు, నియమాల ప్రకారం నడుచుకుంటున్న అధికారుల భరతం పడతానంటూ జగన్మోహన్‌రెడ్డి నిత్యం ఊగిపోతున్నారు. ఈ విధమైన పగ, ప్రతీకారాలతో ఎదురయ్యే అనర్థాల పట్ల ప్రజలు అప్రమత్తతతో ఉండాలి. స్వీయ ఆర్థిక, రాజకీయ ప్రయోజనాల కోసం ఈ విధంగా బరితెగించి నడుచుకునే నాయకుల్లో ఆయన అగ్రస్థానంలో ఉంటారు. బటన్ నొక్కడమే అన్ని ప్రజాసమస్యలకు పరిష్కార మార్గంగా భావించిన జగన్మోహన్‌రెడ్డిని ప్రజలు ఎందుకు తిరస్కరించినట్లు? ప్రజలకు నొప్పి కలిగితేనే కదా వారు మార్పు కోరుకునేది. ఇందుకు సంబంధించి ప్రజారోగ్య రంగంలో ఆయన హయాంలో నెలకొన్న పరిస్థితిని స్థూలంగా పరిశీలిద్దాం.

జగన్ పాలించిన ఆ ఐదేళ్లూ భారీ ప్రకటనలు, ఆచరణ శూన్యతలకు ఆలవాలం. ఇందుకు ప్రజారోగ్య రంగం ఒక విశిష్టసాక్ష్యం.రూ. 8,400 కోట్ల ఖర్చుతో 17 కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల్ని ఏర్పాటు చేస్తానని చెప్పి, అధికారం నుంచి దిగిపోయే నాటికి అందులో కేవలం 14 శాతం మాత్రమే ఖర్చు చేసి, తదుపరి బాధ్యతను కూటమి ప్రభుత్వంపై వదిలేశారు. నాడు - నేడు కార్యక్రమం కింద రూ. 12,000 కోట్లతో వైద్య సదుపాయాల స్వరూపాన్ని సమగ్రంగా మార్చివేస్తానని బీరాలు పలికిన జగన్మోహన్‌రెడ్డి, అందులో కేవలం 17 శాతం మాత్రమే ఖర్చు చేసి తదుపరి కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వ వాకిట వదిలేశారు. జీరో వేకెన్సీ పాలసీ కింద వైద్య రంగంలో నియమాకాలన్నింటినీ పూర్తి చేశానని ఆయన గొప్పలు చెప్పుకున్నారు. వాస్తవంలో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆ ఐదేళ్లూ వైద్య రంగంలో కూడా అవినీతి అన్ని స్థాయిల్లో తాండవించింది. ప్రతి విషయంలోనూ రాజకీయ జోక్యం మితిమీరి వ్యవస్థ అస్తవ్యస్తమయ్యింది. ఉద్యోగ నియమాకాల లిస్టులు కలెక్టర్ కార్యాలయాల నుంచి కాకుండా వైసీపీ నేతల ఇళ్ల నుంచి వచ్చాయి. వందలాది మంది డాక్టర్లు అనుమతుల్లేకుండా పనికి ఎగనామం పెట్టారు. డ్యూటీకి వచ్చినవారు మొక్కుబడిగా సంతకాలు చేసి స్వంత పనుల్ని చక్కబెట్టుకున్నారు. ప్రజలు, ముఖ్యంగా పేదల ఆరోగ్యం పట్ల చిత్తశుద్ధి ఉన్న ఏ ముఖ్యమంత్రి అయినా ప్రజారోగ్య రంగాన్ని ఈ విధంగా గాలికొదిలేస్తారా? అది జగన్‌కే సాధ్యం. కూటమి ప్రభుత్వం పరిస్థితిని మెరుగుపరచడానికి నడుం బిగించి, మొదటి ఏడాదిలో మార్పు తేగలిగింది. జగన్ పుణ్యమా అని ఇంకా చేయాల్సింది చాలా ఉ

# రైలింజన్ల తయారీలో సరికొత్త అధ్యాయం

2024-25 ఆర్థిక సంవత్సరంలో 1,681 రైలింజన్లను తయారు చేసి భారతదేశం రైలింజన్ల తయారీలో ప్రపంచ అగ్రగామిగా అవతరించింది. ఈ విజయంతో అమెరికా, యూరప్, దక్షిణ అమెరికా, ఆఫ్రికా, ఆస్ట్రేలియా వంటి దేశాలను భారత్ అధిగమించింది. ఇది ప్రపంచ రైల్వే రంగంలో పెరుగుతున్న భారతదేశపు ఆధిపత్యాన్ని చాటుతోంది.




2024-25 ఆర్థిక సంవత్సరంలో వివిధ కేటగిరీల్లో మొత్తం 1,681 రైలింజన్లను తయారు చేయడం ద్వారా భారతీయ రైల్వేల... ఇంజన్ తయారీ యూనిట్లు ఒక అద్భుతమైన ప్రస్థానాన్ని సాధించాయి. ఇది గత ఆర్థిక సంవత్సరం 2023-24లో తయారు చేసిన 1,472 రైలింజన్ల సంఖ్యతో పోలిస్తే ఇది 209 అధికం...అంటే 19% అధికంగా తయారు చేశారు. రైల్వే మౌలిక సదుపాయాలను, సామర్థ్యాన్ని పెంపొందించడంలో అన్ని విభాగాల గణనీయమైన విజయాలను ప్రతిబింబిస్తూ, ఈ రికార్డు స్థాయి తయారీతో దేశంలోనే ఇప్పటి వరకు అత్యధిక సంఖ్యలో రైలింజన్లు తయారయ్యాయి.

రైలింజన్ల తయారీలో ఈ నిరంతర పెరుగుదల "మేక్ ఇన్ ఇండియా" కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయాల ప్రత్యక్ష ఫలితంగా నిలిచింది. 2004-2014 మధ్య కాలంలో, మొత్తం 4,695 రైలింజన్లను భారత్ తయారు చేసింది. అంటే జాతీయ వార్షిక సగటు 470. అయితే, 2014-2024 కాలంలో, రైలింజన్ల తయారీ గణనీయంగా పెరిగింది. ఈ కాలంలో ఏకంగా 9,168 రైలింజన్లు తయారు చేశారు. అంటే వార్షిక సగటు సుమారుగా 917కి పెరిగింది.




2024-25 ఆర్థిక సంవత్సరంలో, భారత రైల్వేల తయారీ యూనిట్లలో రికార్డు స్థాయిలో 1,681 రైలింజన్లు తయారయ్యాయి. ఆయా యూనిట్లలో తయారు చేసిన రైలింజన్ల సంఖ్య కింది విధంగా ఉంది.

చిత్తరంజన్ లోకోమోటివ్ వర్క్స్ 700 రైలింజన్లను తయారు చేయగా, బనారస్ లోకోమోటివ్ వర్క్స్ 477 ఇంజన్లను, పాటియాలా లోకోమోటివ్ వర్క్స్ 304 ఇంజన్లను, అలాగే మాధేపురా, మార్హౌరా యూనిట్లు చెరో 100 ఇంజన్లను తయా రు చేశాయి.

దేశంలో తయారైన రైలింజన్లలో ఎక్కువ భాగం సరుకు రవాణా చేసే రైళ్ల కోసం ఉద్దేశించినవే. 2024-25 ఆర్థిక సంవత్సరంలో తయారైన 1,681 రైలింజన్ల వివరాలు కేటగిరీల వారీగా కింది విధంగా ఉన్నాయి:

- డబ్ల్యుఎజి-9/9 హెచ్ రైలింజన్లు: 1,047
- డబ్ల్యుఎజి -9 హెచ్‌హెచ్ రైలింజన్లు: 7
- డబ్ల్యుఎజి -9 ట్విన్ రైలింజన్లు: 148
- డబ్ల్యుఎపి -5 రైలింజన్లు: 2
- డబ్ల్యుఎపి -7 రైలింజన్లు: 272
- ఎన్ఆర్‌సి రైలింజన్లు: 5
- డబ్ల్యుఎజి-12బి రైలింజన్లు: 100
- డబ్ల్యుడిజి 4జి/6జి రైలింజన్లు: 100

## ఆనందప్రదేశ్ దిశగా...

ంది... చేస్తామని ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం తరపున ప్రజలకు హామీ ఇస్తున్నాను. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికత మేరకు ఆరోగ్య, ఐశ్వర్య, ఆనంద ఆంధ్రప్రదేశ్ సాధన దిశగా ఆరోగ్య రంగంలో ముందుకు పోతున్నాం. ఇది మా విద్యుక్త ధర్మంగా భావిస్తున్నాం. ఎందుకంటే, ప్రజాస్వామ్యంలో ప్రజలే నిజమైన అధినేతలని కూటమి విశ్వసిస్తోంది. ఓడించారని ప్రజల్ని వెన్నుపోటుదారులుగా దూషించే వారికి మేము భిన్నం.

# బ్రహ్మోస్-2: భారత్ బ్రహ్మాస్త్రం..




వామరాజు

సత్యమూర్తి



మన సత్తా గురించి ఇక్కడున్న వివిధ పార్టీల రాజకీయ నాయకులకు నమ్మకంఉన్నా లేకున్నా.. పాకిస్తాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్ అజర్‌బైజాన్‌లో భారత్ గురించి మాట్లాడటం ద్వారా మన సత్తాను ప్రపంచానికి చాటారు. దశాబ్దాలుగా అధునాత ఆయుధాలను సమకూర్చుకుంటూ వచ్చి తాము మేల్కొనేలోపే బ్రహ్మోస్ క్షిపణులతో మెరుపుదాడులకు పాల్పడిందని స్వయానా పాక్ ప్రధాని అంతర్జాతీయ వేదికపై చెప్పుకున్నారు.

ఎవరైనా చెబితే తప్ప హనుమంతుడికి తన శక్తి గురించి తనకు తెలియదని పురాణాల్లో చెబుతారు. ప్రస్తుతం భారతదేశ రక్షణ సామర్థ్యం విషయంలో ఈ మాట సరిగ్గా సరిపోతుంది. పాకిస్తాన్ ఉగ్రదాడి, అనంతరం అక్కడి ఉగ్రస్థావరాలపై భారత్ చేపట్టిన మిస్సైల్ దాడులు, పాక్ కవ్వింపు చర్యలకు బదులుగా అక్కడి రక్షణ స్థావరాలపై చేసిన దాడులతో భారత్ సత్తా ప్రపంచానికి తెలిసింది. మన సత్తా గురించి ఇక్కడున్న వివిధ పార్టీల రాజకీయ నాయకులకు నమ్మకం ఉన్నా లేకున్నా.. పాకిస్తాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్ అజర్‌బైజాన్‌లో భారత్ గురించి మాట్లాడటం ద్వారా మనసత్తాను ప్రపంచానికి చాటారు. తమ కంటే 5 రెట్లు ఎక్కువ జనాభా కలిగిన భారత్..ఆర్థికంగా అనేక రెట్లు ముందంజలో ఉందని, దశాబ్దాలుగా అధునాత ఆయుధాలను సమకూర్చుకుంటూ వచ్చి తాము మేల్కొనేలోపే బ్రహ్మోస్ క్షిపణులతో మెరుపు దాడులకు పాల్పడిందని స్వయానా పాక్ ప్రధాని అంతర్జాతీయ వేదికపై చెప్పుకున్నారు. ఇదిలా ఉంటే.. పాకిస్తాన్‌కు జరిగిన నష్టం గురించి భారత్ ప్రకటించినదానికంటే చాలా ఎక్కువేనని పాకిస్తాన్ అంతర్గత నివేదిక ఒకటి పేర్కొంది. మొత్తంగా భారతదేశ సత్తా గురించి పొరుగునఉన్న పాకిస్తాన్ డప్పుకొట్టి మరీ ప్రపంచానికి చాటుతోంది. ఒక్క మాటలో చెప్పాలంటే భారత్ రక్షణ రంగంలో సాధించిన స్వయం సమృద్ధికి బ్రాండ్ అంబాసిడర్‌గా పాక్ నేతలు వ్యవహరిస్తున్నారు. సూటిగా.. ఏమాత్రం గురితప్పకుండా నిర్దేశించిన లక్ష్యాలను ఛేదించిన భారత క్షిపణులకు అంతర్జాతీయంగా డిమాండ్ పెరిగింది. భారత్ సరిగ్గా ఇదే సమయంలో తమ ఆయుధాలను మరింత శక్తివంతం చేసే ప్రయత్నాలను ప్రారంభించింది. ఆ క్రమంలో పాక్ ప్రధాని స్వయంగా ప్రచారం చేసిన బ్రహ్మోస్ క్షిపణులను మరింత ఆధునీకరించి, సామర్థ్యాన్ని పెంచేందుకు వేగంగా అడుగులు వేస్తోంది.

## మిషన్ బ్రహ్మోస్-2

భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ స్వదేశీ స్క్రామ్‌జెట్ ఇంజన్ సాంకేతికతలో సాధించిన ప్రధాన విజయం తర్వాత, భారత్ తన తదుపరితరం హైపర్‌సోనిక్ క్రూయిజ్ మిస్సైల్ అయిన బ్రహ్మోస్-2 అభివృద్ధిని వేగవంతం చేస్తోంది. ఈ మిస్సైల్ గంటకు మాక్ 8 (ధ్వని వేగం కంటే ఎనిమిది రెట్లు) వేగంతో ప్రయాణించగలదని, 1,500 కిలో మీటర్ల దూరంలోని లక్ష్యాలను ఖచ్చితంగా ఛేదించగల సామర్థ్యం కలిగి ఉంటుందని రక్షణ వర్గాలు తెలిపాయి. ఈ పురోగతితో భారత్, అమెరికా, రష్యా, చైనా వంటి హైపర్‌సోనిక్ సాంకేతికతలో అగ్రగామి దేశాల సరసన చేరనుంది. బ్రహ్మోస్-2, భారతదేశానికి చెందిన డిఆర్‌డిఓ, రష్యాకు చెందిన ఎన్‌పిఓ మషినోస్ట్రోయెనియా సంయుక్త సంస్థ అయిన బ్రహ్మోస్ ఏరోస్పేస్‌ద్వారా ఈ మిస్సైల్‌ను మరింత అభివృద్ధి చేస్తోంది. ఈ మిస్సైల్‌ను రష్యా 3 ఎం22 జిర్కాన్ హైపర్ సోనిక్ మిస్సైల్‌ను ఆధారంగా తీసుకుని రూపొంది స్తున్నారు. ఇది మాక్ 6 నుండి మాక్ 8

వేగంతో ప్రయాణించగల సామర్థ్యం కలిగి ఉంటుందని నివేదికలు సూచిస్తున్నాయి. జిర్కాన్ మిస్సైల్ రష్యన్ నౌకాదళంలో ఇప్పటికే సమర్థవంతంగా వినియోగంలో ఉంది. ఇది బ్రహ్మోస్-2కి బలమైన సాంకేతిక నమూనాగా నిలుస్తుంది. ఈ మిస్సైల్ స్క్రామ్‌జెట్ ఇంజన్‌ను ఉపయోగిస్తుంది. ఇది హైపర్‌సోనిక్ వేగంతో నీరులోఉన్న ఆక్సిజన్‌ను ఉపయోగించి దహన ప్రక్రియను కొనసాగిస్తుంది. ఈ సాంకేతికత మిస్సైల్‌ను ఎక్కువ దూరం, అధిక వేగంతో ప్రయాణించేలా చేస్తుంది. దీని వల్ల శత్రు రాడార్‌లు, రక్షణ వ్యవస్థలు దీన్ని అడ్డుకోవడం దాదాపు అసాధ్యం. ఈ మిస్సైల్ ద్వారా భారత సైన్యం సమయ-సున్నితమైన, అత్యంత విలువైన లక్ష్యాలను తక్షణమే ఛేదించగలదు. దీనివల్ల దేశ రక్షణ సామర్థ్యం గణనీయంగా పెరుగుతుంది.

## స్వదేశీ సాంకేతికతలో డిఆర్‌డిఓ విజయం

ఈ ఏడాది ఏప్రిల్ నెలాఖరులో డిఆర్‌డిఓ 1,000 సెకన్లకు పైగా స్క్రామ్‌జెట్ ఇంజన్ కంబస్టర్‌ను విజయవంతంగా పరీక్షించింది. ఇది హైపర్‌సోనిక్ మిస్సైల్ అభివృద్ధిలో కీలక మైలురాయిగా నిలిచింది. ఈ విజయం భారత్‌ను స్వదేశీ హైపర్‌సోనిక్ సాంకేతికతలో స్వావలంబన వైపు నడిపిస్తుంది. రష్యా సాంకేతికతపై ఆధారపడటాన్ని కూడా తగ్గిస్తుంది. ఈ పురోగతి ఆత్మనిర్భర్ భారత్ (స్వావలంబన భారత్) లక్ష్యాలకు అనుగుణంగా ఉంది. ఇది దేశీయ రక్షణ పరిశ్రమను అనేక రెట్లు బలోపేతం చేస్తుంది.

## భారత్-రష్యా సహకారం: గతం, వర్తమానం, భవిష్యత్తు

1998లో భారత్-రష్యా సంయుక్తంగా నెలకొల్పిన బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థ, బ్రహ్మోస్ మిస్సైల్‌ను అభివృద్ధి చేసింది. ఇది ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన సూపర్‌సోనిక్ క్రూయిజ్ మిస్సైల్‌గా గుర్తింపు పొందింది. ఈ మిస్సైల్ మాక్ 3.5 వేగంతో 290 నుండి 800 కి.మీ. రేంజ్‌లో లక్ష్యాలను ఛేదిస్తుంది. భారత సైన్యం, నౌకాదళం, వాయుసేనలో ఇప్పటికే విస్తృతంగా ఉపయోగంలో ఉన్న ఈ మిస్సైల్, ఇటీవలి ఆపరేషన్ సిందూర్‌లో తనసామర్థ్యాన్ని నిరూపించుకుంది.

బ్రహ్మోస్-2 ప్రాజెక్ట్ మొదట 2008లో ప్రకటించినప్పటికీ, రష్యా హైపర్‌సోనిక్ సాంకేతికతను పంచుకోవడానికి సంకోచించడం, మిస్సైల్ అధిక ధర వంటి కారణాలతో ఆలస్యమైంది. అంతేకాక, మిస్సైల్ టెక్నాలజీ కంట్రోల్ రెజిమ్ నిబంధనలు రష్యాను 300 కి.మీ. కంటే ఎక్కువ రేంజ్ ఉన్న మిస్సైళ్ల సాంకేతికతను ఇతర దేశాలకు బదిలీ చేయకుండా అడ్డుకున్నాయి. 2014లో భారత్ ఎంటిసిఆర్ సభ్యత్వం పొందిన తర్వాత, ఈ పరిమితులు తొలగిపోయాయి. బ్రహ్మోస్-2 అభివృద్ధికి మార్గం సుగమమైంది.

రక్షణ రంగంలో భారత్‌కు వ్యూహాత్మక లాభం బ్రహ్మోస్-2 అభివృద్ధి భారతరక్షణ వ్యూహంలో ఒక పెద్ద ముందడుగుగా పరిగణించవచ్చు. ఈ మిస్సైల్ హైపర్‌సోనిక్ వేగం, విస్తృత రేంజ్ దానిని శత్రు రక్షణ వ్యవస్థలకు దాదాపు అసాధ్యమైన లక్ష్యంగా మారుస్తుంది. తద్వారా భారత్, చైనా, పాకిస్తాన్ వంటి పొరుగు దేశాల నుండి ఉత్పన్నమయ్యే బెదిరింపులను సమర్థవంతంగా ఎదుర్కొనగలదు. ఈ మిస్సైల్ 1,500 కి.మీ. రేంజ్ ద్వారా భారత్ ఇండో-పసిఫిక్ ప్రాంతంలో తన వ్యూహాత్మక ప్రభావాన్ని గణనీయంగా పెంచగలదు. ముఖ్యంగా చైనా నౌకాదళ శక్తి విస్తరణను ఎదుర్కోవడంలో ఇది కీలకంగా మారుతుంది. అంతేకాక, ఈ ప్రాజెక్ట్ ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా, దేశీయంగా తయారు చేసిన విడిభాగాలు, సబ్‌సిస్టమ్‌లపై దృష్టి సారిస్తోంది. ఇది భారత రక్షణ పరిశ్రమకు ఆర్థిక ప్రయోజనాలను అందించడమే కాక, విదేశీ ఆధారితతను తగ్గిస్తుంది. బ్రహ్మోస్-2 యొక్క విజయవంతమైన అభివృద్ధి భారత్‌ను హైపర్‌సోనిక్ ఆయుధాల అభివృద్ధిలో అగ్రగామి దేశంగా నిలిపి, దాని రక్షణ సాంకేతికతను అంతర్జాతీయంగా విక్రయించే అవకాశాన్ని కల్పిస్తుంది. అయితే బ్రహ్మోస్-2 అభివృద్ధిలో ఇంకా సాంకేతిక, ఆర్థిక సవాళ్లు ఉన్నాయి. ఈ మిస్సైల్ తయారీకి అయ్యే ఖర్చు భారతసైన్యానికి ఆర్థికంగా భారంగా మారి, పెద్ద సంఖ్యలో సమకూర్చుకోవడంలో అడ్డంకులు సృష్టించవచ్చు. అయినప్పటికీ, డిఆర్‌డిఓ స్వదేశీ స్క్రామ్‌జెట్ సాంకేతికత విజయం ఈ సవాళ్లను అధిగమించడంలో సహాయపడుతుంది. భారత్, రష్యా మధ్య రాబోయే ఉన్నత స్థాయి చర్చలు ఈ ప్రాజెక్ట్‌కు మరింతవేగం అందిస్తాయని భావిస్తున్నారు.

మొత్తంగా బ్రహ్మోస్-2 హైపర్‌సోనిక్ మిస్సైల్ భారత రక్షణ రంగంలో ఒక గేమ్-చేంజర్‌గా ఉద్భవించనుంది. దీని మాక్ 8 వేగం, 1,500 కి.మీ. రేంజ్, స్వదేశీ సాంకేతికత భారత్‌ను అంతర్జాతీయ రక్షణ రంగంలో ఒక శక్తివంతమైన దేశంగా నిలిపే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్ట్ ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలను సాకారం చేయడమే కాక, దేశ రక్షణ సామర్థ్యాలను కొత్తశిఖరాలకు తీసుకెళ్తుంది. రాబోయే సంవత్సరాల్లో ఈ మిస్సైల్ పరీక్షలు, ఉత్పత్తి భారత్ యొక్క వ్యూహాత్మక శక్తిని మరింత బలోపేతం చేయనున్నాయి.

# సెమీకండక్టర్ల తయారీతో భారత్

## ఆర్థిక, వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి దిశగా అడుగులు



**సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ యూనిట్లు, అసెంబ్లీ, టెస్టింగ్, మార్కింగ్, ప్యాకేజింగ్ ఎటిఎంపి యూనిట్ల స్థాపన భారతదేశ సెమీకండక్టర్ రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయి. ఇప్పటికే ఉన్న చిప్ డిజైన్ సామర్థ్యంతో పాటు, ఇవి దేశంలో చిప్ తయారీ సామర్థ్యాలను గణనీయంగా అభివృద్ధి చేస్తాయి. ఇది భారతదేశాన్ని గ్లోబల్ సెమీకండక్టర్ సరఫరా గొలుసులో కీలక శక్తిగా నిలబెట్టడానికి సహాయపడుతుంది. అసెంబ్లీ, టెస్టింగ్, మార్కింగ్, ప్యాకేజింగ్ (ఎటిఎంపి) యూనిట్ల నుండి ఉత్పత్తి త్వరలో ప్రారంభమవుతుంది. ఫ్యాబ్ యూనిట్లకు పూర్తి ఉత్పత్తి ప్రారంభించడానికి కొంత సమయం పడుతుంది. ఈ ఏడాది చివరి నాటికి తొలి "మేడ్ ఇన్ ఇండియా" చిప్ అందుబాటులోకి వస్తుందని భారత ప్రభుత్వం ఆశిస్తోంది. ఈ రంగంలో దేశీయ ఉత్పత్తిని పెంపొందించడం ద్వారా, భారతదేశం దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడమే కాకుండా, గణనీయమైన విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేసుకుని ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేసుకోగలదు. వ్యూహాత్మక స్వయం సమృద్ధిని సాధిస్తుంది. అంతేకాకుండా, ఈ పరిశ్రమ భారీ ఎత్తున నైపుణ్యం కలిగిన యువతను వారి కోసం ఉపాధిని సృష్టిస్తుంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని దేశంలోకి తీసుకువస్తుంది. భవిష్యత్తులో చిప్ కొరత వంటి సంక్షోభాల నుండి దేశాన్ని రక్షించగల సామర్థ్యాన్ని అందిస్తుంది.**

### ● సెమీకండక్టర్ అంటే ఏమిటి?

సెమీకండక్టర్ అనేది ఒక ప్రత్యేకమైన పదార్థం. ఇది విద్యుత్ ప్రవాహాన్ని పూర్తిగా అనుమతించే కండక్టర్ (వాహకం), అస్సలు అనుమతించని ఇన్సులేటర్ (నిరోధకం) మధ్యస్థంగా ఉంటుంది. అంటే, నిర్దిష్ట పరిస్థితులలో ఇది విద్యుత్తును ప్రసారం చేస్తుంది, ఇతర పరిస్థితులలో నిరోధిస్తుంది. దీని ప్రత్యేక లక్షణం ఏమిటంటే, దీని విద్యుత్ వాహకత్వాన్ని ఉష్ణోగ్రత, కాంతి లేదా డోపింగ్ (కొన్ని మలినాలను కలపడం) వంటి బాహ్య కారకాల ద్వారా నియంత్రించవచ్చు. సిలికాన్, జెర్మేనియం సాధారణంగా ఉపయోగించే సెమీకండక్టర్ పదార్థాలు. మనం ఇప్పుడు ఉపయోగిస్తున్న ప్రతి డిజిటల్, స్మార్ట్ పరికరంలో సెమీకండక్టర్లు ఒక ముఖ్యమైన భాగం.

**● సెమీకండక్టర్ల ఉపయోగాలు:**1. సెమీకండక్టర్లు ఆధునిక సాంకేతిక ప్రపంచానికి వెన్నెముక. వీటిని ప్రధానంగా ఎలక్ట్రానిక్ పరికరాలలో ఉపయోగించే చిన్న, సమర్థవంతమైన స్విచ్‌లుగా (ట్రాన్సిస్టర్లు) పనిచేయడానికి ఉపయోగిస్తారు. వీటి వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయి:



**మకుటం శివ, భాజపా రాష్ట్ర ప్రధాన కార్యాలయ ఇన్‌ఛార్జి, బెల్ డైరెక్టర్**


**ఎలక్ట్రానిక్ పరికరాలు:** స్మార్ట్‌ఫోన్‌లు, కంప్యూటర్‌లు, ల్యాప్‌టాప్‌లు, టెలివిజన్‌లు, డిజిటల్ కెమెరాలు, వాషింగ్ మెషీన్‌లు, ఫ్రిజ్‌లు వంటి అన్ని రకాల ఎలక్ట్రానిక్ వస్తువులలో, కార్లలో సెమీకండక్టర్ చిప్‌లు ఉంటాయి.

**కమ్యూనికేషన్:** టెలికమ్యూనికేషన్ పరికరాలు, రూటర్‌లు, మోడెమ్‌లు, సెల్‌ఫోన్ టవర్లలో సెమీకండక్టర్లు అవసరం.

**ఆటోమొబైల్స్:** ఆధునిక కార్లలో ఇంజిన్ నియంత్రణ, భద్రతా వ్యవస్థలు, ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్స్ వంటి అనేక ఎలక్ట్రానిక్ భాగాలు సెమీకండక్టర్లపై ఆధారపడి ఉంటాయి.

**పారిశ్రామిక నియంత్రణ:** కర్మాగారాలలో ఆటోమేషన్, రోబోటిక్స్, నియంత్రణ వ్యవస్థలలో సెమీకండక్టర్లు కీలక పాత్ర పోషిస్తాయి.

**వైద్య పరికరాలు:** ఎంఆర్ఐ స్కానర్‌లు, అల్ట్రాసౌండ్ యంత్రాలు, పేస్‌మేకర్‌లు వంటి వైద్య



పరికరాలలో సెమీకండక్టర్ చిప్‌లు ఉంటాయి.
అంతరిక్ష పరిశోధన, రక్షణ: ఉపగ్రహాలు, క్షిపణులు, రక్షణ వ్యవస్థలలోని ఎలక్ట్రానిక్ పరికరాలకు సెమీకండక్టర్లు తప్పనిసరి.
పునరుత్పాదక శక్తి: సోలార్ ప్యానెల్‌లు సెమీకండక్టర్ల ఆధారంగా పనిచేస్తాయి, సూర్యరశ్మిని విద్యుత్‌గా మారుస్తాయి. అదీ ఇదీ కాదు...ఎక్కడ ఎలక్ట్రానిక్స్ ఉంటుందో అక్కడ సెమీ కండక్టర్లు ఉంటాయి.

## ● సెమీకండక్టర్ పరిశ్రమ కేంద్రీకృతమైన దేశాలు

**తైవాన్:** తైవాన్ సెమీకండక్టర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ వంటి సంస్థలు ప్రపంచంలోని అనేక పెద్ద టెక్ కంపెనీల కోసం చిప్‌లను ఉత్పత్తి చేస్తాయి.

**దక్షిణ కొరియా :** మెమరీచిప్‌ల తయారీలో ప్రపంచంలోనే అగ్రగామిగా ఉంది. శాంసంగ్, ఎస్‌కే హైనిక్స్ వంటి కంపెనీలు ఇక్కడ ఉన్నాయి.

**యునైటెడ్ స్టేట్స్:** చిప్ డిజైన్ (ఇంటెల్, క్వాల్‌కామ్, నివిడియా, బ్రాడ్‌కామ్, మైక్రాన్, ఏఎమ్‌డి), ఈడీఏ టూల్స్ (కేడెన్స్, సినాప్సిస్) వంటి వాటిలో ముందుంది.

**జపాన్ :** సెమీకండక్టర్ల కోసం అవసరమైన పదార్థాలు (సిలికాన్ వేఫర్లు), పరికరాలు (లితోగ్రఫీ), కొన్ని చిప్ తయారీలో బలమైన స్థానాన్ని కలిగి ఉంది.

**చైనా:** భారీగా పెట్టుబడులు పెడుతోంది. చిప్ తయారీలో వేగంగా పురోగమిస్తోంది.

**నెదర్లాండ్స్:** ఏఎస్ఎంఎల్ వంటి కంపెనీలు సెమీకండక్టర్ల తయారీకి కీలకమైన లితోగ్రఫీ యంత్రాలను ఉత్పత్తి చేస్తాయి.

దశాబ్దాల పరిశోధన, అభివృద్ధిలో భారీ పెట్టుబడులు, ప్రభుత్వాల నుండి సబ్సిడీలు, అనుకూల విధానాలు, అధిక నైపుణ్యం కలిగిన మానవ వనరులు, డిజైన్, ఫ్యాబ్రికేషన్, టెస్టింగ్, ప్యాకేజింగ్ వంటి వివిధ దశల్లో నిపుణులైన కంపెనీల సమగ్ర పర్యావరణ వ్యవస్థలతో ఈ దేశాలలో సెమీకండక్టర్ పరిశ్రమ అభివృద్ధి చెందింది.

## ● 'తయారీకి అవసరమైన ముడిపదార్థాలు - వనరులు

సిలికాన్ : ఇది సెమికండక్టర్ల తయారీలో ముఖ్యమైన ముడిపదార్థం. భూమిపై పుష్కలంగా లభించే క్వార్ట్జ్ నుండి సిలికాన్ వేఫర్లను తయారు చేస్తారు. అలాగే కొన్ని ప్రత్యేకమైన సెమీకండక్టర్లు, వాటి తయారీకి ఉపయోగించే పరికరాలకు నిర్దిష్ట అరుదైన లోహాలు అవసరం. భారీ మొత్తంలో శుద్ధి చేసిన నీరు, నిరంతర విద్యుత్ సరఫరా అవసరం. డోపింగ్, ఇతర ప్రక్రియల కోసం అనేక రకాల ప్రత్యేక రసాయనాలు, వాయువులు అవసరం.
తయారీ పరికరాలు: లితోగ్రఫీ యంత్రాలు (నెదర్లాండ్స్), ఎచింగ్ పరికరాలు (అమెరికా), టెస్టింగ్ పరికరాలను కొన్ని ప్రత్యేక కంపెనీలు తయారుచేస్తాయి.

## ● సెమీకండక్టర్ తయారీలో భారతదేశం పరిస్థితి

సెమీకండక్టర్ తయారీలో భారతదేశం ప్రస్తుతం ప్రారంభ దశలో ఉంది. అయితే, డిజైన్ రంగంలో గణనీయమైన సామర్థ్యాన్ని కలిగి ఉంది. భారతదేశంలో అనేక అంతర్జాతీయ సెమీకండక్టర్ కంపెనీల డిజైన్ సెంటర్లలో వేలాది మంది ఇంజనీర్లు చిప్ డిజైన్, వెరిఫికేషన్ పనులలో నిమగ్నమై ఉన్నారు. వీరు ఇంటెల్, క్వాల్‌కామ్, ఎఎండీ, టెక్సాస్ ఇన్‌స్ట్రుమెంట్స్, నివిడియాలో పనిచేస్తున్నారు. చిప్ తయారీ (ఫ్యాబ్రికేషన్) విషయంలో మనం పురుగోతిలో ఉన్నాం. భారతదేశంలో ప్రస్తుతం పెద్ద ఎత్తున చిప్‌లను ఉత్పత్తి చేయగల "ఫ్యాబ్స్" (సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ యూనిట్లు) లేవు. సెమీకండక్టర్ అసెంబ్లీ, టెస్టింగ్, మార్కింగ్, ప్యాకేజింగ్ ఎటిఎంపి యూనిట్లు కొన్ని ఉన్నప్పటికీ, ఫ్యాబ్రికేషన్ అనేది అత్యంత సంక్లిష్టమైన, ఖరీదైన ప్రక్రియ.

## ● ఈ పరిశ్రమ ఏర్పాటుకు దేశంలో ఉన్న వనరులు

భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, గణిత గ్రాడ్యుయేట్లను ఉత్పత్తి చేస్తుంది, ఇది నైపుణ్యం కలిగిన శ్రామికశక్తికి పెద్ద వనరు. ఇప్పటికే బలమైన చిప్ డిజైన్ పర్యావరణ వ్యవస్థ ఉంది, ఇది తయారీకి ఒక పునాది. భారతదేశంలో ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగం వేగంగా పెరుగుతోంది. ఇది చిప్‌లకు భారీ దేశీయ మార్కెట్‌ను అందిస్తుంది. భారతదేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగదారుగా ఉంది. సిలికాన్ వంటి కొన్ని ప్రాథమిక ముడి పదార్థాలు దేశంలో అందుబాటులో ఉన్నాయి. అయితే ప్రత్యేక రసాయనాలు మరియు అరుదైన లోహాల కోసం దిగుమతులపై ఆధారపడాల్సి ఉంటుంది. సెమీకండక్టర్ ఫ్యాబ్‌లకు భారీగా

విద్యుత్ అవసరం. భారతదేశం పునరుత్పాదక శక్తిని ఉత్పత్తి చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంది.

**ప్రభుత్వ ప్రోత్సాహకాలు:**

భారతప్రభుత్వం సెమీకండక్టర్ తయారీని ప్రోత్స హించడానికి "భారత్ సెమీకండక్టర్ మిషన్" వంటి పథకాల ను ప్రారంభించి, భారీ ప్రోత్సాప ాకాలను అందిస్తోంది.

## ● దిగుమతులు

భారతదేశం ప్రస్తుతం సెమీకండక్టర్ వస్తువులను ప్రధానంగా తైవాన్, దక్షిణ కొరియా, చైనా, జపాన్, యునైటెడ్ స్టేట్స్, సింగపూర్, మలేషియాల నుండి దిగుమతి చేసుకుంటుంది. భారతదేశం యొక్క సెమీకండక్టర్ దిగుమతులు ఏటా సుమారు 25-30 బిలియన్ డాలర్లకు పైగా ఉంటుంది (సుమారు రూ. 2.07 లక్షల కోట్లు), ఇది భారతదేశంయొక్క మొత్తం దిగుమతులలో గణనీయమైన భాగాన్ని కలిగి ఉంటుంది.

## ● 'భారత్ సెమీకండక్టర్ మిషన్

దిగుములపై ఆధారపడటాన్ని తగ్గించడానికి, భారత ప్రభుత్వం 2021లో "భారత్ సెమీకండక్టర్ మిషన్'" ప్రారంభించింది. దీని ప్రధాన లక్ష్యాలు:

దేశంలో సెమీకండక్టర్లు మరియు డిస్ప్లే ప్యానెల్ ల తయారీకి అవసరమైన సమగ్ర పర్యావరణ వ్యవస్థను సృష్టించడం. సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ యూనిట్లు (ఫ్యాబ్స్), డిస్ప్లే ఫ్యాబ్స్, సెమీకండక్టర్ యూనిట్లు, డిజైన్ సంబంధిత కంపెనీల స్థాపనకు దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ప్రోత్సహించడం. ప్రపంచంలోని ప్రముఖ సెమీకండక్టర్ కంపెనీల నుండి సాంకేతిక పరిజ్ఞానాన్ని, భాగస్వామ్యాలను ఆకర్షించడం. సెమీకండక్టర్ పరిశ్రమకు అవసరమైన నైపుణ్యం కలిగిన మానవ వనరులను అభివృద్ధి చేయడం. సెమీకండక్టర్ రంగంలో పరిశోధన మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించడం. పెట్టుబడిదారులు, తయారీదారులకు గణనీయమైన ఆర్థిక ప్రోత్సాహకాలు, సబ్సిడీలను అందించడం. ఈ మిషన్ మొత్తం రూ. 76,000 కోట్ల నిధుల



ప్యాకేజీతో ప్రారంభమైంది.

## ● మిషన్ అమలు

భారత్ సెమీకండక్టర్ మిషన్ అమలు కీలక దశలో ఉంది. ప్రభుత్వం ప్రకటించిన ప్రోత్సాహక పథకాలకు ప్రపంచంలోని అనేక సెమీకండక్టర్ కంపెనీల నుండి పెట్టుబడి ప్రతిపాదనలు అందాయి. కొన్ని పెద్ద కంపెనీలు భారతదేశంలో సెమీకండక్టర్, డిస్ప్లే తయారీ యూనిట్లను స్థాపించడానికి ఆసక్తి చూపుతున్నాయి. ప్రభుత్వం పలు ప్రతిపాదనలకు ఆర్థిక ప్రోత్సాహకాలను ఆమోదించింది. సెమీకండక్టర్ పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాన్ని అభివృద్ధి చేయడానికి విద్యా సంస్థలతో భాగస్వామ్యాలు, కోర్సులను ప్రారంభించడం జరుగుతోంది. సెమీకండక్టర్ టెక్నాలజీలో బలమైన దేశాలతో (యునైటెడ్ స్టేట్స్, జపాన్) భాగస్వామ్యాలు ఏర్పడుతున్నాయి. కేంద్ర కేబినెట్ ఇప్పటివరకు మొత్తం 6 సెమీకండక్టర్ యూనిట్లను ఆమోదించింది. వీటిలో ఫ్యాబ్రికేషన్ యూనిట్లు, ఎటిఎంపి యూనిట్లు రెండూ ఉన్నాయి.

## ● భారత ప్రభుత్వం ఆమోదించిన 6 యూనిట్లు


మైక్రాన్ టెక్నాలజీ – ఎటిఎంపి యూనిట్ ఇది గుజరాత్‌లోని సంసద్‌లో ఉంది. మైక్రాన్ టెక్నాలజీ (యూఎస్ కంపెనీ), భారత ప్రభుత్వ సంయుక్త భాగస్వామ్యంలో దాదాపు రూ. 22,540 కోట్ల పెట్టుబడితో ఇది ఏర్పాటైంది. మెమరీ చిప్‌ల అసెంబ్లీ, టెస్టింగ్, ప్యాకేజింగ్ పరికరాలు తయారుచేస్తారు. దీని నిర్మాణం వేగంగా జరుగుతోంది. 2024 చివరి నాటికి లేదా 2025 ప్రారంభంలో ఉత్పత్తిని ప్రారంభించే అవకాశం ఉంది. ఇది భారతదేశంలో తయారయ్యే మొదటి "మేడ్ ఇన్ ఇండియా" సెమీకండక్టర్ చిప్‌లను విడుదల చేస్తుందని భావిస్తున్నారు.

**టాటా ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్**

సెమీకండక్టర్ ఫ్యాబ్ యూనిట్. ఇది గుజరాత్‌లోని ధోలేరాలో టాటా ఎలక్ట్రానిక్స్, తైవాన్‌కు చెందిన పవర్‌చిప్ సెమీకండక్టర్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ సాంకేతిక కలిసిన సంయుక్త భాగస్వామ్యంతో రూ. 91,000 కోట్ల పెట్టుబడితో ఏర్పాటైంది. అధునాతన లాజిక్ చిప్‌ల ఫ్యాబ్రికేషన్, స్మార్ట్‌ఫోన్‌లు, కంప్యూటర్‌లు, ఎలక్ట్రిక్ వాహనాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి వాటికి ఉపయోగపడే చిప్‌లను తయారు చేయనున్నారు. ఇది భారతదేశంలో మొదటి అధునాతన సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ యూనిట్. దీని నిర్మాణం ప్రారంభమైంది. 2027 నాటికి ఉత్పత్తిని ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

**సీజీ పవర్, రెనెసాస్ ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్, స్టార్స్ మైక్రోఎలక్ట్రానిక్స్ - ఎటిఎంపి యూనిట్**

ఇది గుజరాత్‌లోని సనంద్‌లో సీజీ పవర్ (భార



తీయ కంపెనీ), రెనెసాస్ ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ (జపాన్), స్టార్స్ మైక్రోఎలక్ట్రానిక్స్ (థాయ్‌లాండ్).ల సంయుక్త భాగస్వామ్యంతో రూ. 7,600 కోట్ల పెట్టుబడితో ఏర్పాటైంది. పవర్ చిప్‌లు, డిస్ప్లే చిప్‌లు, ఆటోమొబైల్స్, పారిశ్రామిక, విద్యుత్ వాహనాలు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, టెలికాం, మొబైల్ ఫోన్లలో ఉపయోగించే ఇతర ప్రత్యేక చిప్‌ల అసెంబ్లీ, టెస్టింగ్‌లు దీని లక్ష్యం. ఈ యూనిట్ కూడా నిర్మాణ దశలో ఉంది.

**టాటా సెమీకండక్టర్ అసెంబ్లీ అండ్ టెస్ట్ (టి-శాట్) - ఎటిఎంపి యూనిట్ :**

ఇది అస్సాంలోని మోరిగావ్‌లో టాటా ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్‌చే రూ. 27,000 కోట్ల పెట్టుబడితో ఏర్పాటైన యూనిట్. కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, టెలికాం వంటి వాటికి అవసరమైన చిప్‌లు అసెంబ్లీ, టెస్టింగ్ దీని లక్ష్యం. యూనిట్ నిర్మాణం కూడా చురుకుగా సాగుతోంది. అస్సాంలో ఈ ప్రాజెక్ట్ ఒక ముఖ్యమైన మైలురాయి.

**కెయిన్స్ సెమీకాన్ - ఎటిఎంపి యూనిట్ :**

కెయిన్స్ సెమీకాన్ (భారతీయ కంపెనీ) గుజరాత్‌లోని సనంద్‌లో రూ. 3,300 కోట్ల పెట్టుబడితో దీనిని నిర్మిస్తోంది. పారిశ్రామిక, ఆటోమొబైల్, విద్యుత్ వాహనాలు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, టెలికాం, మొబైల్ ఫోన్లలో ఉపయోగించే చిప్‌ల అసెంబ్లీ, టెస్టింగ్ దీని లక్ష్యం. ఈ యూనిట్ రోజుకు 60 లక్షల చిప్‌లను ఉత్పత్తి చేయగల సామర్థ్యంతో పనిచేస్తుంది. ఈ యూనిట్ కూడా నిర్మాణ పనులను వేగవంతం చేసింది.

**హెచ్‌సీఎల్, ఫాక్స్‌కాన్ ఎటిఎంపి యూనిట్ :**

దీనిని హెచ్‌సిఎల్, తైవాన్‌కు చెందిన ఫ్యాక్స్‌కాన్‌లు కలిపి ఉత్తరప్రదేశ్, జెవార్ (యమునా ఎక్స్‌ప్రెస్‌వే ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రాంతం, జెవార్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో), రూ. 3,706 కోట్ల పెట్టుబడితో ఏర్పాటుచేశాయి. మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్లు, ఆటోమొబైల్స్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలలో వినియోగించే డిస్ప్లే డ్రైవర్ చిప్‌లు తయారీ దీని లక్ష్యం. ఈ ప్లాంట్ నెలకు 36 మిలియన్ (3.6 కోట్లు) డిస్ప్లే డ్రైవర్‌చిప్‌లను ఉత్పత్తి చేయగల సామర్థ్యంతో ఉంటుంది. 2027 నాటికి ఉత్పత్తి ప్రారంభం కావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

## ● కీలక స్థానం

మొత్తానికి భారతదేశం సెమీకండక్టర్ల తయారీ రంగాన్ని ఒక వ్యూహాత్మక జాతీయ ప్రాధాన్యతగా గుర్తించి, ఈ రంగంలో ప్రపంచ కేంద్రంగా అవతరించడానికి దృఢ సంకల్పంతో ముందుకు సాగుతోంది. 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యంలో భాగంగా, ఎలక్ట్రానిక్స్ సరఫరా గొలుసులో కీలకమైన ఈ చిప్‌ల కోసం తైవాన్, చైనా వంటి కొన్ని దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించడం దీని ముఖ్య ఉద్దేశ్యం. సాంకేతికంగా, దేశీయంగా సెమీకండక్టర్ల తయారీ (ఫ్యాబ్రికేషన్) వ్యవస్థను నెలకొల్పడం ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , 5 జీ, ఎలక్ట్రిక్ వాహనాలు, రక్షణ, ఏరోస్పేస్ వంటి కీలక రంగాలలో ఆవిష్కరణలను ప్రోత్సహించి, జాతీయ భద్రతను బలోపేతం చేసుకోవచ్చు. ఆర్థికంగా, ఈ రంగం భారీ విదేశీ పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా, లక్షలాది అధిక-నైపుణ్యం గల ఉద్యోగాలను సృష్టిస్తుంది. ఎలక్ట్రానిక్స్ దిగుమతులపై వెచ్చిస్తున్న బిలియన్ల డాలర్లను ఆదా చేస్తుంది. ఈ రంగంలో భారతదేశం తన స్థానాన్ని పదిలపరుచుకుంటే, అంతర్జాతీయంగా దాని ప్రతిష్ట ఇనుమడిస్తుంది. ప్రపంచ సరఫరా గొలుసులో ఒక నమ్మకమైన, కీలక భాగస్వామిగా అవతరిస్తుంది. తద్వారా భారత్ కేవలం సాఫ్ట్‌వేర్ సేవలకే పరిమితం కాకుండా, ప్రపంచానికి అవసరమైన హార్డ్‌వేర్‌ను తయారుచేసే ఒకశక్తివంతమైన డీప్-టెక్ తయారీ కేంద్రంగా గుర్తింపు పొందుతుంది. ఇది అంతర్జాతీయ వాణిజ్యంలోనూ, భౌగోళిక రాజకీయాల్లోనూ భారత స్థానాన్ని గణనీయంగా బలపరిచి, ప్రపంచ వేదికపై మరింత పలుకుబడిని ఇస్తుంది.



# దేశ భద్రతలో గణనీయమైన పురోగతి





శ్రీ శివప్రకాష్‌జీ,
భాజపా జాతీయ
సంయుక్త ప్రధాన
కార్యదర్శి.

పదకొండేళ్ల ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో భారత్ అత్యుత్తమ పురోగతిని సాధించింది. అభివృద్ధి, జాతీయభద్రత, అంతర్జాతీయ ఖ్యాతి, డిజిటల్ సౌకర్యాలు, గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ రంగ ప్రోత్సాహం, సామాజిక సంక్షేమ పథకాల అమలు వంటి అన్ని రంగాలలో చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ముందుకుసాగింది. ప్రత్యేకించి పేదల అభివృద్ధికి జనధన్ ఖాతాలు, ఉజ్వలా యోజన, గృహ నిర్మాణ పథకాలు, టాయిలెట్ నిర్మాణం వంటి కార్యక్రమాలు వాస్తవిక మార్పు తీసుకువచ్చాయి. పేదరికం నిర్మూలన, మౌలిక సదుపాయాల అభివృద్ధి, జాతీయ భద్రత, ఆర్థిక ప్రగతి, సాంస్కృతిక పునరుజ్జీవనం, భారతదేశం యొక్క పెరుగుతున్న ప్రపంచ ప్రతిష్ఠ వంటి అనేక రంగాలలో సాధించిన చారిత్రక విజయాలు ప్రగతికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. ప్రపంచ వేదికలపై భారత్ గౌరవాన్ని పెంచిన నాయకుడిగా మోదీ నిలిచారు. "సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్" సూత్రంతో దేశాన్ని సుశక్తమైన భారత్‌గా తీర్చిదిద్దడంలో ఆయన పాత్ర అనన్యసామాన్యం. ఈ సందర్భంగా భాజపా 'సంకల్ప్ సే సిద్ధి అభియాన్' నిర్వహిస్తూ మోడీ ప్రభుత్వ విజయాలను ప్రజలకు దగ్గర చేస్తోంది.

1964లో పాట్నాలో జరిగిన భారతీయ జనసంఘ్ సమావేశంలో, భారతదేశం అణు బాంబును అభివృద్ధి చేయడానికి అన్ని ప్రయత్నాలు చేయాలని కోరుతూ ఒక తీర్మానం ఆమోదించారు. "సూత్రాలు, విధానాలు" అనే పత్రం కూడా భారతదేశం అణ్వస్త్రాలను కలిగి ఉండవలసిన అవసరాన్ని నొక్కి చెప్పింది. తీర్మానాన్ని ప్రవేశపెడుతూ, భారతీయ సంప్రదాయంలో పూజించే దేవతలు, దేవతలందరూ ధర్మాన్ని సమర్థించడానికి ఆయుధాలతో చిత్రీకరించబడ్డారని గమనించబడింది. కాబట్టి, మా భారతికి కూడా అణ్వస్త్రాలు ఉండాలని వాదించారు. ఈ దృష్టికి అనుగుణంగా, శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలోని ఎన్‌డియే ప్రభుత్వం 1998 లో పోఖ్రాన్ అణు పరీక్షలను నిర్వహించడం ద్వారా భారతదేశ ప్రపంచ ప్రతిష్ఠను పెంచింది. 2014లో ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత, ప్రభుత్వం భారతదేశ జాతీయ ప్రయోజనాలను కాపాడటానికి నిర్ణయాత్మక, భద్రత విధానాన్ని అవలంబించింది.

ఉగ్రవాదులపట్ల కఠిన వైఖరి అవలంబిస్తూ మోడీ ప్రభుత్వం సాయుధ దళాలు, భద్రతా ఏజెన్సీలకు ఎక్కువ కార్యాచరణ స్వేచ్ఛను ఇచ్చింది. ఇంకా ఉగ్రవాదాన్ని మరింత సమర్థవంతంగా ఎదుర్కోవడానికి వారికి ఆధునిక పరికరాలను అందించింది.

భారతదేశ రక్షణ బడ్జెట్ గణనీయంగా పెరిగింది. 2013-14లో రూ.2.53 లక్షల కోట్ల నుండి 2025-26కి రూ. 6.81 లక్షల కోట్లకు చేరింది. ఇది మూడు రెట్లు కంటే ఎక్కువ. 2015 కాగ్ నివేదిక ప్రకారం, భారత సైన్యానికి అప్పుడు 20 రోజులకు మాత్రమే సరిపడా మందుగుండు నిల్వలు ఉన్నాయి. నేడు, పరిస్థితి చాలా మెరుగుపడింది. వ్యక్తిగత సైనికుల స్థాయిలో, సైనికులు ఇప్పుడు స్వదేశీంగా తయారు చేయబడిన, అధిక-నాణ్యత బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు, అధునాతన హెల్మెట్లు, కొత్త యుద్ధ దుస్తులు, నైట్ విజన్ పరికరాలు, థర్మల్ ఇమేజర్‌లతో సురక్షితంగా, మరింత సమర్థవంతంగా పని చేయడానికి సన్నద్ధమయ్యారు. మోడీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, త్రి-సేవా సమన్వయాన్ని మెరుగుపరచడానికి చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్‌ను నియమించాలనే చారిత్రక నిర్ణయం తీసుకున్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఈ నిర్ణయం యొక్క ప్రాముఖ్యత స్పష్టంగా కనిపించింది.

అక్కడ సాయుధ దళాల మూడుశాఖలు సజావుగా సమన్వయం చేసుకున్నాయి. ఆయుధాల సేకరణకు సంబంధించిన దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న నిర్ణయాలు కూడా వేగవంతమైన వేగంతో పరిష్కరించారు. ఫ్రాన్స్ నుండి రఫెల్ యుద్ధ విమానాల కొనుగోలు ఇందులో ప్రధానమైనది. ఈ నిర్ణయం కారణంగా భారత సైన్యం ఇప్పుడు ప్రపంచంలోని అత్యుత్తమ సైన్యాలలో ఒకటిగా పరిగణించబడుతోంది. మన దళాలు ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్, సుఖోయ్-30 యుద్ధ విమానాలు, ఇజ్రాయెల్ డ్రోన్లు, హ్యామర్ క్షిపణులు, చినూక్ హెవీ-లిఫ్ట్ హెలికాప్టర్లు, ఎల్‌సిహెచ్ ప్రచండ్ (లైట్ కాంబాట్ హెలికాప్టర్), పూర్తిగా స్వదేశీ తేజస్ యుద్ధ

విమానం, పినాకా మల్టీ-బారెల్ రాకెట్ లాంచర్, వరుణాస్త్ర అనే అధునాతన యాంటీ-సబ్మెరైన్ టార్పెడో వంటి అధునాతన వ్యవస్థలతో సన్నద్ధమయ్యాయి. ఆపరేషన్ సిందూర్ సమయంలో, భారతదేశం నిర్దేశిత లక్ష్యాలను విజయవంతంగా ఛేదించి, శత్రు డ్రోన్లు, క్షిపణులను అడ్డుకోవడం ద్వారా తన మెరుగైన సామర్థ్యాలను ప్రదర్శించింది. ఇది మన సాయుధ దళాల పెరుగుతున్న బలం, సంసిద్ధతకు నిదర్శనం.

భారతదేశం విదేశాల నుండి అధునాతన ఆయుధాలను పొందడమే కాకుండా, రక్షణ ఉత్పత్తిలో స్వావలంబన (ఆత్మనిర్భరత) మంత్రాన్ని కూడా స్వీకరించింది. నేడు, మనం దేశంలోనే విస్తృత శ్రేణి ఆధునిక, అధునాతన స్వదేశీ ఆయుధాలను తయారు చేస్తున్నాము.

ముఖ్యమైన విజయాలలో స్వదేశీ విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్ నిర్మాణం, ఆకాష్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ అభివృద్ధి, ఇంకా లక్నోలోని డిఆర్‌డిఓ ద్వారా రుస్తోమ్ యుఏవి డ్రోన్ల ఉత్పత్తి ఉన్నాయి. దేశీయ సామర్థ్యంతో అంతర్జాతీయ సహకారానికి ఒక మైలురాయికి ఉదాహరణ భారతదేశం రష్యా భాగస్వామ్యంతో బ్రహ్మోస్ సూపర్సోనిక్ క్రూయిజ్ క్షిపణిని సహ-ఉత్పత్తి చేస్తోంది. అదనంగా, టాటా-డాసాల్ట్ హైదరాబాద్‌లో రఫెల్ యుద్ధ విమానం యొక్క కీలక భాగాలను తయారు చేయనుంది. ఈ ప్రయత్నాల ఫలితంగా, గత 10 సంవత్సరాలలో రక్షణ ఉత్పత్తి అద్భుతంగా 174% పెరిగింది. 2014-15లో రూ. 46,529 కోట్ల నుండి 2023-24 లో రూ. 1,27,265 కోట్లకు పెరిగింది.

రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ జీ - 2021 నవంబర్ 17న ("రాష్ట్ర రక్షా సమర్పణ్ పర్వ్", ఝాన్సీ) ఇలా ప్రసంగించారు. "భారతదేశం ఇతర దేశాలపై ఆధారపడి తన వ్యూహాత్మక, భద్రతా అవసరాలను తీర్చుకోలేదు. ప్రభుత్వం 'ఆత్మనిర్భర్ భారత్' వైపు నిరంతరం కృషి చేస్తోంది."రక్షణరంగంలో స్వావలంబన విధానం కారణంగా, భారతదేశం రక్షణ పరికరాల కొనుగోలుదారు ) నుండి విక్రేతగా మారింది. 2004



నుండి 2014 మధ్య, భారతదేశం 4,312 కోట్ల విలువైన రక్షణ వస్తువులను ఎగుమతి చేయగా, 2014 నుండి 2024 వరకు, రూ. 88,319 కోట్లకు పెరిగింది. విశేషమేమిటంటే, కేవలం ఒక సంవత్సరంలో (2024-25) లో భారతదేశం రూ. 23,622 కోట్ల విలువైన రక్షణ వస్తువులను ఎగుమతి చేసింది. రక్షణ దిగుమతులను 21% తగ్గించడం ద్వారా, ప్రభుత్వం గత 11 సంవత్సరాలలో రక్షణ ఎగుమతులను 34% విజయవంతంగా పెంచింది. నేడు, భారతదేశం ప్రపంచంలోని 80 కంటే ఎక్కువ దేశాలకు రక్షణ ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది. భారతీయ ఆయుధాలకు పెరుగుతున్న ప్రపంచ డిమాండ్ - ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ సమయంలో స్వదేశీ వ్యవస్థల విజయవంతమైన విస్తరణ తర్వాత భారతదేశ రక్షణ తయారీ సామర్థ్యాలపై పెరుగుతున్న విశ్వాసానికి బలమైన సూచిక.

నక్సల్ రహిత దేశంగా మార్చాలనే మోడీ ప్రభుత్వ దృఢ సంకల్పం పరిపాలనపై ప్రజల విశ్వాసాన్ని గణనీయంగా పెంచింది. నక్సల్ హింస ప్రభావం బాగా తగ్గింది. ఇంకా అలాంటి కార్యకలాపాలలో పాల్గొన్నవారు ఇప్పుడు వారి చివరి రోజులను ఎదుర్కొంటున్నారు. 2014లో, మొత్తం 126 జిల్లాలు నక్సల్ తీవ్రవాదంతో ప్రభావితమయ్యాయి. 2025 నాటికి, ఆ సంఖ్య కేవలం 6 జిల్లాలకు తగ్గింది. చాలా మంది ప్రముఖ, మోస్ట్ వాంటెడ్ నక్సల్ నాయకులు ఎన్‌కౌంటర్లలో మరణించారు. ఇది ఉద్యమానికి పెద్దదెబ్బ. నిరంతర ప్రయత్నాలు, అచంచలమైన రాజకీయ సంకల్పంతో, నక్సలిజం లేని సమాజంగా భారతదేశం మారుతోంది.

వలస, బానిసత్వ మనస్తత్వం నుండి విముక్తికి ఒక శక్తివంతమైన ఉదాహరణను ప్రదర్శిస్తూ, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ 2022 సెప్టెంబర్ 2న కొచ్చిలో భారత నావికాదళానికి కొత్త జెండాను ఆవిష్కరించారు. కొత్తగా రూపొందించిన జెండా వలస కాలపు సెయింట్ జార్జ్ క్రాస్‌ను ఛత్రపతి శివాజీ మహారాజ్ యొక్క రాజముద్రచే ప్రేరణ పొందిన అష్టభుజి చిహ్నంతో భర్తీ చేసింది. ఈకొత్త చిహ్నంలో అశోక స్తంభం, ఒక లంగరు, ఇంకా నావికాదళ నినాదం 'శం నో వరుణః' - భారతదేశ గొప్ప సముద్ర వారసత్వం, జాతీయ గౌరవానికి చిహ్నం.

న్యూ ఇండియా యొక్క సంకల్పం స్పష్టంగా ఉంది. మనం ఉగ్రవాదాన్ని నిర్మూలించడం గురించి కేవలం మాట్లాడటం లేదు. సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్, ఇంకా ఇటీవల ఆపరేషన్ సిందూర్ ద్వారా ఆచరించి చూపిస్తున్నాం. మాజీ సైనికుల సంక్షేమ పథకాలు, అగ్నివీర్ యోజన ప్రారంభం, విజయదశమి నాడు రఫెల్ జెట్ల పూజ, దీపావళి సమయంలో సైనికులతో ప్రధానమంత్రి

గడపం, ఇంకా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఫార్వర్డ్ మిలటరీ పోస్టుల సందర్శనలు వంటి చర్యలు సురక్షితమైన, స్వావలంబన గల భారతదేశం కోసం చేసే కార్యక్రమాలే. ఇంకా, ఆపరేషన్ సిందూర్ తర్వాత పంపిన అఖిల పక్ష ప్రతినిధి బృందం ఒక ప్రశంసనీయమైన దౌత్య ప్రయత్నంగా నిలుస్తుంది, ఇది ప్రపంచ వేదికపై జాతీయ ఐక్యతను ప్రదర్శించింది. ఇది పాకిస్తాన్ యొక్క ఉగ్రవాద అజెండాను సమర్థవంతంగా బహిర్గతం చేసింది. ఇంకా ఉగ్రవాదంపై భారతదేశ నిర్ణయాన్ని అంతర్జాతీయ సమాజం ముందు శక్తివంతంగా వ్యక్తపరిచింది. భారతదేశ భద్రతను బలోపేతం చేయడానికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ చేసిన ఈ ప్రయత్నాలు పౌరులలో గాఢమైన విశ్వాసాన్ని నింపాయి. ఆయన నాయకత్వంలో, దేశం సురక్షితంగా ఉంది. ఉగ్రవాదంపై

# ఉగ్రవాదంపై ఉక్కుపాదం



ఉగ్రవాదం మానవాళికి ఒక శాపంగా పరిణమించింది. ఇది విప్లవం, బలిదానం, హింస గురించి ఒక కాల్పనిక, తప్పుదారి పట్టించే భావనలపై వృద్ధి చెందుతుంది. "ఒక వ్యక్తికి ఉగ్రవాదిగా అనిపించేవారు మరొక వ్యక్తికి స్వాతంత్ర్య సమర యోధుడు" అనే వాదన ప్రమాదకరమైన తప్పుడు వాదన. ఎందుకంటే నిజమైన స్వేచ్ఛను భయం, రక్తపాతంపై ఎన్నటికీ నిర్మించలేం. ఉగ్రవాదానికి ఇంధనం భయం. అయినప్పటికీ భయాన్ని వ్యాప్తి చేయడంలో కూడా వారు నిరాశావాద భావనను కలిగించడంలో విఫలమయ్యారు. ఇందుకు భారత్ నిదర్శనం. అది 26/11 లేదా 2001 పార్లమెంటుదాడి లేదా ఇటీవలి పహల్గాం దాడి కావచ్చు, భారతదేశం మునుపటి కంటే ఉన్నతంగా, బలంగా, మరింత దృఢంగా ఉంది.

ఈ విపత్తును శాశ్వతంగా నిర్మూలించడానికి శాంతికాముక దేశాలన్నీ ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉంది. ఇది ఎలా చేయవచ్చో భారత్ చూపించింది. దశాబ్దాలుగా పాకిస్తాన్ నుంచి పుట్టుకొచ్చిన సీమాంతర ఉగ్రవాదానికి బలైపోతున్నాం. ఇటీవలి పహల్గాం దాడి భారత ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి క్రూరమైన విఫల ప్రయత్నం. ఉగ్రవాదులు పర్యాటకులను చంపే ముందు వారి మతంగురించి ఆరా తీసిన తీరు ఇందుకు నిదర్శనం. వివిధ మతాలకు చెందిన వివిధ మత ప్రదేశాలపై దాడులు చేయడానికి పాకిస్తాన్ డ్రోన్లను, ఫిరంగులను ఉపయోగించినప్పుడు కూడా పాకిస్తాన్ భారతఐక్యతను దెబ్బ తీసే ఇటువంటి ప్రయత్నమే చేసింది. ఇలాంటి నీచమైన చర్యలను ఏ మతమూ అనుమతించదు. ఉగ్రవాదులు తమ అనాగరికతను సమర్థించుకోవడానికి వ్యూహాత్మకంగా మతాన్ని ప్రయోగిస్తారు. మతాన్ని దుర్వినియోగంచేయడం యాదృచ్ఛికం లేదా అప్పటికప్పుడు జరిగేదికాదు. దౌర్జన్యాలకు తప్పుడు చట్టబద్ధత కల్పించడానికి జాగ్రత్తగా రూపొందించిన వ్యూహం ఇది.

ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించరాదన్న (జీరో టాలరెన్స్) విధానం తమదని భారత్ స్పష్టం చేసింది. చర్చలు, ఉగ్రవాదం కలిసి సాగలేవు. పాకిస్థాన్‌తో భవిష్యత్తులో జరిగే చర్చలన్నీ ఉగ్రవాదం, పాక్ ఆక్రమిత కశ్మీర్‌పైనే కేంద్రీకృతమవుతాయి. పాక్ కు చిత్తశుద్ధి ఉంటే సాక్షాత్తూ ఐక్యరాజ సమితి ఉగ్రవాదులుగా ప్రకటించిన హాఫీజ్ సయీద్, మసూద్ అజహర్ వంటి వారిని అప్పగించాలి. దీర్ఘకాలిక దార్శనికత, వ్యూహం కోసం అన్వేషిస్తూనే ఉగ్రవాద చర్యలపై చాలాకాలంగా స్పందిస్తున్నాం. మన సాయుధ దళాలను ఇంతకుముందు రక్షణాత్మక చర్యలో పాల్గొనడానికి మాత్రమే అనుమతించారు. లక్షిత దాడులు (సర్జికల్ స్ట్రైక్స్) (2016), బాలాకోట్ దాడులు (2019), ఇప్పుడు ఆపరేషన్ సింధూర్ తో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదుల పట్ల భారత్ వైఖరి, విధానాల్లో మౌలికమైన మార్పు వచ్చింది. టెర్రరిస్టులు ఎక్కడున్నా వారిని నిర్మూలించాలన్నది ఇప్పుడు మా విధానం. ఏ ఉగ్రవాద చర్యనైనా ఇప్పుడు యుద్ధ చర్యగా పరిగణిస్తాం. భారత్ పై ఉగ్రదాడి జరిగితే ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వానికి, ఉగ్రవాదులకు మధ్య వ్యత్యాసం లేకుండా ధీటైన సమాధానం చెబుతాం. పాక్



**రాజ్ నాథ్ సింగ్,**
**కేంద్ర రక్షణ మంత్రి**

తన గడ్డపై నుంచి కార్యకలాపాలు సాగిస్తున్న ఉగ్రవాదులను కట్టడి చేయలేకపోతే మూల్యం చెల్లించుకోక తప్పదు.

ఉగ్రవాదులకు నిధులను అరికట్టడంపై న్యూఢిల్లీలో జరిగిన 3వ 'నో మనీ ఫర్ టెర్రర్' మంత్రుల సదస్సులో ప్రధాని నరేంద్రమోడీ స్పష్టంగా చెప్పారు: "ఒక దాడి జరిగినా, ఒక్క ప్రాణం పోయినా కూడా చాలా ఎక్కువ అని మేం భావిస్తున్నాం. కాబట్టి ఉగ్రవాదాన్ని రూపుమాపేవరకు విశ్రమించబోం." ఆపరేషన్ సింధూర్‌తో భారత ప్రభుత్వం, సాయుధ బలగాలు ఉగ్రవాద నిర్మూలనకు కట్టుబడి ఉన్నామని యావత్ ప్రపంచానికి చాటి చెప్పాయి. ఉగ్రవాదులపై సైనిక చర్య అవసరమని మనకు తెలుసు, కానీ అది ఒక్కటే సరిపోదు. ఉగ్రవాద మౌలిక సదుపాయాలను సమూలంగా నాశనం చేయాల్సిన అవసరం ఉంది. పాక్ టెర్రరిజాన్ని ఆయుధంగా వాడుకుంటున్నందున దౌత్యపరంగా, ఆర్థికంగా పాక్ ను భారత్

విజయవంతంగా ఏకాకిని చేయగలిగింది. సీమాంతర ఉగ్రవాదానికి పాకిస్తాన్ తన మద్దతు ను ఉపసంహరించుకునే వరకు సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తున్నాం. కోటీ 60 లక్షల హెక్టార్ల వ్యవసాయ భూమిలో 80 శాతం, దేశం మొత్తం నీటి వినియోగంలో 93 శాతం సింధు నదీ వ్యవస్థపై ఆధారపడిన పాకిస్తాన్‌డీకు ఈ నిర్ణయం తీవ్రమైన చిక్కులను కలిగిస్తుంది. 23.7 కోట్ల మంది ప్రజలకు సింధు జలాలే ఆధారం. పాకిస్తాన్ జీడీపీలో నాలుగింట ఒక వంతు ఈ జలాల వల్లనే లభిస్తుంది.

ఉగ్రవాదం కేవలం భారతీయ సమస్య మాత్రమే కాదు. ఇది ప్రపంచ సమస్య. ఉగ్రవాద వ్యవస్థల ను సమర్థంగా నిర్మూలించాలంటే చిన్నచిన్న ప్రయత్నాలతో సరిపుచ్చక ముందుకు సాగాలి. ఇందులో ఐదు కీలక చర్యలు ఉన్నాయి. ముందు గా 'టెర్రరిజం' అనే పదాన్ని నిర్వచించండి. ఉగ్ర వాదం అంటే ఏమిటి అనే దానిపై ఇంకా ఏకాభి ప్రాయం లేదు. పదబంధ చర్చలు ఉగ్రవాదంపై పోరు పరిధిని కుదించకూడదుబీ ఉగ్రవాద చర్య లపై దర్యాప్తు చేయడానికి లేదా ప్రాసిక్యూట్ చేయడానికి, విదేశాలలోని ఉగ్రవాదులను అప్ప గించేలా చూడటానికి మనకు విస్తృత ఆమోదం పొందిన నిర్వచనం అవసరం.

రెండోది, ఉగ్రవాద సంస్థలనే కాకుండా టెర్రరి జాన్ని ప్రోత్సహిస్తున్న దేశాల ఆర్థిక వ్యవస్థను స్తంభింపజేయాలి. ఉపశమన ప్యాకేజీలను దుర్వి నియోగం చేసిన చరిత్ర పాకిస్తాన్‌కు ఉందని, సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడానికి రుణ నిధులను ఉపయోగిస్తుందని బహుళజాతి సంస్థలు, రుణాలిచ్చే దేశాలు గుర్తించాలి. అందు వల్ల పాకిస్తాన్‌ను మళ్లీ ఎఫ్ఏటీఎఫ్ (ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ ) గ్రే లిస్ట్ లో పెట్టాల్సిన అవసరం ఉంది. (ఈ జాబితాలో ఉన్న దేశాలకు రుణాలు ఇవ్వడంపై ఆంక్షలు ఉంటాయి). ఇస్లామాబాద్ తన ఉగ్రవాద కార్యకలాపాలను నిలువరించేంత వరకు అన్ని నిధులను నిలిపివేయాల్సిన అవసరం ఉంది.





మూడవది, చాలాకాలంగా తెలిసిన, కానీ మరింత స్పష్టంగా కనిపించే విషయం ఏమిటంటే, పాకిస్తాన్లో ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు ఒకే నాణేనికి రెండు వైపులు. ఇటీవల ఉగ్రవాదులకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించడం, యూనిఫాం ధరించిన సైనికాధికారులు హాజరుకావడం ఇదేతొలిసారి. పాకిస్తాన్‌లో అణ్వాయుధాలు ప్రభుత్వేతర శక్తుల చేతుల్లోకి చేరే ప్రమాదం ఉంది. అంతర్జాతీయ సమాజం ఈ పెను ప్రమాదాన్ని గుర్తించాలి. పాకిస్తాన్ అణ్వాయుధాలను అంతర్జాతీయ అణుశక్తి సంస్థ పర్యవేక్షణలో ఉంచాలి

నాలుగవది, తమ పొరుగు దేశాలను అస్థిరపరచడానికి అనుబంధ సంస్థలను ఉపయోగించే దేశాల బండారాన్ని బయటపెట్టాల్సిన అవసరం ఉంది. ఉగ్రవాద చర్యలకు ప్రతిస్పందనల పరిధి, తీవ్రత అవి ఎక్కడ జరుగుతాయి లేదా బాధితుల జాతీయతపై ఆధారపడిఉండవు. సౌలభ్యం లేదా ప్రయోజనాల ఆధారంగా ఏ ఉగ్రవాద చర్యలను ఖండించాలో దేశాలు ఎంచుకున్నప్పుడు, అది సమష్టి ప్రతిస్పందనను బలహీనపరుస్తుంది , నేరస్థులకు ధైర్యాన్ని ఇస్తుంది.

ఐదవది, పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలు వాటి అంతర్జాతీయ పరిధి, అధునాతన చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా ప్రభావాలను కలిగి ఉన్నాయి. అందుకే ఈ ముప్పును ఎదుర్కోవడానికి అంతర్జాతీయ సమన్వయం చాలా అవసరం. అంతర్జాతీయ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సమగ్ర ఒప్పందంపై అన్ని దేశాలు ఏకతాటిపైకి వచ్చి సంతకాలు చేయాల్సిన సమయం ఆసన్నమైంది.

9/11 దాడుల అనంతరం నాటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభలో మాట్లాడుతూ ఉగ్రవాదానికి సైద్ధాంతిక, రాజకీయ, మతపరమైన సమర్థనలను గట్టిగా తిప్పికొట్టాలని అన్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్‌ను ఉటంకిస్తూ, “ఇక నుంచి ప్రతి దేశం తన సొంత భద్రత గురించి పడే ఆందోళనను మొత్తం ప్రపంచ సంక్షేమానికి విస్తరించాలి,” అని ఆయన అన్నారు. ఉగ్రవాదాన్ని అన్నివిధాలుగా నిర్మూలించాలన్న విషయంలో భారత్ దృఢంగా ఉంది. శాంతికాముక దేశాలన్నీ మాతో చేరాలని కోరుతున్నాం.

# ప్రకృతిని, ఆరోగ్యాన్ని కాపాడే మార్గం యోగా


29 జూన్ 'మన్ కీ బాత్' కార్యక్రమం

ఈసారి కూడా జూన్ 21వ తేదీన, మనదేశంతో పాటు ప్రపంచం నలుమూలల నుండి కోట్లాది మంది అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. పదేళ్లకిందట ప్రారంభమైన యోగా ప్రభావం ఏడాదికేడాదికి పెరుగుతుంది. ఎక్కువ మంది ప్రజలు తమదైనందిన జీవితంలో యోగాను అవలంబిస్తున్నారు. ఈసారి యోగా దినోత్సవం ఎంతో ఆకర్షణీయంగా మారింది. విశాఖపట్న సముద్ర తీరంలో మూడు లక్షలమంది కలిసి యోగాచేశారు. మరో అద్భుతమైన దృశ్యం కూడా విశాఖపట్నం నుండే వచ్చింది. రెండు వేలకు పైగా గిరిజన విద్యార్థులు 108 నిమిషాల పాటు 108 సూర్య నమస్కారాలు చేశారు. క్రమశిక్షణ, అంకితభావం ఉంటేనే ఇది చేయగలరు. మన నావికాదళ నౌకల్లో కూడా గొప్ప యోగా ప్రదర్శన కనిపించింది. తెలంగాణలో మూడు వేల మంది దివ్యాంగులు కలిసి యోగా శిబిరంలో పాల్గొన్నారు. సాధికారతకు యోగా ఎలా మాధ్యమం అవుతుందో వారు నిరూపించారు. ఢిల్లీ ప్రజలు యోగాను పరిశుభ్రమైన యమునా సంకల్పంతో అనుసంధానించి, యమునా నది ఒడ్డుకు వెళ్లి యోగా చేశారు. ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన అయిన జమ్మూ కాశ్మీర్‌లోని చీనాబ్ వంతెన వద్ద కూడా ప్రజలు యోగా చేశారు. హిమాలయాల మంచు శిఖరాల్లో ఐటీబీపీ సైనికులు చేసిన యోగా కనిపించింది. సాహసం, సాధన కలిసి సాగాయి. గుజరాత్ ప్రజలు కూడా కొత్త చరిత్రను సృష్టించారు. వడ్‌నగర్‌లో 2121 మంది కలిసి భుజంగాసనం వేసి కొత్తరికార్డు సృష్టించారు. న్యూయార్క్, లండన్, టోక్యో, పారిస్ మొదలైన ప్రపంచంలోని ప్రతి పెద్దనగరం నుండి యోగాచిత్రాలు వచ్చాయి. ప్రతిచిత్రంలో ఒకవిషయం ప్రత్యేకంగా ఉంది. శాంతి, స్థిరత్వం, సమతుల్యత ఆ చిత్రాల్లో అంతర్భాగంగా ఉన్నాయి. ఈసారి థీమ్ కూడా చాలా ప్రత్యేకమైంది. యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్.. అంటే 'ఒక భూమి – ఒక ఆరోగ్యం'. ఇది కేవలం నినాదం కాదు. ఇది 'వసుధైవ కుటుంబకం' అని మనల్ని అనుభూతి చెందించే దిశ. ఈసంవత్సరం యోగా దినోత్సవ గొప్పతనం ఖచ్చితంగా ఎక్కువ మందిని యోగాను స్వీకరించడానికి ప్రేరేపిస్తుందని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను.

## తీర్థయాత్రలు - సేవాభావం

తీర్థయాత్రల ప్రాముఖ్యతను వివరిస్తూ, అవి కేవలం దైవ దర్శనానికే కాకుండా సేవాభావానికి కూడా ప్రతీకలని ప్రధాని అన్నారు. యాత్రికులకు సేవచేసేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అన్నదానం, వైద్య శిబిరాలు, వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయడం మన సంస్కృతిలో భాగమని కొనియాడారు. చాలా కాలం తర్వాత కైలాస మానస సరోవర్‌యాత్ర తిరిగి ప్రారంభం కావడం, త్వరలో అమర్‌నాథ్ యాత్ర మొదలవుతుండటం, దేశవ్యాప్తంగా జరిగే జగన్నాథ రథయాత్రలు 'ఏక్ భారత్–శ్రేష్ఠ భారత్' స్ఫూర్తిని నింపుతాయని ఆయన అన్నారు.

## దేశ విజయాలు

ప్రపంచ ఆరోగ్య సంస్థ, అంతర్జాతీయ కార్మిక సంస్థ ప్రశంసించిన రెండు ముఖ్యమైన విజయాలను ప్రధాని పంచుకున్నారు. కంటిచూపును దెబ్బతీసే ట్రాకోమా వ్యాధిని భారతదేశం పూర్తిగా నిర్మూలించిందని WHO ప్రకటించడం గర్వ కారణమని అన్నారు. 'స్వచ్ఛ భారత్ అభియాన్', 'జల్ జీవన్ మిషన్' వంటి కార్యక్రమాలు ఈ విజయంలో కీలకపాత్ర పోషించాయి. అంతర్జాతీయ కార్మిక సంస్థ నివేదిక ప్రకారం, నేడు దేశ జనాభాలో 64% కంటే ఎక్కువ మంది, అంటే దాదాపు 95 కోట్ల మంది ప్రజలు ఏదో ఒక సామాజిక భద్రతా పథకం కింద ప్రయోజనం పొందుతున్నారని, ఇది సామాజిక న్యాయానికి నిదర్శనమని అన్నారు.

## అత్యవసర పరిస్థితి చీకటి అధ్యాయం

దేశంలో అత్యవసరపరిస్థితి విధించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, దానిని 'సంవిధాన్ హత్యా దివస్' (రాజ్యాంగ హత్య దినోత్సవం)గా గుర్తుచేసుకున్నారు. ఆనాడు ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాసి, లక్షలాది మందిని అన్యాయంగా జైళ్లలో పెట్టారని, న్యాయవ్యవస్థను నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ప్రధానులు మొరార్జీ దేశాయ్, అటల్ బిహారీ వాజ్‌పేయిల మాటలను ఉటంకిస్తూ, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడిన వారిని స్మరించుకోవాలని, రాజ్యాంగాన్ని కాపాడుకోడానికి ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## బోడోలాండ్ పరివర్తన

ఒకప్పుడు ఘర్షణలకు నిలయంగా ఉన్న అస్సాంలోని బోడోలాండ్, నేడు ఫుట్‌బాల్ క్రీడ ద్వారా శాంతికి, అభివృద్ధికి చిరునామాగా మారిందని ప్రధాని ప్రశంసించారు. వేలాది జట్లు, లక్షలాది

యువతీయువకులు క్రీడల్లో పాల్గొనడం గొప్ప మార్పునకు సంకేతమని అన్నారు. 3,700 కంటే ఎక్కువ జట్లు ఇందులో పాల్గొంటున్నాయి. దాదాపు 70,000 మంది క్రీడాకారులు, పెద్ద సంఖ్యలో మన ఆడపిల్లలు ఇందులో భాగస్వాములవుతున్నారు. ఈ గణాంకాలు బోడోలాండ్‌లో భారీ మార్పు సందేశాన్ని ఇస్తున్నాయి. బోడోలాండ్ ఇప్పుడు దేశ క్రీడా పటంలో తన ప్రకాశాన్ని పెంచుకుంటోందని అన్నారు. అదేవిధంగా, మహిళల నేతృత్వంలోని అభివృద్ధి గురించి మాట్లాడుతూ, తెలంగాణ భద్రాచలం మహిళలు 'భద్రాద్రి మిల్లెట్ మ్యాజిక్' పేరుతో చిరుధాన్యాల బిస్కెట్లు తయారుచేసి లండన్ వరకు ఎగుమతి చేస్తున్నారని, కర్ణాటకలోని కలబుర్గి మహిళలు జొన్న రొట్టెలను ఒకబ్రాండ్‌గా మార్చారని, మధ్యప్రదేశ్‌కు చెందిన సుమా ఉయికే స్వయం సహాయక బృందం ద్వారా ఎదిగి ఎందరికో ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.

## సాంస్కృతిక వారసత్వం

మేఘాలయకు చెందిన ప్రత్యేకమైన 'ఎరి సిల్క్'కు జీ.ఐ. ట్యాగ్ లభించడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. పట్టు పురుగులను చంపకుండా తయారు చేసే ఈ 'అహింసా పట్టు'ను ప్రోత్సహించాలని కోరారు. అలాగే, బుద్ధుని పవిత్ర అవశేషాలను వియత్నాంలో ప్రదర్శనకు ఉంచినప్పుడు, అక్కడి కోట్లాది మంది ప్రజలు చూపిన భక్తి, శ్రద్ధలు రెండు దేశాల మధ్య ఉన్న సాంస్కృతిక బంధానికి నిదర్శనమని అన్నారు.

## బుద్ధుని పవిత్ర అవశేషాలు



బుద్ధుని ఈ పవిత్ర అవశేషాలను మొదట ఆంధ్ర ప్రదేశ్ పల్నాడు జిల్లాలోని నాగార్జునకొండలో కనుగొన్నారు. ఈ ప్రదేశానికి బౌద్ధమతంతో గాఢమైన సంబంధం ఉంది. ఒకప్పుడు శ్రీలంక, చైనా దేశాలతో సహా సుదూ ర ప్రాంతాల నుండి ప్రజలు ఈ ప్రదేశానికి వచ్చేవారని చెప్పారు. గత నెలలో బుద్ధుని పవిత్ర అవశేషాలను భారతదేశం నుండి వియత్నాంకు తీసుకెళ్లారు. అక్కడ 9 వేర్వేరు ప్రదేశాలలో వాటిని ప్రజల సందర్శన కోసం ఉంచారు. భార తదేశం చూపిన ఈ చొరవ ఒక విధంగా వియ త్నాంకు జాతీయ పండుగగా మారింది. సుమా రు 10 కోట్ల జనాభా ఉన్న వియత్నాంలో ఒకటి న్నర కోట్లకు పైగా ప్రజలు బుద్ధుని పవిత్ర అవ శేషాలను సందర్శించారంటే అది ఎంత పెద్ద పండుగో మీరు ఊహించవచ్చు. బుద్ధ భగవానుడి ఆలోచనలలో దేశాలను, సంస్కృతులను, ప్రజలను కలిపే శక్తి ఉంది. గతంలో బుద్ధ భగవానుడి పవిత్ర అవశేషాలను థాయిలాండ్, మంగోలియాలకు తీసుకెళ్లారు. అక్కడ కూడా అదేభక్తి భావన కనిపించింది. మీ రాష్ట్రంలోని బౌద్ధ ప్రదేశాలను ఖచ్చితంగా సందర్శించాలని నేను మీ అందరినీ కోరుతున్నాను. ఇది ఒక ఆధ్యాత్మిక అనుభవం అవుతుంది.

## పర్యావరణ పరిరక్షణ కోసం

పర్యావరణ పరిరక్షణ కోసం పూణేకు చెందిన రమేశ్ ఖర్మాలే, అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చేస్తున్న కృషిని, మహారాష్ట్రలోని పాటోదా గ్రామం 'కార్బన్ న్యూట్రల్' పంచాయతీగా మారడం అభినందనీయం. పూణేకు చెందిన రమేష్ ఖర్మారే వారాంతపు సెలవల్లో కుటుంబంతో కలసి జున్నర్ కొండలపైకి వెళ్లి అక్కడ పొదలను తొలగించి మట్టిని తవ్వి నీరు నిల్వ ఉండటానికి కందకాలు తవ్వుతారు. వాటిలో విత్తనాలు నాటుతారు. ఇలా ఇప్పటికి 70 కందకాలు తవ్వారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరంలో పర్యావరణం కోసం మరో అందమైన చొరవ కనిపించింది. ఇక్కడ మున్సిపల్ కార్పొరేషన్ 'మిషన్ ఫర్ మిలియన్ ట్రీస్' ఉద్యమాన్ని ప్రారంభించింది. లక్షలాది చెట్లను నాటడం ఈ ఉద్యమ లక్ష్యం.




భాజపా రాష్ట్ర కార్యాలయ ఉద్యోగులతో రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పివిఎన్ మాధవ్, పూర్వ అధ్యక్షులు శ్రీమతి పురందేశ్వరి, రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి శ్రీ మధుకర్‌జీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు

# దేశ చరిత్రలో చీకటి రోజు




ప్రజాస్వామ్యంలో అత్యంత చీకటి అధ్యయనం కాంగ్రెస్ విధించిన ఎమర్జెన్సీ అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఏలూరు డీసీఎంఎస్ కల్యాణ మండపంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ విధించి 50 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా ఆ పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు సీహెచ్ విక్రమ్ కిషోర్ అధ్యక్షతన జిల్లా స్థాయి సెమినార్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి మాట్లాడుతూ 1975లో కాంగ్రెస్ పార్టీ అత్యవసర పరిస్థితి విధించిందని భారత ప్రజాస్వామ్యంలో అత్యంత చీకటి అధ్యాయమన్నారు. ఎమర్జెన్సీ పేరుతో రాజ్యాంగాన్ని తుడిచిపెట్టారు. లక్షలాది మందిని జైళ్లో పెట్టారు. ఇవన్నీ ఒకే కుటుంబాన్ని అధికారంలో ఉంచడానికి మాత్రే చేశారన్నారు. తమ కుర్చీని కాపాడుకోవడానికే ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించారన్నారు. కాంగ్రెస్ నీతిమాలిన విధానాలకు భిన్నంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నింటికన్నా దేశానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో విధ్వంస పాలన నుంచి ప్రజలు విముక్తి పొందారన్నారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వా మ్యాన్ని, రాజ్యాంగాన్ని అపహాస్యం చేసి, పౌరుల ప్రాథమిక హక్కులను అణచివేయటమే లక్ష్యంగా ఆనాడు దేశంలో ఎమర్జెన్సీ విధించారన్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ మాజీప్రధాని ఇందిరాగాంధీ విధించిన అత్యవసర పరిస్థితి ప్రజాస్వామ్య భారతావనికి చీకటి రోజులన్నారు. అనంతరం ఎమర్జెన్సీ సమయంలో బాధలు అనుభవించిన సూరంపూడి సుబ్బరాయశర్మ, ఉప్పు శ్రీకృష్ణలను సత్కరించారు. ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్రెడ్డి, శరణాల మాలతీరాణి, నిర్మలా కిషోర్, సుధాకర్ కృష్ణ, కృష్ణప్రసాద్, నడపన దాన భాస్కర్, జాతీయవాది సుభాని, నాయకులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం సుస్థిర పాలన




గత వైకాపా ప్రభుత్వంలో అవినీతి, అరాచక పాలన చూసిన ఆంధ్రప్రదేశ్ ప్రజలు ప్రస్తుతం సమర్థమంతమైన, సుస్థిర కూటమి ప్రభుత్వానికి అద్భుతమైన మెజార్టీ ఇచ్చారని బెంగళూరు సౌత్ పార్లమెంట్ నియోజకవర్గం ఎంపీ, భారతీయ జనతా యువ మోర్చా(బీజేవైఎం జాతీయ అధ్యక్షుడు తేజస్వి సూర్య పేర్కొన్నారు. విశాఖ నగరం అక్కయ్యపాలెంలోని పోర్టు స్టేడియంలో కాంగ్రెస్ విధించిన అత్యవసర పరిస్థితి, చీకటి అధ్యాయానికి 50 సంవత్సరాలు అనే అంశంపై భాజపా జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన "ఫొటో ఎగ్జిబిషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి సాధిస్తోందన్నారు. 2026లో తమిళనాడు ఎన్నికల్లో కూడా భాజపా గెలుస్తుందన్నారు. కాంగ్రెస్ విధించిన ఎమర్జెన్సీ సమయంలో జైలుకెళ్లిన విశాఖ వాసులకు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం ఫొటో ఎగ్జిబిషన్ను తిలకించారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు వంశి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్రమోహన్, విశాఖజిల్లా ఇన్చార్జి గంగయ్య, నేతలు ఎం. రవీంద్రరెడ్డి, కేశవకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమర్జెన్సీ ఒక మాయని మచ్చ




ఎమర్జెన్సీ దేశ ప్రజా స్వామ్య చరిత్రలో ఒక మాయని మచ్చ అని ఉక్కు, భారీపరిశ్రమల కేంద్ర సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. మచిలీపట్నం వచ్చిన ఆయన భాజపా నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 1975 జూన్ 25న అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన ఎమర్జెన్సీ సమయంలో దేశ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. దేశంలో ఏం జరుగుతుందో ప్రజలకు తెలియకుండా వార్తా పత్రికలను కాంగ్రెస్ ప్రభుత్వం బ్యాన్ చేసిందన్నారు. ఆలిండియా రేడియో ప్రసారాలను సైతం నిలిపివేశారని తెలిపారు. దేశంలో ఉన్న ప్రతిపక్ష నాయకులు అటల్ బిహారీ వాజ్పేయీ, అద్వానీ లాంటి ఎంతోమంది నాయకులు, ప్రజాస్వామ్యవాదులు అందరినీ అరెస్టుచేసి జైల్లో పెట్టించిన విషయాన్ని దేశ ప్రజలు అందరికీ తెలియజెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రెండేళ్ల పాటు దేశంలో ఇందిరాగాంధీ నిర్బంధ పాలన అందించారని విమర్శించారు. ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీలో అలాంటి పోకడలే ఉన్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో జరిగిన అకృత్యాలు, ప్రజలు పడ్డ ఇబ్బందులు నేటితరానికి తెలియజేసే విధంగా ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలోనూ ర్యాలీలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నా మన్నారు. భాజపా జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ రాజబాబు, నాయకులు చిరువోలు ఎన్. రాము, పుప్పాల రాము, బుచ్చి రాజు, కూనపరెడ్డి శ్రీని వాస్, మురళీ, ఘంటా సతీష్, బొడ్డు సునీల్, ప్రత్తిపాటి రమణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంపై అతిపెద్దదాడి ఎమర్జెన్సీ

కాంగ్రెస్ పాలనలో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించడాన్ని ప్రజాస్వామ్యంపై జరిగిన అతిపెద్ద దాడిగా బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి అపరాజిత సారంగి అభివర్ణించారు. దేశంలో అత్య వసర పరిస్థితి విధించి నేటితో 50 సంవత్సరాలు పూర్తయి నందుకు కాంగ్రెస్ విధించిన అత్యవసర పరిస్థితి– చీకటి అధ్యాయానికి 50 సంవత్సరాలు' అంశంపై తిరుపతిలో జరిగిన మేధావులు సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 1975లో ఇదే నెల, ఇదే రోజున ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ విధించి ప్రజాస్వామ్యాన్ని నియంతృత్వంగా మార్చడానికి ప్రయత్నించారన్నారు. ప్రశ్నించిన ఎందరినో జైళ్లలో నిర్బంధించారని తెలిపారు. ఎమర్జెన్సీ విధించినందువల్ల దేశం, ప్రజలు కష్టనష్టాల్లో కూరుకుపోయారని వివరించారు. ప్రజల ఐక్య పోరాటం వల్ల చివరకు ప్రజాస్వామ్యం విజయం సాధించిందన్నారు. మోదీ ప్రధాని అయిన తరువాత గత పదేళ్లలో దేశాన్ని గట్టెక్కించారని, అభివృద్ధి బాటలో నడుపుతున్నారని చెప్పారు. ఈ క్రమంలోనే దేశ ప్రపం చంలోనే నాలుగో ఆర్థిక శక్తిగా ఎదిగిందంటూ అభివృద్ధి సూచీల గురించి వివరించారు. ఎమర్జెన్సీ రోజుల్లో నిరంకుశత్వాన్ని ఎదిరించి జైలుపాలైన సమరయోధులు సుందరరామిరెడ్డి, దేశిరెడ్డి, కేశవయ్య, రామచంద్రనాయుడు, యోశ్వరరావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి, టీటీడీ సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలా ఆనంద్, గాలి పుష్పలత, కార్యక్రమ కోఆర్డినేటర్ కళ్యాణ్ చక్రవర్తి, కండ్రిగ ఉమ, పార్టీ మాజీ అధ్యక్షుడు చంద్రబాబు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వరప్రసాద్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# పదకొండేళ్లలో దేశ సమగ్రాభివృద్ధి - కిషన్ రెడ్డి



గత పదకొండేళ్లలో దేశం అనేక రంగాల్లో అభివృద్ధి సాధించిందని, ప్రధాని మోడీ ప్రభుత్వంపై ఇప్పటి వరకు ఒక్క అవినీతి ఆరోపణ లేకపోవడమే దేశ ప్రజల నమ్మకానికి నిదర్శనమని కేంద్ర మంత్రి జీ.కిషన్‌రెడ్డి చెప్పారు. ప్రధానిగా మోడీ బాధ్యతలు చేపట్టిన తర్వాత పేదలు, రైతులు, మహిళలు, యువత లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని తెలిపారు. ప్రధాని మోడీ నేతృత్వంలో కేంద్రంలో భాజపాప్రభుత్వం ఏర్పడి పదకొండేళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని విజయవాడలో సుపరిపాలన, పేదల సంక్షేమానికి పదకొండేళ్లు అనే అంశంపై సదస్సు జరిగింది. సదస్సుల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కిషన్ రెడ్డి మాట్లాడుతూ, మోడీ నేతృత్వంలో భారత దేశం నాలుగు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా



ఎదిగిందని చెపుతూ రానున్న రోజుల్లో ఐదు ట్రిలియన్ డాలర్లకు చేరుతుందన్నారు. పన్నుల వ్యవస్థలో సమూల మార్పులు చేసి వన్ నేషన్, వన్ టాక్స్ నినాదంతో జీఎస్టీ లక్ష్యాలను సాధించినట్లు తెలిపారు. మోడీ రైతుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. సర్జికల్ సైక్, ఆపరేషన్ సింధూర్ చర్యలు భారత్ శక్తిని ప్రపంచానికి చాటాయన్నారు. 2014లో రైల్వే బడ్జెట్ కేవలం రూ.29,056 కోట్ల ఉంటే నేడు రూ. 2.42 లక్షల కోట్లకు పెరిగిందన్నారు. 136 వందే భారత్ రైళ్లు ప్రారంభించడం, ఉడాన్ పథకం ద్వారా సామాన్యులకూ విమానయానాన్ని అందుబాటులోకి తేవడం, విమానాశ్రయాల సంఖ్యను 71 నుంచి 150 కి పెంపు. బేటీ బచావో– బేటీ పఢావో, దీన్ దయాళ్ ఉపాధ్యాయ విద్యుత్ యోజన, ఆర్టికల్ 370 రద్దు, 140 శాటిలైట్ ప్రయోగం, చంద్రుడి దక్షిణ ధృవాన్ని చేరటం వంటి చర్యలు మోదీ ప్రభుత్వం సాధించిన విజయాలుగా ఆయన అభివర్ణించారు.

## అభివృద్ధిలో బీజేపీకి తిరుగులేదు.. : పురందేశ్వరి

దేశాభివృద్ధి విషయంలో బీజేపీకి తిరుగులేదని బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి చెప్పారు. అభివృద్ధికి పట్టం కట్టడం ద్వారా ప్రజలు నరేంద్ర మోడీని మూడోసారి ప్రధానిని చేశారని తెలిపారు. వికసిత్ భారత్ అంటే అందరినీ అభివృద్ధి దిశగా నడిపించిన పుడేసాధ్యమవుతుందని ఆమెపేర్కొన్నారు. ధృడమైన నాయకత్వం కావాలని ప్రజలు ఆశించి 2014లో మార్పును తీసుకొచ్చారని, అప్పటినుంచి ప్రధాని మోదీ సబ్ కే సాథ్, సబ్ కా వికాస్, సబ్కా ప్రయాస్ అనే నినాదంతో దేశాన్ని అవినీతి రహిత పాలన వైపు నడిపించారని ఆమె ఆమె చెప్పారు. గ్రామీణ అభివృద్ధికి ప్రధాని మోడీ అధిక ప్రాధాన్యం ఇస్తున్నా రని, రాష్ట్రానికి కూడా ఆ దిశగా మద్దతు ఇస్తున్నారని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నరేంద్ర మోడీ 11ఏళ్ల పరిపాలన కార్యక్రమం రాష్ట్ర ఇన్చార్జి గారపాటి సీతారామంజనేయ చౌదరి (తపన చౌదరి), రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర శివన్నారాయణ, బిజెపి రాష్ట్ర మీడియా ఇన్చార్జి పాతూరి నాగ భూషణం, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కు మార్ స్వామి, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిర్మలా కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భం గా పదకొండేళ్ల విజయాలపై రూపొందించిన పుస్తకాన్ని కిషన్ రెడ్డి ఆవిష్కరించడంతో పాటు అమ్మ



# పేదలకు సంక్షేమ ఫలాలు



అన్ని వర్గాలకు సంక్షేమాన్ని అందించినపుడే అనుకున్న లక్ష్యం చేరుకోగలమని భావించి అందుకు అనుగుణంగా ప్రధాని నరేంద్రమోడీ అడుగులు వేస్తున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. స్థానిక జెఎన్ రోడ్డులోని చెరుకూరి ఫంక్షన్ హాల్‌లో భారత ప్రధాని నరేంద్రమోడీ 11 ఏళ్ల పాలనపై ఎగ్జిబిషన్‌ని ఎంపీ ప్రారంభించారు. అనంతరం ప్రధాని మోదీ 11 ఏళ్ల సుపరిపాలన, ప్రజా సంక్షేమంపై వృత్తి నిపుణులతో సమావేశం జరిగింది. తూర్పు గోదావరి జిల్లా బిజెపి అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఎంపీ పురంధేశ్వరి పాల్గొని మాట్లాడారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ నినాదంతో ప్రధాని నరేంద్రమోడీ 2014 ఎన్నికలకు వెళ్తే ప్రజలు ఆశీర్వదించారని, ఆ నినాదానికి సబ్ కా విశ్వాస్ జోడించి 2019 ఎన్నికలకు వెళ్తే రెండోసారి ప్రజలు ఆశీర్వదించారన్నారు. 2024 ఎన్నికల్లో సబ్ కా ప్రయాస్ జోడించి ఎన్నికలకు వెళ్తే మూడోసారి ప్రజలు ఆశీర్వదించారని వివరించారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని నిర్దేశించుకోవడం ద్వారా రాష్ట్రాలు, జిల్లాలు, నగరాలూ, పట్టణాలు, గ్రామాలూ సమగ్ర అభివృద్ధి జరగాలన్న ఉద్దేశ్యంతో ప్రధాని మోడీ పనిచేస్తు న్నారని ఆమె పేర్కొన్నారు. సమాజానికి, దేశానికీ, ప్రజలకు ఏది అవసరమో అదే బిజెపి చేస్తుంది తప్ప ఓటు బ్యాంకు రాజకీయాలకు బిజెపి దూరమని ఎంపీ పురందేశ్వరి స్పష్టం చేసారు. 55 కోట్లమందికి బ్యాంకింగ్ రంగాన్ని చేరువ చేయడం, 4కోట్ల మందికి పక్కా గృహాలు నిర్మించడమే కాకుండా కొత్తగా మూడు కోట్ల మందికి పక్కా గృహాలు నిర్మించాలని నిర్ణయించడం కేంద్రం చేస్తోందన్నారు. 77 కోట్లమందికి ఆయు ష్మాన్ భారత్ కార్డులు అందజేత, గరీబ్ కళ్యాణ్ యోజనలో ఉచిత రేషన్ ఇలా ఎన్నో కార్యక్రమాలు మోడీ ప్రభుత్వం చేస్తోందని ఎంపీ పురం దేశ్వరి వివరించారు. పహల్గమ్ దాడి తర్వాత పాకిస్తాన్‌కి సింధు నది జలాల నిలిపివేత, ఆప రేషన్ సిందూర్ చేపట్టి ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేయడం ద్వారా ఉగ్రవాదం పట్ల ఎంత కఠినంగా ఉంటామో భారత్ తేల్చి చెప్పిందని ఎంపీ పురందేశ్వరి పేర్కొన్నారు.

రాష్ట్రానికి కేంద్రం సంపూర్ణ మద్దతు: ఎమ్మెల్సీ సోము బిజెపి జాతీయ

కార్యవర్గ సభ్యులు, ఎమ్మె ల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ.. అటల్ బిహారీ వాజపేయి నుంచి కూడా దేశంలో అభివృద్ధి పరంగా కార్యక్రమాలు మొదలై ఇప్పటికీ వేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. ఏడాదికి మూడువేల కోట్లు ఆంధ్రప్రదేశ్ విద్యారంగ అభివృద్ధికి కేంద్రం



కేటాయిస్తూ వస్తోందన్నారు. అలాగే వైద్య రంగానికి, స్వచ్ఛ భారత్ కింద మరుగు దొడ్లు, ఇళ్ల నిర్మాణం ఇలా అన్నింటికీ కేంద్రం సహకారం అందిస్తూ, సంపూ ర్ణ మద్దతు అందిస్తోందని చెప్పారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తిచేయడానికి నిధులు ఇచ్చిందని ఈ ప్రాజెక్ట్ పూర్తి అవుతుందని సోము వీర్రాజు అన్నారు. కేంద్రం ప్రతిపాదించిన నదుల అనుసంధానం అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు అందిపుచ్చు కున్నారని అందుకే బానకచర్ల ప్రాజెక్ట్ ఎత్తుకు న్నారని ఆయన చెప్పారు. దీనికి కూడా కేంద్రం డబ్బులు ఇస్తుందని, ఇది పూర్తయితే తెలుగు గంగ, హంద్రీ నీవా వంటి ప్రాజెక్టులకు కూడా మేలు కలిగి, అన్నిప్రాంతాలో నీరున్న ప్రాంతాలు గా మారతాయని ఆయన విశ్లేషించారు. జిల్లా ఇంచార్జి భగవాన్, పార్టీ నాయకులు కోడూరి లక్ష్మీనారా యణ, కంటిపూడి సర్వారాయుడు, నర్సిపల్లి హారిక, అడబాల రామకృష్ణ, క్షత్రియ బాలసు బ్రహ్మణ్యం సింగ్, పన్నాల లక్ష్మి సంతోషి, బూర రామచంద్రరావు, గుర్రాల వెంకట్రావు, ఉంని కిష్టన్, వీర వీరాంజనేయులు, కొయ్య వెంకట లక్ష్మి, కాలేపు సత్య సాయిరాం, నిల్లా ప్రసాద్ మంచం విజయ్ కృష్ణ, పడాల నాగరాజు, కురగంటి సతీష్, పిల్లాడి రుద్రయ్య , లలిత్ జెన్, మద్దిపాటి రజిని, డాక్టర్ ఉమా, యానావు యేసు, రామరాజు అడపా వరప్రసాద్, కోనంగి పవన్‌తో పాటు.. వివిధ రంగాల ప్రముఖులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్‌కు చేకూరిన
# పథకాలు - నిధులు- సంస్థలు




### ప్రధానమంత్రి ఆవాస యోజన ద్వారా పేదలకు ఇళ్ళు

పట్టణ - 21,32,343 గ్రామీణ - 2,47,114

### ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా రైతులకు చేయూత

లబ్ధిదారులు - 41,59,721

### ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా ఉచిత రేషన్

లబ్ధిదారులు - 2.68కోట్ల మంది

### ఆయుష్మాన్ భారత్ ద్వారా ఆరోగ్య భీమా లబ్ధిదారులు- 1.56 కోట్ల మంది

సమగ్ర శిక్షా అభియాన్ ద్వారా ఉచితంగా ఉన్నత ప్రమాణాల విద్య లబ్ధిదారులు - 36 లక్షల మంది

పోషణ అభియాన్ ద్వారా మాతా శిశు సంరక్షణ



లబ్ధిదారులు 27,25,217

### ముద్రా యోజన ద్వారా యువతకు అండ

లబ్ధిదారులు 60.82 లక్షల మంది

రుణాలు రూ.82,017 కోట్లు

### రహదారులు నిర్మాణం

జాతీయ రహదారులు - 4,551 కిమీ గ్రామీణ రహదారులు - 3273 కిమీకు సంరక్షణ



### విమానాశ్రయాలు అభివృద్ధి

అంతర్జాతీయ విమానాశ్రయాలు తిరుపతి, వైజాగ్, విజయవాడ నూతన విమానాశ్రయాలు - రాజమండ్రి,కడప,కర్నూలు

### పారిశ్రామిక రంగం ఇండస్ట్రీయల్ కారిడార్లు - 3

డెవలప్మెంట్ నోడ్ లు - 5

రిఫైనరీల ఏర్పాటు, విస్తరణ - 2

పరిశ్రమలు - 6

కియా, మిధాని, ఎన్‌జిఈఎల్, కెఆర్ఐఎస్)

### ఓడరేవులు - నౌకాశ్రయాల అభివృద్ధి

ఫిషింగ్ హార్బర్లు - 8, ఫిష్ ల్యాండింగ్ కేంద్రాలు - 3, ఆక్వా హబ్ లు - 3

### వైద్యరంగం

ఎయిమ్స్ - 1, ఈఎస్ఐ ఆస్పత్రుల నిర్మాణం -



7, మెడికల్ కళాశాలలు - 17

హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లు - 110 మెడిటెక్ పార్క్ - 1, బల్క్ డ్రగ్ పార్క్ - 1

### పట్టణాభివృద్ధి

స్మార్ట్ సిటీలు - 4, అమృత్ పట్టణాలు - 32

కొత్త రైల్వేలైన్లు 650 కి.మీ, డబ్లింగ్ చేసిన లైన్లు 639 కి.మీ. స్టేషన్ల ఆధునికీకరణ 73 (లబ్ధిదారులు - 27,25,217

### గ్రామీణ ఉపాధి కల్పన

మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి కల్పన పథకం - 95 లక్షల మంది, డిడియుజికె 73,925

### కేంద్ర విద్యాసంస్థలు 18

ఐఐటి, ఎన్ఐటి, ఐఐఎం, ఐఐపీఈ, ఐఐఎఫ్‌టి, ఐఐటిటిఎం, ఐఐఎస్ఈఆర్, ఐఐఐటిడిఎం

### పరిశోధన- ఉత్పత్తి సంస్థలు -7

సమిర్, డిఆర్‌డిఓ, బెల్, నాకెన్, సిబా



# ఆంధ్రరాష్ట్ర అభివృద్ధికి కట్టుబడిన మోడీ



ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి, విశాఖ అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ కట్టుబడి ఉన్నారని రాజ్యసభసభ్యులు లక్ష్మణ్ అన్నారు. మోడీ 11 ఏళ్ల పాలన స్వర్ణ యుగంలా ఉందన్నారు. కేంద్రం లో బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి అయిన సంద ర్భంగా మురళినగర్‌లో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో బిజెపి జిల్లా అధ్యక్షులు పరశురామరాజు ఆధ్వర్యంలో వికసిత భారతదేశపు అమృతకాలం సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమానికి 11 సంవత్సరాలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రధాన మోడీ గడిచిన 11 ఏళ్ల కాలంలో విశాఖను ఎన్నో విధాలుగా అభివృద్ధి చేశారని, విశాఖను స్మార్ట్ సిటీగా తీర్చిదిద్ది 2,350 కోట్ల రూపాయలతో 65 ప్రాజెక్టులతో విశాఖను కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి పథంలో నడుపుతుందన్నారు.. వైజాగ్ స్టీల్ ప్లాంట్, విశాఖకు రైల్వే జోన్ కేటాయింపు వంటివి ఉన్నాయన్నారు. ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, మాధవ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ప్రపంచ దేశాలంతా గ్లోబల్ లీడర్ కీర్తిస్తున్నాయని, మోడీ అభివృద్ధి పథమే పార్టీని మూడోసారి గెలిపించిందన్నారు. మోడీ తన విశాలమైన ఆలోచన లకు అనుగుణంగా వక్ఫ్ బిల్లు, వన్ నేషన్.. వన్ ఎలెక్షన్ బిల్లులు ప్రవేశ పెట్టారని అన్నారు. కార్యక్రమంలో భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గరపాటి సీతారామాంజనేయ చౌదరి, అధికార ప్రతినిధి సుహాసిని ఆనంద్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ కేశవ కాంత్, పార్టీ రాష్ట్ర, జిల్లా మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# ఏపీకి డబుల్ ధమాకా

కేంద్ర, రాష్ట్రాల్లో ఒకే కూటమి పాలన ఉండ టం తో ఆంధ్రప్రదేశ్‌కు డబుల్ ధమాకా లభి స్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. 11 ఏళ్ల మోదీ పాలన స్వర్ణయు గమని, ఏ రాష్ట్రానికీ లేనంతగా ఏపీకి కేంద్రం నిధులు మంజూరు చేస్తోందని వెల్లడించారు. ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన ఏపీ ని గట్టెక్కించేందుకు ప్రత్యేక ఆర్థికసాయం అందిస్తున్నామని తెలి పారు. యూపీఏ, ఎన్డీఏ పాలనలను బేరీజు వేయాలని ప్రజలను కోరారు. మోదీ సర్కార్ 11 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భం గా బండి సంజయ్ తిరుపతికి విచ్చేశారు. రేణిగుంట విమానాశ్రయంలో బీజేపీ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంత రం మోటార్ సైకిళ్ల ర్యాలీతో అలిపిరి పోలీస్ స్టేషన్కు చేరుకున్నారు. స్థానిక హోటల్లో మోదీ పాలనపై ఏర్పాటైన ఎగ్జిబిషను ప్రారం భించారు. టీడీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాశ్, జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, ఎమ్మెల్యే శ్రీనివాస్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. బీజేవైఎం కార్యకర్త పార్థసారథి నివాసంలో భోజనం చేసి, కంచి పీఠాధిపతి చంద్రశేఖర సరస్వతి స్వామిజీని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ గౌరవ వందనం స్వీకరించి, మొక్కలు నాటారు.



# దళితులకు సముచిత స్థానం కల్పించిన మోడీ




## ఎస్సీ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి భోలా సింగ్

దేశంలోని ఎస్సీలకు రాజ్యాధికారం ఇచ్చిన ఘనత ప్రధాని నరేంద్రమోడీకే దక్కుతుందని ఎస్సీ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్లమెంటు సభ్యుడు డాక్టర్ శ్రీ భోలాసింగ్ చెప్పారు. బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమా వేశం ముగింపు సమావేశంలో ముఖ్య అతిథి గా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అనేక రాష్ట్రాల్లో ఎస్సీలు గవర్నర్లు, ఉప ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, వివిధ స్థాయి ప్రజా ప్రతినిధులుగా ఉన్నట్లు చెప్పారు. గతంలో ఎస్సీలను ఓటు బ్యాంకుగా వాడుకున్న కాంగ్రెస్ రాజ్యాధికారం ఇచ్చేందుకు సుముఖత చూపలేదన్నారు. నెహ్రూ దగ్గర నుంచి రాజీవ్ వరకు ఇదే పరిస్థితి ఉండేదన్నారు. మోదీ ప్రధాని బాధ్యతలు చేపట్టిన తర్వాత వివిధ రంగాల్లో ఎస్సీల అభివృద్ధి, ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందేలా చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ గరీబీ హఠావో నినాదం నినాదంగానే మిగిలిందన్నారు. గత పదకొండేళ్ల కాలంలో దేశంలో ఎప్పుడూ లేని అభివృద్ధి, మౌళిక సదుపాయాల కల్పన జరుగు తోందని చెప్పారు. ఏపీలో సైతం డబుల్ ఇంజన్ సర్కార్తో అభివృద్ధి పరుగులు పెడుతోందని చెప్పారు. గత పదకొండేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రతి బీజేపీ కార్య కర్త ఇంటింటికీ వెళ్లి వివరించాలని భోలా సింగ్ సూచించారు.

### దళిత బస్తీల్లో సమ్మేళనాలు : పురందేశ్వరి

రాష్ట్రంలోని దళిత బస్తీల్లో దళిత సమ్మేళనాలు నిర్వహించనున్నట్లు బీజేపీ అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి చెప్పారు. అన్ని రంగాల్లో దళితుల అభివృద్ధి, అంబేద్కర్కు సముచిత గౌరవం ఇచ్చిన ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని చెప్పారు. ఇటీవల తన లండన్ పర్యటనలో అంబేద్కర్ బారిస్టర్ చదివిన సందర్భంగా నివసించిన ఇంటిని సంద ర్శించిన విషయాన్ని సమావేశంలో ప్రస్తావించారు. ప్రధాని నరేంద్ర మోడీ 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. తద్వారా వచ్చే ఫలితాలు సమా





గా లబ్ధిపొందారన్నారు. ఎస్సీల్లో పేదరిక నిర్మూలనకు ప్రధాని మోడీ పలు పథకాలు అమలుచేస్తున్నారన్నారు. ముద్రా యోజన కింద, స్టాండప్ ఇండియా పథకాల కింద లక్షలాది ఎస్సీ వ్యక్తులు రుణాలు పొంది ఉపాధి పొందుతున్నారని చెప్పారు. ఎస్సీ విద్యార్థులకు పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్ ల కోసం రూ.59,000 కోట్లు కేటాయించి, విద్యా అవకాశాలను విస్తరించినట్లు తెలిపారు.

బీజేపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే..


కర్నూలు జిల్లా కోడుమూరు మాజీ ఎమ్మెల్యే పరిగాల మురళీకృష్ణ సహా వివిధ జిల్లాలకు చెందిన సర్పంచ్‌లు, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, సీనియర్ రాజకీయ నేతలు పురందేశ్వరి సమక్షంలో భాజపాలో చేరారు. గన్నవరం గ్రామ సర్పంచి నిడమర్తి సౌజన్య, సీనియర్ రాజకీయ నాయకులు నిడమర్తి నాగేశ్వరరావు, విజయనగరం జిల్లాకు చెందిన సెంటస్వామి నాయుడు, మాజీ సర్పంచ్ కాశీ విశ్వేశ్వరరావు, కేశవరావు, విశ్వేశ్వరరావు తదితరులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శులు ఎస్.కమార్ పీ. అశోక్, రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధు కరజీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్రా శివన్నారాయణ, మీడియా ఇన్చార్జి పాతూరి నాగభూషణం, మాజీ ఎమ్మెల్యే దారా సాంబయ్య, బొడ్డు నాగలక్ష్మీ, బైరి శ్రీనివాస్, రాజశేఖర్ పాల్గొన్నారు.

జంలోని అన్ని వర్గాలకు అందించడమే ప్రధాన ఉద్దేశమన్నారు. వికసిత్ భారత్ లక్ష్యం రైతులు, యువత, మహిళలను అభివృద్ధిపథంలో నడపడమేనని చెప్పారు. బీజేపీని దళిత వ్యతిరేక పార్టీ అంటూ విపక్షాలు చేసిన ప్రచారాన్ని నమ్మకుండా మోడీ సమర్థపాలన నమ్మి గెలిపించినట్లు తెలిపారు. అంబేద్కర్కు సముచిత గౌరవం ఇస్తూ ఆయన నడయాడిన, నివశించిన ప్రాంతాలను బీజేపీ అభివృద్ధి చేసిందన్నారు. ప్రధాని వాజ్‌పేయి హయాంలోనే అంబేద్కర్కు భారతరత్న ఇచ్చారన్నారు. ఎస్సీ కులాల అభ్యున్నతి కోసం సబ్సిడీ రుణాలు అందించి ఆర్థిక అభివృద్ధికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తొలి నుంచి దళితులను ఓటు బ్యాంకుగానే పరిగణించింది తప్ప అభివృద్ధి, సంక్షేమానికి తీసుకున్న చర్యలు శూన్యమని పురందేశ్వరి చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా దళిత సమ్మేళనాలు నిర్వహించి వీరి అభివృద్ధికి బీజేపీ చేసిన కార్యక్రమాలను వివరించ నున్నామని పురందేశ్వరి చెప్పారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసే దేవానంద్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో షెడ్యూల్డ్ కులాల సామాజిక, ఆర్థిక సాధికారతకోసం పలు కార్యక్రమాలు అమలు చేసినట్లుచెప్పారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా అందించిన గృహాల్లో ఎస్సీలు ఎక్కువ

**ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో షెడ్యూల్డ్ కులాల సామాజిక, ఆర్థిక సాధికారత కోసం పలు కార్యక్రమాలు అమలు. ఎస్సీ కులాల అభ్యున్నతి కోసం సబ్సిడీ రుణాలు అందజేత. జీవనోపాధి కార్యక్రమాలు అమలు. ఆర్థిక అభివృద్ధికి చర్యలు. పిఎం ఆవాస్ యోజన ద్వారా అందించిన గృహాల్లో లబ్దిదారులు ఎస్సీవర్గీయులే. ముద్రా యోజన కింద, స్టాండప్ ఇండియా పథకాల కింద అత్యధిక లబ్దిదారులు ఎస్సీ వర్గీయులే. ఎస్సీ విద్యార్థులకు పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్ ల కోసం రూ.59,000 కోట్లు కేటాయింపు.**



# జాతీయవాద ఆకాంక్షల ప్రతిబింబం



**జూన్ 23న శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి, జూలై 6న జయంతి జరుపుకొంటున్న సందర్భంగా పాఠకుల కోసం..**

ప్రతి చారిత్రక సందర్భం ఒక నాయకుడిని సృష్టిస్తుంది. అలా భారతదేశ చరిత్ర పుటల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్న నేత డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ. ఆయనను మనం గుర్తుంచుకోవడానికి కారణం.. భారతదేశంలో నాడు వికసించిన నూతన జాతీయవాద ఆకాంక్షలకు ప్రతిబింబంగా, దాదాపు 14 సంవత్సరాలు దేశ రాజకీయా ల్లో కీలక పాత్ర పోషించిన నేతగా ఆయన ప్రజాహృదయాల్లో స్థానం సంపాదించుకోవడం.

కలకత్తా యూనివర్సిటీకి అయిదు పర్యాయాలు వైస్ ఛాన్సలర్‌గా పనిచేసి, దేశంలోనే దానికి అత్యున్నత విద్యాసంస్థగా పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టిన తండ్రి అశుతోష్ ముఖర్జీ (1864–1924) బాటలోనే శ్యామప్రసాద్ నడిచారు. న్యాయవాద శిక్షణ పొందినప్పటికీ ఇంగ్లీషు, బెంగాలీ సాహిత్యంలో పట్టభద్రు లయ్యారు. తండ్రి పనిచేసిన యూనివర్సిటీ కే తాను కూడా కేవలం 33వ ఏట వైస్ ఛాన్సలర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. భార తీయ దృక్పథంలో భారతదేశ చరిత్రపై పరి శోధనను ప్రోత్సహించడమే కాక యూనివర్సిటీలో భారతీయ చరిత్ర, సంస్కృతి, పురా తత్వ శాస్త్రంపై తొలి ప్రదర్శనశాలను ప్రారం భించారు. భారతీయ నాగరికత, సంస్కృతి, సంస్కృతం అధ్యయనం చేసేందుకు తమ విద్యార్థులను పంపాల్సిందిగా ఆయన విదేశీ యూనివర్సిటీలను కోరారు. ఇస్లామిక్ సంస్కృ తి, చరిత్రపై కూడా కోర్సు ప్రారంభించారు. సంప్రదాయాలకు భిన్నంగా 1937లో ఆయ న గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్‌ను యూని వర్సిటీకి ఆహ్వానించి స్నాతకోత్సవ ఉపన్యాసా న్ని బెంగాలీలో ఇప్పించారు. విద్యార్థుల్లో మన దేశం, మన సంస్కృతి, నాగరికత పట్ల అభిమానం పెంపొందించాలని ఆయన అభిలషించారు.

నిజానికి ఆనాటి అతలాకుతలమైన రాజకీయ పరిస్థితులు ప్రేరేపించకపోతే శ్యామప్రసాద్ ముఖర్జీ విద్యారంగంలోనే సేవ చేస్తూ ఉండి పోయేవారు. 1939లో వీర్ సావర్కార్ ప్రభావానికి లోనై హిందూ మహాసభలో చేరడం ఆయన జీవితాన్ని మలుపు తిప్పింది. హిందూ మహాసభ వర్కింగ్ అధ్యక్షుడుగా ఎంపికై ఆయన దేశమంతా పర్యటించారు. హిందూ మహాసభలో చేరడం వల్ల డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీకి తన నాయకత్వ లక్షణాలు, వక్తృత్వ ప్రతిభ, నిర్వాహక సామ–ర్థ్యం ప్రదర్శించేందుకు అవకాశం లభించింది. అదే సమయంలో ఆయనకు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌తో సంబంధాలు ఏర్పడ్డాయి. భారతదేశ గగనతలంలో కమ్ముకున్న మేఘాల మధ్య మెరుపురేఖగా తనకు ఆర్ఎస్ఎస్ కనపడిందని ఆయన లాహో–ర్‌లో 1940లో స్వయం సేవకులను ఉద్దేశించి మాట్లాడుతూ అన్నారు.

శ్యామ ప్రసాద్ ముఖర్జీ జాతీయవాద దృక్పథం మహాత్మాగాంధీని ఆకట్టుకున్నది. ఆయనను జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలోని స్వతంత్ర భారత తొలి మంత్రివర్గంలో చేర్చుకోవాలని గాంధీజీ పట్టుబట్టారు. వీర్ సావర్కార్ సలహాతో మంత్రివర్గంలో చేరిన ముఖర్జీ తొలి పరిశ్రమల మంత్రిగా భారత దేశ పారిశ్రామిక విధానాన్ని రూపుదిద్దీ, దేశంలో పారిశ్రామికాభివృద్ధికి పునాదివేశారు. తద్వారా దేశంలో బలమైన ప్రభుత్వరంగం ఏర్పడింది.


1950లో తూర్పు బెంగాల్‌లో హిందూ మైనారిటీల దుస్థితిని విస్మరించిన లియాఖ

త్–నెహ్రూ ఒడంబడికకు నిరసనగా మంత్రి వర్గానికి రాజీనామా చేసిన డాక్టర్ ముఖర్జీ పదవి కోసం దేశ ప్రయోజనాలను పణంగా పెట్టకూడదని విశ్వసించారు. భారతీయ జనసంఘ్‌ను స్థాపించి దేశం కోసం పోరాడా లని నిర్ణయించారు. జమ్మూకశ్మీర్ పూర్తిగా దేశంలో అంతర్భాగం కావాలని విశ్వసించా రు. ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు దేశాధినేతలు, రెండు పతాకాలు చెల్లవని ఆయన ప్రకటించారు పండిట్ ప్రేమ్ నాథ్ డోగ్రా స్థాపించిన ప్రజాపరిషద్ ఉద్య మానికి మద్దతునిచ్చి కశ్మీర్‌ను భారతదేశంలో పూర్తిగా విలీనం చేసేందుకు పోరాడారు. 1952లో జమ్మూకశ్మీర్‌కు వెళ్లి షేక్ అబ్దుల్లా, పండిట్ డోగ్రాలతో మాట్లాడారు. నెహ్రూ, షేక్ అబ్దుల్లాకు అనేక లేఖల్ని సంధించారు. అయినా పరిస్థితిలో మార్పు రాకపోవడంతో సత్యాగ్రహానికి మద్దతుగా జమ్మూకు వెళ్లేందుకు నిర్ణయించారు.

ఆ పర్యటనే ఆయన జీవితంలో అంతిమ పర్యటనగా మారింది. 1953 మే 10న ఆయనను పర్మిట్ లేకుండా రాష్ట్రంలో ప్రవే శించినందుకు జమ్మూకశ్మీర్ పోలీసులు నిర్బంధించారు. శ్రీనగర్‌కు తీసుకువెళ్లి నిషత్ భాగ్‌లో చిన్న కుటీరంలో బంధించారు. తన జీవితంలో చివరి 40 రోజులు ఆ కుటీరంలో గడిపిన ముఖర్జీ వివాదాస్పద పరిస్థితుల్లో ఒక హాస్పిటల్‌లో మరణించారు. తన కుమారుడి వివాదాస్పద మృతిపై దర్యాప్తు జరపాల్సిం దిగా డాక్టర్ శ్యామప్రసా ద్ తల్లి జోగమాయాదేవి పండిత్ నెహ్రూకు లేఖ రాసినప్పటికీ దాన్ని అంగీకరించలేదు. నెహ్రూ పంపిన సంతా ప సందేశానికి ఆమె జవాబిస్తూ మీ ఓదార్పు కోసం నేను ఈ లేఖ రాయడం లేదు. న్యా యం కోసం డిమాండ్ చేసేందుకు ఈ లేఖ రాస్తున్నాను. నా కుమా రుడు నిర్బంధంలో మరణించాడు. అది ఎలాంటి విచారణ లేకుండా అమలు చేసిన నిర్బంధం.. అని ఆమె తన లేఖలో పేర్కొన్నారు.



తూర్పు బెంగాల్‌లో హిందూ మైనారిటీల దుస్థితికి చలించి నెహ్రూ మంత్రివర్గం నుంచి తప్పుకున్న మూడు సంవత్సరాలలోనే డాక్టర్ ముఖర్జీ జమ్మూకశ్మీర్‌ను భారతదేశంలో అంతర్భాగం చేయాలని డిమాండ్ చేస్తూ తన ప్రాణాలు వదిలారు.



ఆయన పార్లమెంటరీ జీవితం (1947–53) ఆరేళ్లలోనే ముగిసి పోయి ఉండవచ్చు కాని విలువల కోసం జీవించి వాటి కోసం మ–రణించిన పార్లమెం టేరియన్‌గా ఆయన మన జ్ఞాపకాల్లో నిలిచి పోయారు. నాడు ఆయన చేసిన ప్రసంగాలు నేటికీ ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ముఖర్జీ అకాల మరణానంతరం ఆయన స్థాపించిన జనసంఘ్ తొలి సార్వత్రిక ఎన్నికల్లో పెద్దగా ఫలితాలు సాధించి ఉండకపోవచ్చు. కాని జనసంఘ్ స్థాపించినప్పుడు ఆయన దూర దృష్టి ఎటువంటిదో తర్వాతి కాలంలో చరిత్ర నిరూపించింది. నాటి జనసంఘ్ 1957 నుంచి 1977 వరకూ దినదిన ప్రవర్థమాన మయింది. జనతా పార్టీ ప్రభుత్వంలో (1977–1979) అతి పెద్ద పార్టీగా కీలక పాత్ర పోషించింది. తర్వాత భారతీయ జనతా పార్టీగా నూతన అవతారం ఏర్పర చ్చుకుని ఇంతింతై వటుడింతయై అన్నట్లుగా ఇప్పుడు ప్రపంచంలో అతి పెద్ద రాజకీయ పార్టీగా ఎదిగింది.

# మోడీ పదకొండేళ్ల సుపరిపాలన



భారతదేశం వికసిత్ భారత్‌గా 2047కు సాధించే లక్ష్యంగా మనందరం భాగస్వాములమై సమైక్యంగా నడుద్దామని మాజీ రాజ్యసభ సభ్యుడు శ్రీ జె.వి.ఎల్. నరసింహారావు పిలుపునిచ్చారు. విశాఖపట్నం చిట్టివలస ఎస్ఎవెన్ ఫంక్షన్ హాలులో భీమిలి నియోజకవర్గం కో ఆర్డినేటర్ జె.వి.కైలాసరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన నియోజకవర్గ వికసిత్ భారత్ సభలో జెవిఎల్ ప్రసంగించారు. పేద కుటుంబంలో జన్మించిన ప్రధానమంత్రి పేదవాడి కష్టం కోసం అనేక పథకాలు అమలు చేశారన్నారు. అనతికాలంలో భారతదేశాన్ని 5వ ఆర్థిక దేశంగా నిలబెట్టి ఇప్పుడు 3 వస్థానానికి చేర్చి, 2047కు భారతదేశంలో ప్రపంచంలో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా చేసే లక్ష్యం కోసం పనిచేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరు ఆనందంగా జీవించేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ భారతదేశ మంటే తలఎత్తి చూసే పరిస్థితి కల్పించారన్నారు. మాజీ ఎమ్మెల్సీ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్ 11 ఏళ్లలో ప్రధాని మోడీ అమలుచేసిన పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, సుపరిపాలన గురించి వివరించారు. భీమిలి నియోజకవర్గం కో ఆర్డినేటర్ జె.వి.కైలాసరెడ్డి మాట్లాడుతూ భాజపా పాలనలో పౌరులు సుఖంగా ఆనందంగా జీవించే పరిస్థితి మోడి కల్పించారన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు పరుశురామరాజు, మాజీ అధ్యక్షుడు మేకపాటి రవీంద్ర , కెవిల్పి చక్రవర్తి, జిల్లా యువమోర్చ అధ్యక్షుడు దొని నాగరాజు, ఎ.కేశవరావు, కె.సునీత, కోరాడ శంకరరావు, ఆనందపురం ప్రసాద్ పట్నాయక్, తగరపువలస పార్టీ అధ్యక్షుడు చిల్ల త్రినాధరెడ్డి, పద్మనాభం పార్టీ అధ్యక్షురాలు కె.నాగమణి, ఆనందపురం విజయ, ఎస్సిసెల్ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.








భారతీయ జనతా పార్టీ - ఆంధ్రప్రదేశ్
BHARATIYA JANATA PARTY - ANDHRA PRADESH




ప్రభుత్వ ఉన్నత పాఠశాల











విశాఖలో జరిగిన సోషల్ మీడియా సమావేశం





కర్నూలులో మాక్ పార్లమెంటు సదస్సు

# మోడీ పాలనలో దేశంలో శీఘ్ర అభివృద్ధి - సిఎం రమేష్



ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాలనలో మన దేశం అన్ని రంగాల్లో ప్రపంచ దేశాలతో పోటీ పడుతోందని అనకాపల్లి శ్రీఎంపీ సీఎం రమేశ్ అన్నారు. అచ్యుతాపురం మండలం లోని దొప్పెర్లలో పాయకరావుపేటకు చెందిన పిఎల్ పురం గ్రామాల్లో జరిగిన వికసిత్ భారత్ సంకల్పసభలో ఆయన మాట్లాడుతూ అర వై ఏళ్ల కాంగ్రెస్ పాలనలో చేయలేని అభివృద్ధి మోదీ 11 ఏళ్లలో చేసి చూపిం చారన్నారు. గతంలో 11వ స్థానంలో ఉన్న భారత్ ఆర్థిక వ్యవస్థని ప్రస్తుతం నాల్గవ స్థానానికి తీసుకువచ్చారన్నారు. రానున్న కాలంలో రెండో స్థానానికి చేరుతుందన్నారు. మోదీ సహాయ సహకారాలతో అనకాపల్లి జిల్లా రానున్న రోజుల్లో రాష్ట్రంలోనే అధిక ఆదాయం గల జిల్లాగా ఎదుగుతుందన్నారు. ముఖ్యంగా పారిశ్రామికంగా అభివృద్ధి చెందు తున్న అచ్యుతాపురం సెజ్లో పలు కర్మాగా రాలు రానున్నాయన్నారు. దొప్పెర్ల సర్పంచ్ కొరుప్రోలు చిన్నారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ద్వారపు రెడ్డి పరమేశ్వరరావు, వికసిత భారత్ కన్వీనర్ వీవీఎస్ వర్మ, ఎలమంచిలి నియోజకవర్గ కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు, నేతలు నాయుడు బాబు గొంతిన భక్త సాయిరాం, ద్వారపురెడ్డి బాపూజీ, చుక్క అనూరాధ, పిన్నమరాజు వాసు, సతీష్ రాజు, వె న్నెల అప్పలనాయుడు పాల్గొన్నారు. జిల్లా కో కన్వీనర్ డాక్టర్ భరత్, పార్టీ నియోజకవర్గ కన్వీనర్ శ్రీరంగం రమేశ్, జనసేన నాయ కులు గెద్దం బుజ్జి, తోట నగేశ్, బీజేపీ నాయకులు రవిరాజు, మంచాల గాంధీ, వేముల వెంకటేశ్వరరావు, కోనే రంగయ్య స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## అరుణాచలంకు రైలు



నరసాపురం – తిరువణ్ణామలై (అరుణాచలం) ప్రత్యేక రైలుకు పచ్చజెండా ఊపి కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ జూలై 9న ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల కోరిక మేరకు దీనిని ప్రయోగాత్మకంగా 3 నెలల పాటు ప్రారం భించామని ఆదరణ బాగా ఉంటే రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారు. గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు ప్రాంత ప్రజలు అరుణాచలం వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారానికి మూడుసార్లు నడిపేవిధంగా చర్యలు తీసుకుంటామ న్నారు. నరసాపురం– చెన్నై వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు అనుమతి రైల్వే బోర్డు వద్ద పెండింగ్‌లో ఉందని, నరసాపురం స్టేషన్‌లో పనులు పూర్తికాగానే ఈ రైలు ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ నాయకర్ పాల్గొన్నారు. కేంద్రమంత్రి వర్మ, నాయకర్‌లు ఇద్దరూ భీమవరం వరకు రైలులో ప్రయాణించారు. భీమవరంలో ఎమ్మెల్యే పులపర్తి అంజిబాబు వారికి స్వాగతం పలికారు. పాలకొల్లు, భీమవరం, ఆకివీడు స్టేషన్లలో కూటమి నాయకులు పెద్ద ఎత్తున్న రైలుకు స్వాగతం పలికారు. పొత్తూరి రామరాజు, రైల్వే ఏడీఆర్ఎం కె.శ్రీనివాసరావు, డీసీఎం రాంబాబు, రైల్వే బోర్డు సభ్యుడు నడిపూడి పండు, ఎస్ఎం మధుబాబు, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, డీఆర్‌య– ూసీ సభ్యుడు జక్కంపూడి కుమార్, భాజపా నరసాపురం పార్లమెంట్ కన్వీనర్ సుభాష్ రాజు, పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి మోడీ ఐదు విదేశీ పర్యటనలు



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జూన్, జులై 2025లో ఐదు దేశాలలో పర్యటించారు, ఇవి ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా. ఈ పర్యటనలు భారతదేశం యొక్క ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో, గ్లోబల్ సౌత్ దేశాలతో సహకారాన్ని పెంపొందించడంలో, అంతర్జాతీయ వేదికలలో భారతదేశ నాయకత్వాన్ని ప్రదర్శించడంలో కీలకమైనవిగా పరిగణించవచ్చు.

## ఘనా పర్యటన

పశ్చిమ ఆఫ్రికా దేశం ఘనాలో జూలై 2, 3 తేదీల్లో పర్యటించిన ప్రధాని మోడీ.. ఆ దేశ పార్లమెంట్‌లో ప్రజాస్వామ్యం గురించి ప్రసంగించారు. ఘనాలో పర్యటించడం తనకు దక్కిన గౌరవమన్నారు. భారత్‌లో 2500కు పైగా రాజకీయ పార్టీలున్నాయని ఆయన చెప్పగా.. ఘనా ఎంపీలు ఒకింత ఆశ్చర్యానికి గురయ్యారు. ఇది చూసి ప్రధాని మళ్లీ అదే విషయాన్ని గట్టిగా ప్రస్తావించగా..అంతా చిరునవ్వులు చిందించారు. భారత్‌లో ప్రజాస్వామ్యం అనేది ఓ వ్యవస్థ మాత్రమే కాదని.. ప్రాథమిక విలువల్లో భాగమన్నారు. భారత్‌ను ప్రజాస్వామ్యానికి తల్లిగా ఆయన అభివర్ణించారు. 'మా దేశంలో 22 పార్టీలు వివిధ రాష్ట్రాలను పాలిస్తున్నాయి. 22 అధికారిక భాషలున్నాయి. వేలకొద్ది మాండలికాలున్నాయి' అని వ్యాఖ్యానించారు. అంతకుముందు మోడీని 'ఆఫీసర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా' అవార్డుతో సత్కరించారు. ఇక పర్యటనలో భాగంగా రెండు దేశాల మధ్య పరిశోధన, అభివృద్ధి, ఔషధ తదితర రంగాల్లో ఒప్పందాలు కుదిరాయి. ఈ సందర్భన భారతదేశం, ఘనా మధ్య సమగ్ర భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసింది. ఘనా అధ్యక్షుడితో జరిగిన చర్చలు ద్వైపాక్షిక సంబంధాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లాయి.

## ట్రినిడాడ్ - టుబాగోలో పర్యటన

ట్రినిడాడ్, టుబాగో దేశంలో నివసిస్తున్న భారత సంతతి ప్రజల్లో ఆరో తరం వారికి కూడా ప్రవాస భారతీయ పౌరసత్వ(ఓసీఐ) కార్డులు ఇవ్వనున్నట్లు ఆ దేశ పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. ద్వీప దేశమైన ట్రినిడాడ్, టుబాగోలో 40 శాతం మంది భారత సంతతి వారే. అయితే వీరంతా బ్రిటీషు వారి పాలనా కాలంలో అక్కడికి వెళ్లారు. దీంతో ప్రస్తుతం వారి వద్ద ఎటువంటి భారతీయ గుర్తింపు కార్డులు లేవు. దీన్ని దృష్టిలో ఉంచుకుని మోడీ ఈమేరకు ప్రకటించారు. కాగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత శాశ్వత సభ్యత్వానికి ట్రినిడాడ్, టుబాగో పూర్తిమద్దతు ప్రకటించింది. ఈమేరకు రెండు దేశాలు ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశాయి.

ప్రధాని నరేంద్ర మోడీ.. ట్రినిడాడ్, టుబాగో ప్రధాని కమ్లా పెర్సాద్ బిసెస్సర్ మధ్య జరిగిన చర్చల్లో రెండు దేశాల మధ్య ఆరు అంశాలపై ఒప్పందాలు జరిగాయి. రక్షణ, వ్యవసాయం, ఆరోగ్యం, డిజిటల్ సాంకేతికత, ఏకీకృత చెల్లింపుల వంటి వాటిలో సహకరించుకోవాలని నిర్ణయించారు. ఆ దేశ మహిళా క్రికెటర్లకు భారత్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు



మోడీ ప్రకటించారు. 2027-28 సంవత్సరానికి ఐరాస భద్రతా మండలిలో ట్రినిడాడ్, టుబాగో సభ్యత్వానికి, 2028-29 సంవత్సరానికి భారత సభ్యత్వానికి మద్దతు ఇవ్వాలని ఇరు దేశాలు అంగీకారానికి వచ్చాయి. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా నివారించాల్సిందేనని ఇరు దేశాలు నిర్ణయించాయని భారత విదేశాంగ శాఖ పేర్కొంది. ఇండియా-కారికోమ్ భాగస్వామ్యం మరింత బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు తెలిపింది. కారిబ్బియన్ ప్రాంతంలోని 15 సభ్య దేశాలతో కూడినదే కారికోమ్. మోడీ తన పర్యటనలో ద్వీప దేశ అధ్యక్షురాలు క్రిస్టిన్ కార్లా కాంగలూను కూడా కలుసుకొన్నారు.

## అర్జెంటీనాతో ఒప్పందాలు

ట్రినిడాడ్-టొబాగో నుంచి అర్జెంటీనాకు చేరుకున్న మోడీ.. బ్యూనస్‌ఏయిర్స్‌లో జాతీయ స్మారకం వద్ద నివాళులర్పించారు. తర్వాత.. అధ్యక్షుడు జేవియర్ మిలీ ఆయనకు స్వాగతం పలికి ద్వైపాక్షిక చర్చలు జరిపారు. రక్షణ, వ్యవసాయం, గనుల తవ్వకం, ఇంధనం, వాణిజ్యం, పెట్టుబడులపై ఆరు ఒప్పందాలు ఖరారయ్యాయి. 57 ఏళ్ల తర్వాత భారత ప్రధాని అర్జెంటీనాలో పర్యటించడం ఇదే తొలిసారి.



## బ్రెజిల్ లో పర్యటన

ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలు పనికిరావని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని, దాన్ని సమర్థించేవారిని భారత్, బ్రెజిల్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని పరోక్షంగా పాకిస్థాన్, చైనాలను ఉద్దేశించి పేర్కొన్నారు. బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డ సిల్వాతో కలిసి నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఈమేరకు స్పష్టం చేశారు. పహల్‌గాం ఉగ్రదాడి సమయంలో భారత్‌కు బ్రెజిల్ మద్దతు ప్రకటించినందుకు ఆ దేశాధ్యక్షుడికి ధన్యవాదాలు తెలిపారు. కాగా ఈ ఇద్దరు నేతలు పలు అంశాలపై చర్చలు జరిపారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ఆరోగ్యం, ఔషధాలు, అంతరిక్షం, ఆహారం, మౌలిక వసతుల అభివృద్ధి వంటి పలుఅంశాల్లో ఇరు దేశాలు సహకరించుకోవాలని నిర్ణయించినట్లు భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు. బ్రిక్స్ సమ్మిట్ అనంతరం ప్రధాని మోదీ బ్రెజిలియా చేరుకున్నారు. అల్వొరాదా ప్యాలెస్ వద్ద 114 గుర్రాలతో పెరేడ్ నిర్వహించి ఘనంగా స్వాగతం పలికారు. కాగా ప్రధాని మోదీకి బ్రెజిల్ అధ్యక్షుడు ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారం 'ద గ్రాండ్ కాలర్ ఆఫ్ ద నేషనల్ ఆర్డర్ ఆఫ్ ద సదరన్ క్రాస్' ప్రదానం చేశారు.






# క్రిటికల్ మినరల్స్‌ను సద్వినియోగం చేసుకుందాం



అత్యాధునిక సాంకేతిక సాధనాల తయారీలో కీలకమైన ఖనిజాలను (క్రిటికల్ మినరల్స్) ఏ దేశమూ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకోకుండా అడ్డుకోవాలని ప్రధానమంత్రి శ్రీనరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. వాటిని ఇతరులపై ఆయుధాలుగా ఉపయోగించుకునే పరిస్థితి రాకుండా చూడాలన్నారు. ఆ ఖనిజాల సరఫరా గొలుసులను ఏర్పాటుచేసుకునేందుకు కలిసికట్టుగా కృషిచేయాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు. బ్రెజిల్‌లోని రియో డి జనీరో నగరంలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా 'బహుళపక్షవాదం, ఆర్థిక వ్యవహారాలు, కృత్రిమ మేధ'పై బ్రిక్స్ ఏర్పాటుచేసిన సమావేశంలో మోడీ ప్రసంగించారు. క్రిటికల్ మినరల్స్ రంగంలో చైనా జిత్తులమారి విధానాలను అవలంబిస్తోందని, ఆ ఖనిజాల ఎగుమతులపై ఆంక్షలు విధిస్తోందని కొంతకాలంగా ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రధాని తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీలు), బ్యాటరీ స్టోరేజ్, డ్రోన్ల వంటి అత్యాధునిక సాంకేతిక ఉత్పత్తుల తయారీలో కీలకమైన లిథియం, నికెల్, గ్రాఫైట్ వంటి ఖనిజాలను క్రిటికల్ మినరల్స్‌గా పిలుస్తారు.

## అంతర్జాతీయ ప్రమాణాలు అవసరం

రోజువారీ కార్యకలాపాల్లో కృత్రిమ మేధ (ఏఐ) వినియోగంతో జీవితం బాగా మెరుగవుతుందని మోడీ పేర్కొన్నారు. అయితే ఏఐ దుర్వినియోగమయ్యే ముప్పు పొంచి ఉందంటూ హెచ్చరించారు. డిజిటల్ కంటెంట్ వాస్తవమో కాదో ధ్రువీకరించుకునేందుకు అంతర్జాతీయ ప్రమాణాల ను రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే ఏడాది భారత్‌లో 'ఏఐ ఇంపాక్ట్ సదస్సు'ను నిర్వహిస్తామని ప్రకటించారు.

## గ్లోబల్ సౌత్‌కు మరింత చేయూతనిద్దాం

దక్షిణార్ధ గోళానికి (గ్లోబల్ సౌత్) చేయూతనిచ్చేలా బ్రిక్స్ చేపడుతున్న చర్యలను మోడీ ప్రస్తావించారు. గ్లోబల్ సౌత్ దేశాలకు బ్రిక్స్‌పై కొన్ని ప్రత్యేక అంచనాలు, ఆశలు, ఆకాంక్షలు ఉన్నాయని.. వాటిని నెరవేర్చేందుకు మరింత కలిసికట్టుగా కృషిచేద్దామని పిలుపునిచ్చారు. బ్రిక్స్ శాస్త్ర పరిశోధనల భాండాగారం ఏర్పాటును ప్రధాని ప్రతిపాదించారు. మరోవైపు- అంతర్జాతీయ పరిపాలనా సంస్కరణల ఎజెండాను ముందుకు తీసుకెళ్లడంలో బ్రిక్స్ దేశాలు ప్రధాన భూమిక పోషించాలని సదస్సులో చైనా ప్రధాని లీ కియాంగ్ పిలుపునిచ్చారు. చైనా-బ్రిక్స్ పరిశోధన కేంద్రాన్ని ఈ ఏడాది స్థాపించనున్నట్లు ప్రకటించారు.

## అది అభివృద్ధి చెందిన దేశాల ప్రత్యేక బాధ్యత



పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలకు, ప్రస్తుత ఆర్థిక వనరుల లభ్యతకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించాల్సిన ప్రత్యేక, ముఖ్యమైన బాధ్యత అభివృద్ధి చెందిన దేశాలపై ఉందని మోడీ అన్నారు. అందుకోసం ధనిక దేశాలు మరిన్ని నిధులు కేటాయించాలని పిలుపునిచ్చారు. వాతావరణంలో ప్రతికూల మార్పుల వల్ల ఆహార, ఇంధన, ఆర్థిక సంక్షోభాలను ఎదుర్కొంటున్న దేశాలకు అండగా నిలవాలన్నారు. వచ్చే ఏడాది బ్రిక్స్ అధ్యక్ష స్థానంలో భారత్ మానవతా విధానాలకు అగ్ర ప్రాధాన్యమిస్తుందని ఉద్ఘాటించారు. బ్రిక్స్ ను 'బిల్డింగ్ రెసిలియన్స్ అండ్ ఇన్నోవేషన్ ఫర్ కొవాపరేషన్ అండ్ సస్టెయినబిలిటీ' అనే కొత్త రూపంలో పునర్నిర్వచించేందుకు ఢిల్లీ కృషి చేస్తుందని చెప్పారు. 'పర్యావరణం, కాప్-30, ప్రపంచ ఆరోగ్యం' పై బ్రిక్స్ నిర్వహించిన సమావేశంలో మోడీ ప్రసంగించారు. '2-20' అధ్యక్ష స్థానంలో ఉన్నప్పుడు దక్షిణార్ధ గోళం (గ్లోబల్ సౌత్) అంశాలకు భారత్ ప్రాధాన్యమిచ్చిన సంగతిని ఆయన గుర్తుచేశారు. బ్రిక్స్ పగ్గాలు చేపట్టాక కూడా ప్రజలే కేంద్ర బిందువుగా ఉండే విధానాలను అనుసరిస్తామన్నారు.




## భవిష్యత్తుపై విశ్వాసం కల్పించాలి

అభివృద్ధి చెందిన దేశాలకు భవిష్యత్తుపై ఉన్నంత విశ్వాసాన్ని ఇతర దేశాలకూ కల్పించాల్సిన అవసరాన్ని ప్రధాని నొక్కిచెప్పారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా ఉన్నప్పటికీ.. పారిస్ వాగ్దానాలను గడువులోగా పూర్తిచేసిన తొలి దేశం భారతేనని గుర్తుచేశారు. 2070 కల్లా 'నెట్ జీరో' సాధించాలన్న లక్ష్యాన్ని అందుకునేందుకు వడివడిగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. వాతావరణంలో ప్రతికూల మార్పుల బారి నుంచి భూమిని రక్షించుకోవాల్సిన సమయం వచ్చినప్పుడు చేతులు కట్టుకొని కూర్చోలేమన్నారు.

## మలేసియా ప్రధాని మోడీ భేటీ


బ్రిక్స్ సదస్సు సందర్భంగా రియోలో మలేసియా ప్రధానమంత్రి అన్వర్ బిన్ ఇబ్రహీంతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, విద్య, ఆరోగ్యసేవలు, పర్యాటకం సహా పలు రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాల పురోగతిపై వారిద్దరూ చర్చించారు. ఆగ్నేయాసియా దేశాల సంఘం (ఆసియాన్), భారత్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్ఏ) సమీక్షకు సంబంధించిన అంశాలపై కూడా సమాలోచనలు జరిపారు.

బొలీవియా, ఉరుగ్వే అధ్యక్షులతోనూ..


క్యూబా అధ్యక్షుడు మియో డియాజ్ కెనెల్ బెర్ముడెజ్తోనూ రియోలో మోడీ సమావేశమయ్యారు. క్యూబాలో ఆయుర్వేద వైద్యానికి ఆదరణ పెరుగుతుండటం గొప్ప విషయమని ప్రధాని పేర్కొన్నారు. బొలీవియా అధ్యక్షుడు లూయిస్ అల్బర్టో ఆర్స్ క్యాటకోరా, ఉరుగ్వే అధ్యక్షుడు యమందు ఓర్సీలతోనూ మోడీ విడివిడిగా సమావేశమై పలు రంగాల్లో పరస్పర సహకారం పెంపుపై చర్చించారు.







Declaration : Rc.(A11)A9/150-11/2023 RNI.NO.70770I1999.




Published and Printed by NOOKALA MADHUKAR on behalf of Bharateeya Janata Party and Printed at Kala Jyothi Process Pvt Ltd, Nidumukkula Village, Guntur -522016, Andhra Pradesh , A.P. Editor : VAMARAJU SREE SATYA MURTHY Phone: 0866-2441135, 9494949059. Email.kamalavani2017@gmail.com